# నేటి దినపత్రిక సూర్య

సూర్య 18వ వసంతంలోకి ...

visit us @ http://epaper.suryaa.com

www.suryaa.com

శుక్రవారం | 25 అక్టోబర్ 2024 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 4

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, ఆశ్వీయుజ మాసం నవమి పూర్తి పుష్యమి మ.12.07 వర్జ్యం రా.1.32 నుంచి 3.13 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.16 నుంచి 9.02 వరకు తిరిగి మ.12.09 నుంచి 12.55 వరకు



## ఏపీ, బిహార్‌లకు
# కేంద్రం వరాలు



6 లో

- అమరావతి రైల్వే అనుసంధాన ప్రాజక్టుకు కేంద్ర కేబినెట్ ఆమోదం
- కొత్త రైల్వే లైన్‌తో దక్షిణ భారతదేశాన్ని మధ్య, ఉత్తరాదితో అనుసంధానం
- అమరావతి నుంచి హైదరాబాద్, చెన్నై, కోల్‌కతా మధ్య రవాణా సులభతరం
- బిహార్‌కు మరో రైల్వే లైన్ మంజూరు
- కొత్త రైల్వే లైన్‌లతోపాటు 25 లక్షల చెట్లు నాటే కార్యక్రమం

ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి మరో గుడ్‌న్యూస్ చెప్పింది. అమరావతి రైల్వే అనుసంధాన ప్రాజక్టుకు కేంద్ర కేబినెట్ పచ్చజెండా ఊపింది. మొత్తం రూ.2,245 కోట్ల వ్యయంతో 57 కిలోమీటర్ల మేర రాజధాని అమరావతి కొత్త రైల్వే లైన్‌ను నిర్మించనున్నారు. అమరావతి నుంచి హైదరాబాద్, చెన్నై, కోల్‌కతాకు నేరుగా అనుసంధానం చేస్తూ నిర్మించనున్నారు. ఈ లైన్ ద్వారా దక్షిణ భారతదేశాన్ని మధ్య, ఉత్తరాదితో అనుసంధానం చేయడం మరింత సులువు అవుతుంది.

## హైవే పనులు మరింత వేగవంతం



3 లో

- నేషనల్ హైవే ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- సమీక్షకు హాజరైన రాష్ట్ర, నేషనల్ హైవే అధికారులు, వివిధ ప్రాజెక్టుల పనులు చేస్తున్న ఏజెన్సీల ప్రతినిధులు
- రాష్ట్రంలో ప్రస్తుతం 129 నేషనల్ హైవే ప్రాజెక్టుల పనులు జరుగుతుండగా... 3,300 కి.మీ మేర హైవేల పనులు
- రాష్ట్రంలో మొత్తం రూ.76,000 కోట్ల ఎన్ హెచ్ పనులు
- భూసేకరణ, కోర్టు సమస్యలు, అటవీ శాఖ అనుమతుల కోసం ప్రత్యేక టాస్క్ ఫోర్స్

అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో ప్రగతి పరుగులకు మార్గం సుగమం చేసేలా హైవే ప్రాజెక్టు అథారిటీ అధికారులు, పనులు చేపట్టిన నిర్మాణ సంస్థలు పనిచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. స్వర్ణచతుర్భుజి రహదారుల తరువాత దేశంలో వచ్చిన మార్పులను గుర్తుంచుకుని ప్రాజెక్టులు పూర్తిచెయ్యాలన్నారు. మౌలిక సదుపాయాల కల్పన ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందని, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న నేషనల్ హైవే ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. సమీక్షకు రాష్ట్ర, నేషనల్ హైవే అధికారులు, వివిధ ప్రాజెక్టుల పనులు చేస్తున్న ఏజెన్సీల ప్రతినిధులు హాజరయ్యారు.

## కర్నాటకలో కాంగ్రెస్‌కి షాక్



6 లో

- శాసనమండలి ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ఘన విజయం
- ఉడిపి జిల్లాల మండలి నియోజకవర్గంలో 97.91శాతం ఓటింగ్
- బీజేపీ అభ్యర్థికి భారీ మెజారిటీ కిషోర్ కుమార్ విజయం

## జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా?



6 లో

- కేంద్రం సానుకూల సంకేతాలు
- ప్రధాని మోదీ, అమిత్ షాలతో సీఎం ఒమర్ అబ్దుల్లా చర్చలు
- కేంద్రంతో సఖ్యతగానే ఉంటామన్న ఒమర్ అబ్దుల్లా
- రాష్ట్ర హోదా పునరుద్ధరణకు కేంద్రం పూర్తి మద్దతునిస్తుందని ఒమర్ అబ్దుల్లా ఆశాభావం

## ఫ్లాట్‌గా ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు



5 లో

- సెన్సెక్స్ 16, నిఫ్టీ 36 పాయింట్లు చొప్పున నష్టం
- 2 శాతానికి పైగా పడిపోయిన నిఫ్టీ ఎఫ్ఎంసీజీ
- లాభాల్లో ముగిసిన అల్ట్రా టెక్ సిమెంట్, టైటాన్ స్టాక్స్

## భారత్‌కు శాశ్వత సభ్యత్వం ఇవ్వాల్సిందే



6 లో

- ఐరాసలో అవసరమైన సంస్కరణలు వెంటనే చేపట్టాలి
- బ్రిక్స్ వేదికగా భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్
- ప్రపంచం ఎంత తీవ్రంగా మారుతోందో బ్రిక్స్ చాటి చెబుతోంది
- కొత్త రూపాలు, గుణాలను ఆయా దేశాలు స్వీకరించాయి: జై శంకర్

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## స్వర్ణాంధ్ర సాకారానికి ఆరోగ్యాంధ్రప్రదేశ్ కీలకం

- ప్రజల ఆరోగ్య పరిరక్షణకు మరింత పటిష్టంగా కృషి చేయాలని వైద్య సిబ్బందికి మంత్రి ఆదేశం
- గుర్లలో డయేరియా ప్రబలటంపై మంత్రి సత్యకుమార్ యాదవ్ సమీక్ష
- గుర్ల అనుభవాల నేపథ్యంలో వివిధ శాఖలతో మరింత సమన్వయంతో పనిచేయాలి
- ఆరోగ్య పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం కోసం ప్రచారోద్యమం



2 లో

ప్రగతి పథంలో పరుగులిడుతూ స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకున్న రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దటం అందరి తక్షణ కర్తవ్యమని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యా శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. నైపుణ్యతతో కూడిన మానవ వనరుల్ని పూర్తి స్థాయిలో వినియోగించుకుని తద్వారా వచ్చే ఆర్థిక ప్రగతితో స్వర్ణాంధ్ర లక్ష్యాన్ని సాకారం చేసుకోడానికి ప్రజలు తరచుగా అనారోగ్యం పాలు కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ, ప్రయివేట్ వైద్య సిబ్బంది, ఆసుపత్రులపై ఉందని ఆయన వ్యాఖ్యానించారు. గుర్లలో డయేరియా వ్యాధి ప్రబలటంపై ఆరుగురు వైద్య నిపుణులతో కూడిన ర్యాపిడ్ రెస్పాన్స్ టీం (ఆర్ ఆర్‌టి) అందించిన నివేదికలోని పలు అంశాలు, సూచనలను మంత్రిత్వ శాఖలోని ఉన్నతాధికారులతో మంత్రి సత్యకుమార్ సమీక్షించారు.

## ఉచిత ఇసుక ప్రభుత్వ లక్ష్యం

- అక్రమంగా రవాణాచేస్తే వాహనాలు సీజ్ పిడి యాక్ట్ అమలు
- వలసపల్లిలో ఇసుక రీచ్ ప్రారంభించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి



7 లో

ప్రజలకు పారదర్శకంగా ఎటువంటి అబ్బందులు లేకుండా ఉచిత ఇసుక సరఫరాకు నిర్దేశించిన ఉచిత ఇసుక పాలసీకి ప్రభుత్వం కట్టుబడివుందని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి స్పష్టం చేశారు.

## ఒప్పందాలను తుంగలో తొక్కిన జగన్

- నా రాజకీయ ప్రయాణాన్ని నిర్దేశించడానికి మీరెవరు? 'ప్రియమైన జగన్ అన్నా' అంటూ అక్షరాలా కడిగిపారేసిన షర్మిల
- జరిగిన పరిణామాలన్నిటికీ తన తల్లి సాక్షి
- తండ్రికిచ్చిన హామీకి తూట్లుపొడుస్తూ ఒప్పందాన్ని ఏకపక్షంగా రద్దుకు యత్నం
- ఎండీయూకి కాలం చెల్లదని తేల్చిన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి

వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సంపాదించిన ఆస్తుల్లో తనకు, తన పిల్లలకు దక్కాల్సిన వాటా ఇవ్వకుండా సోదరుడు జగన్ తమకు అన్యాయం చేశారని వైఎస్ షర్మిల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అరకొర ఆస్తులు ఇచ్చి వెళ్లగొట్టాలని చూడటమే కాకుండా, పంపకాలపై చేసుకున్న ఒప్పందాన్నీ తుంగలో తొక్కారని మండిపడ్డారు. తల్లిపైనా, చెల్లిపైనా కేసు పెట్టి, కుటుంబాన్ని కోర్టుకీడ్చేంత నీచానికి ఒడిగట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్తుల విషయం సెటిల్ చేసుకోవాలంటే జగన్‌కు, అవినాష్‌రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడకూడదని తనకు షరతు పెట్టడం ఏంటి అంటూ ఆమె జగన్‌కు గట్టి బదులిస్తూ రెండు పేజీల లేఖ రాశారు.



2 లో

## అంతా ఇంతే!




నెల నెలా ఇస్తే బాగుండు, ఖర్చు తగ్గేది

## ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్న కూటమి

- గుండ్లకమ్మ నదిపై హైలెవెల్ వంతెన నిర్మాణానికి శంకుస్థాపన



3 లో

రాష్ట్ర ప్రజలు ఎన్నికల్లో ఏ నమ్మకంతో అఖండ మెజార్టీ అందించారో ఆ నమ్మకాన్ని మరింత పెంచేలా కూటమి పనిచేస్తోందన్నారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్, తెలుగుదేశం పార్టీ లోక్సభాపక్ష నేత ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు.

## మహారాష్ట్రలో మరోసారి అధికారం
# బీజేపీ కూటమికే

- ఆర్ఎస్ఎస్ అంతర్గత సర్వేలో వెల్లడి
- అక్టోబర్ తొలినాళ్లలో సర్వే నిర్వహించిన ఆర్ఎస్ఎస్
- 288 సీట్లలో మహాయుతికి 160కి పైగా సీట్లు గెలుచుకునే అవకాశం ఉందని అంచనా
- బీజేపీకి 90 నుంచి 95, శివసేన(షిండే) పార్టీకి 40-50 సీట్లు, ఎన్సీపీ(అజిత్ పవార్)కి 25-30 సీట్లు వస్తాయని తేల్చిన సర్వే
- దేశవ్యాప్తంగా ఆసక్తి రేపుతున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు

6 లో

## నేటి నుండి మంత్రి లోకేష్ యుఎస్ పర్యటన

- పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యం
- వారం రోజుల పాటు అమెరికాలోనే.. దాదాపు రెండు వేల కోట్ల పెట్టుబడుల టార్గెట్
- ఏపీని పారిశ్రామికంగా పరిగెత్తించడమే ధ్యేయం
- లోకేష్‌కు ఐటీ సర్వ్ అలయెన్స్ ఆహ్వానం
- సినర్జీ సదస్సులో ప్రసంగించనున్న లోకేష్
- డిజిటల్ స్టార్టప్ కంపెనీలకు ఆహ్వానం
- హైటెక్ తరహాలో అమరావతి అడుగులు



2 లో

## ఐకానిక్ బ్రిడ్జిగా రైల్వే వంతెన

● ఏపీకి రైల్వే ప్రాజెక్టు ప్రకటించడం పట్ల ధన్యవాదాలు
● ఇండియాలోని అన్ని రాజధానులను కలుపుతూ
అమరావతి లైన్ ● ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: కృష్ణానదిపై రైల్వే వంతెనను ఐకానిక్ బ్రిడ్జిగా తీర్చిదిద్దాలని ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు తెలిపారు. అమరావతి రైల్వే లైన్‌కి కేంద్ర మంత్రివర్గం ఇవాళ ఆమోదం తెలిపింది. 57 కిలోమీటర్ల పొడవున కొత్త రైల్వే లైన్ నిర్మాణం చేపట్టనున్నట్లు ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం ఏపీకి రైల్వే ప్రాజెక్టు ప్రకటించడంతో ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. రైల్వే శాఖ నిర్వహించిన మీడియా సమావేశంలో వర్చువల్‌గా సీఎం చంద్రబాబు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు అమరావతి రైల్వే లైన్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఇండియాలోని అన్ని రాష్ట్ర రాజధానులను కలుపుతూ ఈ లైన్ ఉంటుందని స్పష్టం చేశారు. నాలుగు సంవత్సరాల్లోనే ఈ ప్రాజెక్టు పూర్తికానుందని వెల్లడించారు. ఈ ప్రాజెక్టు వల్ల పర్యావరణ పరిరక్షణ కూడా జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇతర రైల్వేస్టేషన్లలో జరుగుతున్న పనులను కూడా వేగవంతం చేయాలని సీఎం చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఏపీకి ఈ ప్రాజెక్ట్ మరింతగా ఉపయోగ పడుతుందని అన్నారు. భూసేకరణ ఇతర అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కేంద్ర ప్రభుత్వానికి సహకారం అందిస్తుందని స్పష్టంచేశారు. ఈ సమావేశంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి, ఎంపీలు శ్రీనివాస్, లావు కృష్ణదేవరాయలు, తదితరులు పాల్గొన్నారు. అమరావతి రైల్వే లైన్‌కి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 57 కిలోమీటర్ల పొడవున కొత్త రైల్వే లైన్ నిర్మాణం చేపట్టనున్నట్లు ప్రకటించింది. రూ. 2,245 కోట్లతో రైల్వే లైన్ నిర్మాణం చేస్తుంది. ఎర్రుపాలెం నుంచి అమరావతి మీదుగా నంబూరు వరకు కొత్త లైన్‌ను కేంద్రం శ్రీకారం చుట్టింది. కొత్తగా కృష్ణ నదిపై 3 కిలో మీటర్ల మేర బ్రిడ్జి నిర్మాణం చేపట్టనుంది. అమరావతి నుంచి హైదరాబాద్, చెన్నై, కోల్‌కతాకు అనుసంధానిస్తూ కొత్త లైన్ నిర్మాణ పనులు చేపట్టనున్నారు. దీంతో మధ్య, ఉత్తర భారతంతో దక్షిణ భారతదేశం అనుసంధానం మరింత సులువుకానుంది. అమరలింగేశ్వర స్వామి, అమరావతి స్థూపం, ధ్యానబుద్ధ, ఉండవల్లి గుహల గుండా రైల్వే మార్గం ఉండనుంది. మచిలీపట్నం, కృష్ణపట్నం, కాకినాడ పోర్టులను అనుసంధానిస్తూ నిర్మాణం కొనసాగనుంది. ఈ లైన్ నిర్మాణం ద్వారా కూలీలకు 19 లక్షల పనిదినాలు ఉపాధి కల్పన జరగనుంది. పర్యావరణానికి హాని కలుగకుండా ఉండేందుకు 25 లక్షల చెట్లు నాటాలని నిర్ణయం తీసుకున్నారు.

## అమరావతి రైల్వేలైన్‌కు
# కేంద్రం ఆమోదం

● ఈ ప్రాజెక్టును మూడేళ్లలో పూర్తి చేయాలని కోరుతున్నా ● కృష్ణానదిపై నిర్మించే రైల్వే బ్రిడ్జిని ఐకానిక్ బ్రిడ్జిగా మార్చాలి ● స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు అనుగుణంగా రాష్ట్రంలో స్పీడ్ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ● గత ఐదేళ్లు తప్పుడు కేసులకే ప్రాధాన్యత... ● ఇప్పుడు మేం మంచి చేస్తుంటే తప్పుడు ప్రచారాలు ● ఆస్తిలో వాటా ఇవ్వనంటూ తల్లీ, చెల్లిని రోడ్డుకు లాగిన వ్యక్తి మమ్మల్ని నిందిస్తున్నాడు ● జగన్ లాంటి చిల్లర వ్యక్తులతో రాజకీయాలు చేయాల్సి వస్తుందని కలలో కూడా అనుకోలేదు ● నాడు అధికారంలో ఉండి జగన్ మమ్మల్ని ఇబ్బందులు పెట్టాడు, కానీ నేడు జగన్ స్వేచ్ఛగా తిరుగుతున్నాడు.. అదీ వాళ్లకు మాకూ తేడా ● జగన్ దాచిన చీకటి జీవోలను బయటపెడతాం... పారదర్శక పాలన అందిస్తాం ● మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిది: అమరావతి రైల్వేలైనుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపడంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. రాజధానికి రైల్వే కనెక్టివిటీ వల్ల దేశంలోని అన్ని రాజధానులను అనుసంధానం చేసేందుకు వీలుగా కలుగుతుందని అభిప్రాయపడ్డారు. గురువారం సీఎం చంద్రబాబు ఆన్ లైన్‌లో కేంద్రం మంత్రులు అశ్వనీ వైష్ణవ్, కింజరాపు రామ్మోహన్ నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎంపీ పురంధ్వేరితో మాట్లాడారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ....'అమరావతి రైల్వే లైన్ కు ఆమోదం తెలిపినందుకు ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రిమండలికి ధన్యవాదాలు తెలుపుతున్నా. అమరావతికి ఈ రైల్వే లైను వేయడం వల్ల దేశంలోని అన్ని రాజధాని నగరాలకు అనుసంధానంగా ఉంటుంది. చెన్నై, హైదరాబాద్, బెంగళూరు, కలకత్తా నగరాలను ఈ రైల్వేప్రాజెక్టు కలుపుతుంది. రూ. 2,245 కోట్లతో 57 కి.మీ. మేర చేపట్టనున్న ఈ ప్రాజెక్టును 3 ఏళ్లలో పూర్తి చేస్తే మరింత ఉపయోగపడుతుందని కోరుతున్నా. కృష్ణానదిపై నిర్మించే 3.2 కిమీ రైల్వే వంతెనను ఐకానిక్ బ్రిడ్జిగా మార్చాలని కోరుతున్నా. దేశంలోనే అమరావతి వేగంగా అభివృద్ధి చెందడంతో పాటు బెస్ట్ సిటీగా ఉంటుంది. రాజధాని నిర్మాణానికి కేంద్రం కూడా వివిధ మార్గాల్లో సాయం అందిస్తోంది. ఈ లైను నిర్మాణంలో భాగంగా 25 లక్షల చెట్లను నాటడం ద్వారా కార్బన్ డై ఆక్సైడ్ నివారించవచ్చు. రాష్ట్రంలో రూ.72 వేల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయి. ఎప్పటి నుండో పెండింగులో ఉన్న రైల్వే జోన్ సమస్యను కూడా పరిష్కరించుకున్నాం. వచ్చే నెల లేదా డిసెంబరులో మంచి ముహూర్తం చూసి రైల్వే జోన్ కు ప్రధాని మోదీతో శంకుస్థాపన కూడా చేయిస్తాం. ఇతర రైల్వే స్టేషన్లలో కూడా ఆధునీకరణ పనులు జరుగుతున్నాయి. రాష్ట్రం నుండి ఇవ్వాల్సిన మ్యాచింగ్ గ్రాంట్ కూడా తగిన సమయంలోనే అందిస్తాం. 10 రోజుల క్రితమే ఢిల్లీలో పర్యటించినప్పుడు అమరావతి రైల్వే కనెక్టివిటీ గురించి ప్రధాని మోదీతో మాట్లాడాను...ఇంత తక్కువ సమయంలో కేబినెట్ ఆమోదించడం సంతోషంగా ఉంది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణకు పూర్తిస్థాయిలో సహకరిస్తాం.' అని అన్నారు.

**గత ఐదేళ్లు ముందుకు సాగని ప్రాజెక్టులు...**

'రణస్థలం-శ్రీకాకుళం రహదారిని 4 లేన్లుగా మార్చుతూ కేంద్రం నిర్ణయం తీసుకోవడం సంతోషం. 199 ప్రాజెక్టులు రాష్ట్రంలో ఉన్నాయి. ఆర్ అండ్ బి, సీఎల్ఆర్, అటవీ శాఖతో సమస్యల పరిష్కారానికి టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తాం. 8,744 కి.మీ మేర జాతీయ రహదారులు ఉన్నాయి. ఇందులో కొత్తగా 3,300 కి.మీ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. రాష్ట్రంలో 6 లేన్ల రహదారులు తక్కువగా ఉన్నాయి. 8 లేన్ల రహదారులు కూడా రావాల్సి ఉంది. భూసేకరణ, అటవీ, పర్యావరణ క్లియరెన్స్ లేకపోవడంతో కొన్ని ప్రాజెక్టులు నిలిచిపోయాయి. పనులు ప్రారంభించని ప్రాజెక్టులు 3 ఉన్నాయి. భూ సమస్యతో 70, అటవీ శాఖ అనుమతిలేక 20, టోల్ ప్లాజా సమస్యతో 2 పెండింగ్ లో ఉన్నాయి...ఈ విధంగా సుమారు 95 ప్రాజెక్టులు ఆగిపోయి ఉన్నాయి. 3 నెలల్లో ఈ సమస్యలన్నీ పరిష్కరించేలా అధికారులకు టార్గెట్ ఇచ్చాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరిస్తాయి...పనులు తీసుకున్న ఏజన్సీలు నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలని తెలిపాం. 636 కి.మీ గ్రీన్ ఫీల్డ్ రోడ్లు కుప్పం-హొసూరు, హైదరాబాద్-మచిలీపట్నం, మూలపేట-విశాఖపట్నం నిర్మాణంపై చర్చించాం. అమరావతి ఓఆర్ఆర్ నిర్మాణానికి డీపీఆర్ సిద్ధం చేస్తున్నాం. నేషనల్ హైవేలతో పాటు రాష్ట్ర హైవేలను పూర్తి చేస్తే పోర్టుకు కనెక్టివిటీ పెరుగుతుంది. రాష్ట్రం గ్రీన్ హైడ్రోజన్ హబ్ గా మారే అవకాశం ఉంది. ఆక్వా, హార్టికల్చర్ ఎగుమతులకు ఎక్కువ అవకాశం ఉంది. గత ప్రభుత్వంలో అన్ని ప్రాజెక్టులు ముందుకు సాగలేదు. ఏపీకి ఉండే కనెక్టివిటీపై అశ్రద్ధ పెట్టారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గా మార్చాం. దీనికి అనుగుణంగా వేగంగా నిర్మాణాలు జరగాలి. లాజిస్టిక్ కాస్ట్ ను తగ్గించే ప్రయత్నం చేస్తున్నాం.

**సామాన్యులకు మరింత సులువుగా అందుబాటులో ఇసుక...**

'సామాన్యులు, నిర్మాణదారులకు ఇసుక అందుబాటులో ఉంచాలని నిర్ణయించాం. గతంలో బినామీలను పెట్టుకుని ఇసుకను దారి మళ్లించారు. ప్రకృతి సంపదను దోచేశారు. ఇసుక సరఫరా లేకపోవడంతో 30 లక్షల మంది భవనిర్మాణ కార్మికులు ఇబ్బంది పడ్డారు. రాష్ట్రంలో 108 కొత్త ఇసుక రీచ్‌లకు అనుమతి ఇస్తున్నాం. గత ఐదేళ్లలో గాడి తప్పిన పనులను గాడిన పెడుతున్నాం. పెండింగ్ పనులన్నీ జరిగితే ఆర్థిక కార్యకలాపాలు వేగవంతం అవుతాయి. గత ఐదేళ్లు తప్పుడు కేసులకే ప్రాధాన్యం ఇచ్చారు. మేం మంచి చేస్తుంటే చూసి భరించలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. అమరావతి-అనంతపురం హైవే అలైన్ మెంట్ ను మార్చేశారు. అమరావతి-కడప, గిద్దలూరు-అమరావతి పనులు పూర్తి చేశాక భవిష్యత్తులో ఇంకా ఏం చేయాలో ఆలోచిస్తాం. ప్రజాధనం మేం దుర్వినియోగం చేయం...విధ్వంసం చేయం. విధ్వంసం చేయడం ప్రారంభిస్తే ముగింపు ఉండదు. అమరావతి, పోలవరంను నిర్వీర్యం చేయడంతో ఆర్థిక భారం పడింది. రాష్ట్రంలోని 93 శాతం మేర ప్రాజెక్టులు నీళ్లతో నిండి ఉన్నాయి. నదులు అనుసంధానం చేసి ప్రతి ఎకరాకు నీరిస్తాం. త్వరలో వాటర్ పాలసీ తీసుకొస్తాం. ఒకప్పుడు కరువుతో రాష్ట్రం ఇబ్బంది పడేది. దేశంలోనే రాయలసీమను ఎకనమిక్ జోన్ గా మార్చాం. విజయవాడలో జరిగిన డ్రోన్ సమ్మిట్ గురించి దేశ వ్యాప్తంగా చర్చ జరిగింది. వాట్సాప్ గవర్నెన్స్ ను తీసుకురానున్నాం. దీనికి సంబంధించి మంత్రి లోకేష్ అన్ని చర్యలు తీసుకుంటున్నారు.

**"ఆస్తిలో వాటా ఇవ్వకుండా తల్లీ, చెల్లిని రోడ్డుకు లాగి మమ్మల్ని నిందిస్తున్నాడు...**

'ప్రస్తుతం ఏపీ అభివృద్ధి గురించి ప్రజలంతా మంచిగా మాట్లాడుకుంటున్నారు. అదే సమయంలో గతంలో జరిగిన విధ్వంసం గురించి మాట్లాడుకున్నారు. చీకటి జీవోలతో పాలన సాగించారు. ప్రభుత్వం పాలన అందించేటప్పుడు పారదర్శకత ఉండాలి. ఐదేళ్ల చీకటి జీవోలపై విచారణ చేయిస్తున్నాం. గత పాలకుల అరాచకాలన్నీ బయటకు వస్తున్నాయి. తల్లి, చెల్లితో గొడవలు పెట్టుకుని వాటిలోకి మమ్మల్ని లాగుతున్నారు. తండ్రి సంపాదించిన ఆస్తి తల్లికి రానివ్వకుండా చేస్తున్నాడు. తల్లి, చెల్లికి ఇవ్వాల్సిన ఆస్తిపై కండీషన్ పెడతారా ఎవరైనా.? 2004లో జగన్ ఆదాయం ఎంత? ఇన్ని లక్షల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయి? దీపావళి నుండి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించబోతున్నాం. కేంద్రం అమరావతికి డబ్బులిస్తామంటే వద్దన్నారు. ప్రజావేదిక కూల్చారు...నేను తలచుకుంటే ఇప్పుడు కూల్చడాలు చేయలేనా.? అమరావతిని ఎడారిగా చేశారు. భూములిచ్చిన రైతుల ఇళ్లపై డ్రోన్లు ఎగరేశారు. తప్పుడు పనులు చేసి పరదాలు కట్టుకు తిరిగారు. ఇటువంటి వ్యక్తితో రాజకీయ చేస్తానని అనుకోలేదు. ఎంతోమందితో సిద్ధాంత పరంగా, అభివృద్ధి పరంగా పోరాటం చేశాను. చిల్లరకంటే హీనమైన రాజకీయాలు జగన్ చేశారు. రోడ్లు మొత్తం గుంతలు పెట్టారు. 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను పేరబెట్టారు. చెత్త పన్ను కట్టలేదని ఇంటిముందు చెత్తవేశారు. ఆ పార్టీలో ఉండేవారు కూడా పార్టీ పేరు చెప్పుకోవడానికి కూడా సిగ్గు పడాలి. విలువల్లేని మనుషులతో సమాజానికి చేటు. చెత్తటీవీ, చెత్త పేపరులో నోటికొచ్చింది రాసుకున్నారు. గత ఐదేళ్లు నన్ను బయటకు రానివ్వలేదు. కానీ మేం జగన్‌ను తిరగనిస్తున్నాం. అమరావతిలో పర్యటించిన సమయంలో నాపై రాళ్లు వేయించారు... ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కుందని నాటి డీజీపీ అన్నారు. ఇప్పటి అధికారులకు నేను అలా చెప్పడం లేదు. తెనాలి అత్యాచారం కేసులో నిందితుడి తల్లే చెప్తోంది...వైసీపీలో చేరి తన కొడుకు చెడిపోయాడని. బంధువుల మధ్యే నేరం జరిగిందని చెప్తుంటే దాన్ని కూడా రాజకీయం చేస్తున్నారు" అని సీఎం అన్నారు.

## చంద్రబాబుతోనే కాపులకు మేలు

● రాష్ట్ర బీసీ సంక్షే శాఖ మంత్రి సవిత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్రం కాపు సామాజిక వర్గానికి సీఎం చంద్రబాబునాయుడుతోనే మేలు కలుగుతుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్, చేనేత మరియు జౌళిశాఖామాత్యులు ఎస్. సవిత తెలిపారు. గడిచిన అయిదేళ్ల జగన్ పాలనలో కాపులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తంచేశారు. తాడేపల్లిలోని కాపు కార్పొరేషన్ కార్యాలయాన్ని మంత్రి సవిత గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. కాపుల అభివృద్ధికి 2014-19 అప్పటి చంద్రబాబునాయుడు అమలుచేసిన పథకాన్నింటినీ తరవాత జగన్ నిలిపేశారన్నారు. కాపు సామాజిక వర్గంలోని కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాలకు విద్య, ఉద్యోగావకాశాల్లో 5 శాతం రిజర్వేషన్లు అమలు చేశారన్నారు. అయిదేళ్లలో చంద్రన్న స్వయం ఉపాధి కింద 50 శాతం సబ్సిడీతో 1,63,081 మందికి రూ.1139.83 కోట్ల మేర రుణ సదుపాయం కల్పించారన్నారు. ఎంఎస్ఎంఈ పథకం కింద 2016-17 సంవత్సరంలో 265 గ్రూపుల్లో 1,060 మందికి రూ.26.50 కోట్లను అందజేశారన్నారు. చంద్రన్న విదేశీ విద్యా దీవెన పథకం కింద ఉన్నత విద్యను అభ్యసించిన 1,258 విద్యార్థులకు 111.76 కోట్లు మేర ఆర్థిక భరోసా కల్పించామన్నారు. చంద్రన్న విద్యోన్నతి పథకం కింద యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్, స్టాఫ్ సెలక్షన్, ప్రొబేషనరీ ఆఫీసర్లు, బ్యాంకు క్లర్కులు, ఆర్ఆర్ బి, ఇన్స్యూరెన్స్ ఆఫీసర్లు వంటి పోటీ పరీక్షలకు కాపులకు కోచింగ్ అందజేశామన్నారు. 2014-19 మధ్య కాలంలో 40 వేల మందికిపైగా కాపు యువతకు రూ. 35.14 కోట్లతో వివిధ అంశాల్లో శిక్షణ అందజేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 9 జిల్లా కేంద్రాల్లో కాపు భవన్లు, 421 మినీ కాపు భవన నిర్మాణాలు చేపట్టాలని అప్పటి టీడీపీ ప్రభుత్వం రూ.146.15 కోట్లు మంజూరు చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వం నిర్మాణాలను నిలిపేసి... నిధుల్ని వెనక్కి తీసుకుందని మంత్రి సవిత తెలిపారు.

**జగన్ హయాంలో అన్నింటా కాపులకు అన్యాయం...**

ఆది నుంచి కాపుల అభ్యున్నతికి చంద్రబాబునాయుడు ఎంతో ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. ఆ తరవాత వచ్చిన జగన్...కాపులను అణదొక్కారన్నారు. చంద్రబాబునాయుడు ప్రభుత్వం అమలు చేసిన 5 శాతం రిజర్వేషన్లు అడ్డుకున్నారు. దీనివల్ల లక్షలాది కాపు యువతకు, విద్యార్థులకు తీవ్ర నష్టం కలిగిందన్నారు. కాపు కార్పొరేషన్ ను పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. స్వయం ఉపాధి నిమిత్తం కాపులకు ఇవ్వాల్సిన రుణాలను నిలిపేశారన్నారు. ఏటా రూ.2 వేల కోట్ల ఇస్తామని 2019 ఎన్నికల ముందు మాటిచ్చిన జగన్...తరవాత మాట తప్పారన్నారు. ఇలా అన్నింటా కాపులకు జగన్ తీవ్ర అన్యాయం చేశారన్నారు.

**కాపులకు మంచి రోజులు...**

మరోసారి చంద్రబాబు అధికారంలోకి రావడంతో, కాపులకు మరోసారి మంచిరోజులు వచ్చాయని మంత్రి సవిత తెలిపారు. 2014-19 నాటి పథకాలన్నింటినీ మరోసారి అమలు చేయనున్నట్లు తెలిపారు. గడిచిన ఎన్నికల్లో కాపులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి సీఎం చంద్రబాబు చిత్తశుద్ధితో ఉన్నారన్నారు. రాబోయే అయిదేళ్లలో రూ.15 వేల కోట్లు వెచ్చించడానికి సీఎం చంద్రబాబునాయుడు ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. కాపు భవనాల నిర్మాణాలతో యువతకు అన్ని విధాలా అండగా నిలిచేలా కార్యచరణ సిద్ధం చేశారని మంత్రి సవిత వెల్లడించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎండీ ఎస్.కృష్ణమూర్తి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఒప్పందాలను తుంగలో తొక్కిన జగన్

● నారాజకీయ ప్రయాణాన్ని నిర్దేశించడానికి మీరెవరు? ● 'ప్రియమైన జగన్ అన్నా' అంటూ అక్షరాలా కడిగిపారేసిన షర్మిల ● జరిగిన పరిణామాలన్నిటికీ తన తల్లి సాక్షి ● తండ్రికిచ్చిన హామీకి తూట్లుపొడుస్తూ ఒప్పందాన్ని ఏకపక్షంగా రద్దుకు యత్నం ● ఎంఓయూకి కాలం చెల్లదని తేల్చిన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి



అమరావతిః వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సంపాదించిన ఆస్తుల్లో తనకు, తన పిల్లలకు దక్కాల్సిన వాటా ఇవ్వకుండా సోదరుడు జగన్ తమకు అన్యాయం చేశారని వైఎస్ షర్మిల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అరకొర ఆస్తులు ఇచ్చి వెళ్లగొట్టాలని చూడటమే కాకుండా, పంపకాలపై చేసుకున్న ఒప్పందాన్నీ తుంగలో తొక్కారని మండిపడ్డారు. తల్లిపైనా, చెల్లిపైనా కేసు పెట్టి, కుటుంబాన్ని కోర్టుకీడ్చేంత నీచానికి ఒడిగట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్తుల విషయం సెటిల్ చేసుకోవాలంటే జగన్‌కు, అవినాష్‌రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడకూడదని తనకు షరతు పెట్టడం ఏంటి అంటూ ఆమె జగన్‌కు గట్టి బదులిస్తూ రెండు పేజీల లేఖ రాశారు. వైఎస్సార్సీపీ అధ్యక్షుడు జగన్‌కు ఆయన సోదరి, పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఘాటుగా ప్రత్యుత్తరమిచ్చారు. జగన్ రాసిన లేఖకు బదులుగా తనకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ, తీవ్ర ఆవేదన వ్యక్తంచేస్తూ లేఖను సంధించారు. తండ్రి ఆదేశాల్ని, అభిమతాన్ని గాలికొదిలేశారని, మాట తప్పి, మడమ తిప్పారంటూ జగన్ నైజాన్ని ఆమె తీవ్రంగా ఎండగట్టారు. తన రాజకీయ ప్రయాణాన్ని నిర్దేశించడానికి మీరెవరంటూ ఎదురుదాడికి దిగారు. లేఖపై షర్మిలతో పాటు, తల్లి విజయమ్మ సంతకం చేశారు. జరిగిన పరిణామాలన్నిటికీ తన తల్లి సాక్షి కాబట్టే ఆమె కూడా సంతకం చేసినట్టు షర్మిల వివరించారు. 'ప్రియమైన జగన్ అన్నా' అంటూ ప్రారంభించిన లేఖతో షర్మిల జగన్‌ను అక్షరాలా కడిగి పారేశారు. నైతికంగా దిగజారిపోయిన అథఃపాతాళపు లోతుల నుంచి పైకి వచ్చి, ఇప్పటికైనా తండ్రికి ఇచ్చిన మాటను జగన్ నెరవేరుస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఇద్దరి మధ్య కుదిరిన ఒప్పందానికి కట్టుబడి ఉండాలని హితవు పలికారు. అలా జరగాలని ప్రార్థిస్తున్నానన్నారు. కానీ ఆయన ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే తన హక్కుల్ని కాపాడుకోవడానికి చట్టపరంగా ఉన్న మార్గాలను ఎంచుకుంటానని షర్మిల స్పష్టం చేశారు. తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆయన జీవితకాలంలో కుటుంబ వనరుల ద్వారా సంపాదించిన ఆస్తులన్నీ నలుగురు మనవళ్లు, మనవరాళ్లకు సమానంగా చెందాలని విస్పష్టంగా ఆదేశించారని షర్మిల లేఖలో గుర్తుచేశారు. తండ్రి ఆదేశాల్ని శిరసావహిస్తానని అప్పట్లో జగన్ అంగీకరించారని పేర్కొన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటానని తండ్రికి, తనకు హామీ ఇచ్చి వైఎస్ మరణానంతరం మాట తప్పి హామీని తుంగలో తొక్కారని షర్మిల మండిపడ్డారు. నెరవేర్చే విధంగానే ఉన్నాయి : భారతి సిమెంట్స్, సాక్షి పత్రికలతో పాటు తన జీవితకాలంలో సంపాదించిన అన్ని ఆస్తులూ తన నలుగురు మనవళ్లు, మనవరాళ్లకు సమానంగా చెందాలని తండ్రి నిర్ద్వంద్వంగా ఆదేశాలు ఇచ్చారని షర్మిల తెలిపారు. ఇప్పటి వరకు ఇద్దరి మధ్య జరిగిన అన్ని చర్చలు, సంప్రదింపులు, ఒప్పందాలకు తల్లి విజయమ్మే సాక్ష్యమని వివరించారు. జగన్ ఎంతో ప్రేమానురాగాలతో చేసిన అవగాహన ఒప్పందంలో ప్రస్తావించిన ఆస్తుల వివరాలు తండ్రి ఇచ్చిన ఆదేశాల్ని పాక్షికంగా నెరవేర్చే విధంగానే ఉన్నాయని షర్మిల వ్యాఖ్యానించారు. భారతి సిమెంట్స్, సాక్షిల్లో మెజార్టీ వాటాలు జగన్ వద్దనే ఉన్నందున పాక్షికం అన్న మాటను ఒత్తి చెబుతున్నానని షర్మిల పేర్కొన్నారు. బలవంతుడిగా, తనదే పైచేయిగా, జగన్ అనుకున్నది తప్ప ఎవరి మాటనూ లెక్క చేయని పరిస్థితి ఉన్నందున ఎంఓయూలో ప్రస్తావించిన అరకొర ఆస్తుల్ని తీసుకుని వివాదాన్ని పరిష్కరించుకునేందుకు అంగీకరించానని చెప్పారు. తోడబుట్టిన అన్నయ్యతో వివాదాన్ని కొనసాగించడం, కుటుంబాన్ని రచ్చకెక్కించడం ఇష్టంలేక ఆస్తిలో సమాన వాటా పొందేందుకు తనకున్న హక్కుని వదులుకునేందుకు అంగీకరించినట్లు వెల్లడించారు. 2019 ఆగస్టు 31న కుదిరిన ఆ ఒప్పందం ప్రకారం తనకు అరకొర ఆస్తులు మాత్రమే సంక్రమించాయని షర్మిల వివరించారు. ఒప్పందం అమలు చేసేందుకు జగన్కు మనసు రావడం లేదని షర్మిల విమర్శించారు. ప్రస్తావించిన అరకొర ఆస్తుల్ని తనకివ్వడం జగన్‌కు ఇష్టం లేదని మండిపడ్డారు. ఎంఓయూ ప్రకారం సొంత చెల్లెలు, ఆమె పిల్లలకు చెందాల్సిన ఆస్తుల్ని వారికి దక్కకుండా చేసేందుకు కంకణం కట్టుకున్నారన్నారు. దాని కోసం ఏకంగా సొంత తల్లిపైనే కేసు పెట్టే స్థాయికి దిగజారిపోయారని చెప్పారు. తండ్రి నడిచిన మార్గానికి జగన్ ఎంత దూరంగా వెళుతున్నారో చూసి దిగ్భ్రాంతి చెందుతున్నానని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. తండ్రికి ఇచ్చిన హామీకి తూట్లుపొడుస్తూ ఒప్పందాన్ని ఏకపక్షంగా రద్దు చేయాలని చూస్తున్నారని షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ రాసిన లేఖ చట్టప్రకారంగానూ, ఒప్పందానికి విరుద్ధంగా ఉందని దానికి ఎలాంటి విలువా లేదని స్పష్టంచేశారు. జగన్ లేఖ రాయడం వెనుక ఉన్న దురుద్దేశం తనను తీవ్రంగా బాధించిందని ఆమె వాపోయారు. రాజశేఖర్‌రెడ్డి ఎంతో ప్రేమగా చూసుకున్న ఆయన భార్యపైనా, కుమార్తెపైనా కేసులు పెట్టడంతో పాటు, ఆస్తిలో ఆయన కుటుంబానికి చట్టబద్ధంగా దక్కాల్సిన వాటాను ఇవ్వడానికి నిరాకరిస్తున్నారని షర్మిల మండిపడ్డారు. గగ్గోలు పెట్టడం సరికాదు : ఎంఓయూలో తన వాటాగా పేర్కొన్న సరస్వతి పవర్‌లోని షేర్లు మొత్తం ఒప్పందంపై సంతకం చేసిన వెంటనే తనకు బదలాయిస్తానని జగన్ హామీ ఇచ్చినట్లు షర్మిల లేఖలో వెల్లడించారు. కానీ సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ ఆ హామీని నెరవేర్చలేదన్నారు. పైగా భారతి, సండూర్ కంపెనీలకు చెందిన షేర్లను తన తల్లి కొనుగోలు చేశాక, మిగతా షేర్లను వాటి ఫోలియో నెంబర్లు సహా రాసిన గిఫ్ట్ డీడ్స్‌పై జగన్, భారతి సంతకాలు చేసి ఇచ్చాక ఇప్పుడు దానిపై ఫిర్యాదు చేయడం, గగ్గోలు పెట్టడం సరికాదని షర్మిల హితవుపలికారు. సరస్వతి పవర్ షేర్లపై తన తల్లికి పూర్తి హక్కులు కల్పిస్తూ జగన్ గిఫ్ట్ డీడ్‌లపై సంతకాలు చేశారని షర్మిల గుర్తుచేశారు. సరస్వతి పవర్‌లో షేర్లు వదులుకోవడానికి అంగీకరించిన తర్వాత ఇప్పుడు అనవసర వివాదాలు లేవనెత్తుతూ కుటుంబాన్ని కోర్టుకీడ్చడం పద్ధతికాదన్నారు. తనకు చట్టబద్ధంగా దక్కాల్సిన సరస్వతి పవర్ షేర్లు దక్కకుండా చేయాలన్న దురుద్దేశంతోనే ఈ దురాగతానికి జగన్ ఒడిగట్టారని షర్మిల విమర్శించారు.

## స్వర్ణాంధ్ర సాకారానికి
# ఆరోగ్యాంధ్రప్రదేశ్ కీలకం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిది: ప్రగతి పథంలో పరుగులిడుతూ స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకున్న రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దటం అందరి తక్షణ కర్తవ్యమని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యా శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. నైపుణ్యతతో కూడిన మానవ వనరుల్ని పూర్తి స్థాయిలో వినియోగించుకుని తద్వారా వచ్చే ఆర్థిక ప్రగతితో స్వర్ణాంధ్ర లక్ష్యాన్ని సాకారం చేసుకోడానికి ప్రజలు తరచుగా అనారోగ్యంపాలు కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ, ప్రయివేట్ వైద్య సిబ్బంది, ఆసుపత్రులపై ఉందని ఆయన వ్యాఖ్యానించారు. గుర్లలో డయేరియా వ్యాధి ప్రబలటంపై ఆరుగురు వైద్య నిపుణులతో కూడిన ర్యాపిడ్ రెస్పాన్స్ టీం (ఆర్ ఆర్‌టి) అందించిన నివేదికలోని పలు అంశాలు, సూచనలను మంత్రిత్వ శాఖలోని ఉన్నతాధికారులతో మంత్రి సత్యకుమార్ యాదవ్ గురువారం నాడు రెండు గంటలకు పైగా లోతుగా సమీక్షించారు. గుర్లలో డయేరియా కేసులు నమోదైన తేదీలు, ప్రభుత్వ వైద్య సిబ్బంది చేపట్టిన చర్యలు, వ్యాధిని అదుపులోకి తెచ్చిన వైనంపై సంబంధిత అధికారులకు మంత్రి పలు ప్రశ్నలు సంధించారు. పరిశుభ్రమైన తాగునీటి సరఫరా, పారిశుధ్యం విషయాలకు సంబంధించి సంబంధిత శాఖలతో క్షేత్రస్థాయి వైద్య సిబ్బంది సమన్వయం చేసిన తీరును కూడా తెలుసుకున్నారు. వ్యాధిని అరికట్టడానికి వైద్య సిబ్బంది ఆశించిన స్థాయిలో కృషి చేశారా లేదా అని మంత్రి ప్రశ్నించారు. గుర్ల అనుభవాల నుంచి ఎటువంటి పాఠాలు నేర్చుకున్నారు ...అలాంటి పరిస్థితులు పునరావృతమైతే మెరుగైన ప్రయత్నాలను ఏ విధంగా చేపడతారు అని కూడా మంత్రి సత్యకుమార్ యాదవ్ అడిగారు. గుర్లలో డయేరియా వ్యాధి ప్రబలడానికి దారితీసిన పరిస్థితులు, వైద్య శాఖ అందించిన సేవల్ని పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ కె.పద్మావతి వివరించారు. మొత్తం 120 మంది వైద్య సిబ్బందిని గుర్లలో మూడు షిఫ్టుల్లో నియమించి దాదాపు 200 మంది ప్రాణాల్ని కాపాడగలిగామని ఆమె వివరించారు. ఈ దిశగా వైద్య సిబ్బంది కృషిని మెచ్చుకున్న మంత్రి ఇలాంటి ప్రతి అనుభవంతో మున్ముందు రానున్న సవాళ్లను మరింత పటిష్టంగా అధిగమించాలని ఆయన సూచించారు. పారిశుధ్యం, నిత్య జీవితంలో ఆచరించాల్సిన ఆరోగ్యకరమైన పద్ధతులు, అలవాట్ల పట్ల ప్రజల్లో పూర్తి స్థాయిలో అవగాహన లేకపోవడం పట్ల మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు.

## నేటి నుండి మంత్రి లోకేష్ యుఎస్ పర్యటన

● పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యం ● వారం రోజుల పాటు అమెరికాలోనే.. దాదాపు రెండు వేల కోట్ల పెట్టుబడుల టార్గెట్ ● ఏపీని పారిశ్రామికంగా పరిగెత్తించడమే ధ్యేయం ● లోకేష్‌కు ఐటీ సర్వ్ అలయెన్స్ ఆహ్వానం ● సినర్జీ సదస్సులో ప్రసంగించనున్న లోకేష్ ● డిజిటల్ స్టార్టప్ కంపెనీలకు ఆహ్వానం ● హైటెక్ తరహాలో అమరావతి అడుగులు





అమరావతి: ఏపీని గతంలో కన్నా అభివృద్ధి పథంలో పరిగెత్తించాలని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నేటి నుంచి వారం రోజుల పాటు అమెరికా పర్యటించనున్నారు. రాష్ట్ర విభజన తర్వాత గడచిన ఐదేళ్ల కాలంలో ఏపీ పారిశ్రామికంగా అభివృద్ధి సాధించలేదు. నిరుద్యోగుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగిపోయింది. ఇన్నాళ్లు రాజధాని లేకపోవడం కూడా మైనస్ గా మారింది. పారిశ్రామిక పురోభివృద్ధి జరిగినప్పుడే ఏ రాష్ట్రం అయినా ప్రగతి పథంలో ముందుంటుంది. హైదరాబాద్ అత్యంత వేగంగా డెవలప్ కావడానికి అప్పట్లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఐటీ పరిశ్రమకు మంచి ఊతం లభించింది. విదేశీ పెట్టుబడులు ఇబ్బడిముబ్బడిగా వచ్చిపడ్డాయి. హైటెక్ సిటీ అని ఓ సరికొత్త నగరాన్ని పరిచయం చేసి అక్కడ ఐటీ పరిశ్రమలకు అనుమతులు ఇచ్చారు. దీనితో ఉద్యోగావకాశాలు పెరిగి నగరం నలుదిశలా అభివృద్ధి వేగవంతంగా జరిగింది. చంద్రబాబు ఆదేశానుసారం లోకేష్ కూడా ఇప్పుడు పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షించేలా ప్రయత్నాలు ముమ్మరం చేశారు. రాష్ట్ర పారిశ్రామిక రంగాన్ని త్వరితగతిన వృద్ధి చేసేందుకు=, భారీ తరహా ప్రాజెక్టులను అమరావతికి రప్పించేందుకు నేటు నుంచి వారం రోజుల పాటు అమెరికా పర్యటించనున్నారు. పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా భారీ ఎత్తున పారిశ్రామికవేత్తలను ఒప్పించి అమరావతిలో పరిశ్రమలు నెలకొల్పేలా చేయడమే లోకేష్ అమెరికా పర్యటన ముఖ్యోద్దేశం. ఒక పక్క పారిశ్రామిక ప్రగతి, మరో పక్క నిరుద్యోగ ఉపాధి రెండు లక్ష్యాలను సాధించే దిశగా లోకేష్ అమెరికా పర్యటన ప్రాధాన్యత సంతరించుకోబోతోంది. గత ఐదేళ్లుగా కొత్త పరిశ్రమలు రాష్ట్రానికి రాక..ఉపాధి అవకాశాలు కోల్పోయిన యువత నిరాశానిస్పృహలతో ఉన్నారు. రాష్ట్ర ప్రగతిని దృష్టిలో పెట్టుకుని లోకేష్ ఒక మహోన్నత లక్ష్యంతో అమెరికా సందర్శించనున్నారు. కాగా లోకేష్ ని అమెరికా సందర్శించాలని ఐటీ సర్వ్ అలయెన్స్ మంత్రి లోకేష్ కి అమెరికా రావలసిందిగా ఇన్విటేషన్ పంపింది. సినర్జీ సమావేశంలో లోకేష్ ఇచ్చే సలహాలు, విలువైన సూచనలు ఎంతగానో ఉపయుక్తంగా ఉంటాయని తమ ఆహ్వాన లేఖలో పేర్కొన్నారు నిర్వాహకులు. లోకేష్ చదువుకుంది స్టాన్ ఫోర్డ్ విశ్వవిద్యాలయంలో. అందుకే అమెరికాలో లోకేష్ కు పరిచయాలు కూడా ఎక్కువే. ఇప్పుడు ఆ పరిచయాలను ఉపయోగించుకుని బడా పారిశ్రామిక వేత్తలను పెద్ద స్థాయిలో ఏపీకి తీసుకురావాలని చూస్తున్నారు. రూ.1500 నుంచి రెండు వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షించేలా ఈ టూర్ సాగనుంది. ఏపీలో పెట్టుబడులు పెట్టేవారికి కావలసిన అనుమతులు, స్థలాలు సమకూర్చి వారికి పారిశ్రామిక సరళీకృత విధానాలలో అన్ని అనుమతులు లభ్యమయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు లోకేష్. లోకేష్ పెట్టుబడుల కోసం అమెరికా వెళ్లడం సబబే కానీ..అమెరికాలో నవంబర్ లో జరిగే ఉపాధ్యక్ష ఎన్నికలలో నేతలంతా బిజీగా ఉంటారు. వారికి మద్దతు నిచ్చే పారిశ్రామిక వేత్తలు కూడా ఎన్నికల మూడ్ లోనే ఉంటారు. లోకేష్ పర్యటన ఎంతవరకూ సక్సెస్ అవుతుందో అని కొందరు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికలు అయ్యాక కొత్త ప్రభుత్వం ఏర్పాటవుతుంది. అప్పుడు వెళితే ఏదైనా ఫలితం ఉండొచ్చని కొందరు సూచిస్తున్నారు. ఇప్పటికైతే లోకేష్ పర్యటన కేవలం విహారయాత్రలాగానే ఉంటుంది తప్ప పెట్టుబడులు ఆకర్షించేలా ఉండదని అంటున్నారు. ఒక వేళ పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తే..తర్వాత ఏర్పడే కొత్త ప్రభుత్వం ఎలాంటి నియమాలు అమలుచేస్తుందో తెలియదు. పెట్టుబడులు ఉపసంహరించుకోవాల్సిందిగా కూడా కోరే ప్రమాదం లేకపోలేదు.

## ప్రేమతో రూ 200 కోట్లు ఇచ్చాను
# నీకు కృతజ్ఞత లేదు

● షర్మిలకు జగన్ లేఖ
● తండ్రి ఆదేశాలను, అభిమతాన్ని గాలికి వదిలేశారు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: వైయస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్ షర్మిలల మధ్య ఆస్తి పంచాయతీ పీక్స్‌కు చేరింది. ఇటీవల జగన్ షర్మిలకు రాసిన లేఖకు కాంగ్రెస్ ఏపీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఘాటుగా బదులిచ్చారు. వైఎస్ జగన్ కారణంగా ఆస్తుల పంపకం విషయంలో తనకు జరిగిన అన్యాయాన్ని ఆమె అందులో ప్రస్తావించారు. వైయస్ జగన్ మాట తప్పారని మడమ తిప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధః పాతాళానికి కూరుకుపోయారు తండ్రి ఆదేశాలను, అభిమతాన్ని గాలికి వదిలేసారని ఆ లేఖలో అసహనం వ్యక్తం చేశారు. జగన్ నైతికంగా దిగజారి పోయారని తన పైన తల్లి విజయమ్మ పైన కేసు పెట్టి అధః పాతాళానికి కూరుకు పోయారని వైయస్ షర్మిల విమర్శించారు. ఇప్పటికైనా తండ్రికి ఇచ్చిన మాట మీరు నిలబెట్టుకుంటారని, మనమధ్య కుదిరిన ఒప్పందానికి కట్టుబడి ఉంటారని ఆశిస్తున్నానని షర్మిల ఆ లేఖలో పేర్కొన్నారు. ఆస్తుల విషయంలో నాన్న ఆదేశం ఇలా ఇప్పటికి కూడా జగన్ మారకుంటే ఎప్పటికీ ఇలాగే ఉండాలి అనుకుంటే తన హక్కులను కాపాడుకోవడం కోసం చట్టపరంగా ముందుకు వెళతానని వైయస్ షర్మిల స్పష్టం చేశారు. జగన్ కు రాసిన లేఖలో వైయస్ షర్మిల ప్రియమైన జగనన్నా.. మీరు ఇటీవల రాసిన లేఖ పట్ల తీవ్ర అభ్యంతరం తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. నాన్న రాజశేఖర్ రెడ్డి తన జీవితకాలంలో సంపాదించిన ఆస్తులన్నీ నలుగురు మనవళ్ళు, మనవరాళ్ళకు సమానంగా చెందాలని ఆదేశించారన్నారు. ఆస్తుల విషయంలో చర్చలు, ఒప్పందాలకు తల్లి విజయమ్మ సాక్షి అప్పట్లో ఆదేశాలను మీరు అంగీకరించారని గుర్తుచేశారు .ఆయన మరణించిన తర్వాత మీరు మాట తప్పారని తండ్రికి ఇచ్చిన హామీని గంగలో కలిపారని షర్మిల పేర్కొన్నారు. భారతి సిమెంట్స్, సాక్షి పత్రికలతో పాటు తన జీవితకాలంలో సంపాదించిన ఆస్తులు అన్నింటిని మన తండ్రి అందరికీ సమానంగా చెందాలని ఆదేశించారని అయితే ఇప్పటివరకు అలా జరగలేదన్నారు. మన మధ్య జరిగిన చర్చలు, సంప్రదింపులు, ఒప్పందాలకు తల్లి విజయమ్మ సాక్షి అని షర్మిల పేర్కొన్నారు. తోడబుట్టిన అన్నతో వివాదం ఇష్టం లేక.. సాక్షి, భారతి సిమెంట్స్ లో మెజారిటీ వాటాలు మీరే ఉంచుకున్నారని, సొంత అన్నతో వివాదం ఇష్టం లేక ఆస్తిలో సమాన వాటా పొందేందుకు నాకున్న హక్కును వదులుకునేందుకు అంగీకరించానని పేర్కొన్నారు. 2019 ఆగస్టు 31న కుదిరిన ఒప్పందాన్ని అమలు చేసేందుకు కూడా మీకు మనసు రావడంలేదని సొంత చెల్లెలికి, పిల్లలకు చెందాల్సిన ఆస్తుల్ని వారికి దక్కకుండా చేయడానికి కంకణం కట్టుకున్నారన్నారు .

**"వైయస్ జగన్, విజయమ్మ, షర్మిల:"ఆస్తి పంపకాల్లో విభేదాలు భగ్గు: పిటీషన్ దాఖలు"**

సొంత తల్లిపై కేసు పెట్టే స్థాయికి దిగజారారు దీనికోసం సొంత తల్లి పైన కూడా కేసు పెట్టే స్థాయికి మీరు దిగజారారని షర్మిల విమర్శించారు. మీరు రాసిన లేఖ చట్టప్రకారం ఒప్పందానికి విరుద్ధంగా ఉందని, అంతేకాదు మీరు లేఖ రాయడం వెనుక దురుద్దేశం నన్ను చాలా బాధించిందని షర్మిల లేఖలో పేర్కొన్నారు. ఇక తన రాజకీయ జీవితం తనదని, నా వృత్తిపరమైన వ్యవహార శైలి ఎలా ఉండాలో చెప్పే అధికారం మీకు లేదని షర్మిల తేల్చి చెప్పారు. తను ఏం చేయాలో నిర్దేశించే హక్కు మీకు లేదు ఇక బహిరంగ వేదికలపై మీకు, ఎంపీ అవినాష్ రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడకూడదని నిబంధనపై నన్ను సంతకం చేయమని కోరడం అసంబద్ధం అంటూ పేర్కొన్న షర్మిల తన జీవితం ఎలా ఉండాలో తను ఏం చేయాలో నిర్దేశించే హక్కు మీకు లేదన్నారు. మీరు నాన్న ఎప్పుడూ కలలో కూడా ఊహించని పని చేశారని, ఆయన ఎంతో ప్రేమగా చూసుకున్న భార్య, కుమార్తెపైన కేసులు పెట్టారని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబాన్ని రచ్చ కీడ్చడం పద్ధతి కాదు ఇక సరస్వతి పవర్ లోని షేర్లు ఎంవోయూలో నా వాటాగా పేర్కొన్న వాటిపై సంతకం చేసిన వెంటనే నాకు బదలాయిస్తానని హామీ ఇచ్చారని, ఒప్పందం జరిగి సంవత్సరాలు గడిచినా ఆ హామీ నెరవేరలేదని మండిపడ్డారు. ఆ షేర్లను వదులుకోవడానికి అంగీకరించిన తర్వాత ఇప్పుడు మళ్లీ అనవసర వివాదాలు లేవనెత్తుతూ కుటుంబాన్ని రచ్చ కీడ్చడం పద్ధతి కాదని వైయస్ షర్మిల ఆ లేఖలో పేర్కొన్నారు. జగన్ షర్మిలకు రాసిన లేఖకు ఘాటుగానే వైయస్ షర్మిల బదులిచ్చారు.

## తీరం దాటనున్న 'దానా'..

**అప్రమత్తంగా ఉండాలని ఆర్పి సిసోడియా సూచన**

అమరావతి, : దానా తుపాన్ ఒడిశా తీరం దాటనుందని ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రజలకు విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా సూచించారు. దానా తుపాన్ ప్రస్తుత పరిస్థితిపై గురువారం అమరావతిలో ఆయన ఉన్నతాధికారులతో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాయువ్య బంగాళాఖాతంలోని దానా తీవ్ర తుపానుగా రూపు దాల్చిందని వాతావరణ శాఖ పేర్కొన్నట్లు తెలిపారు.



## అక్రమంగా రవాణాచేస్తే వాహనాలు సీజ్ : పిడి యాక్ట్ సైతం అమలు

ఏలూరు, సూర్య బ్యూరో : ప్రజలకు పారదర్శకంగా ఎటువంటి అబ్బందులు లేకుండా ఉచిత ఇసుక సరఫరాకు నిర్దేశించిన ఉచిత ఇసుక పాలసీకి ప్రభుత్వం కట్టుబడివుందని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారథి స్పష్టం చేశారు. గురువారం ఏలూరు జిల్లా ముసునూరు మండలం వలసపల్లి, యల్లావురం లలో ఉచిత ఇసుక రీచ్ లను ఆయన ప్రారంభించారు. తొలుత రాష్ట మంత్రి కొలుసు పార్ధసారధికి నూజివీడు ఆర్డిఓ యం. వాణి పూలమొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు ఐదేళ్లుపాటు ఇసుకను ఇష్టారాజ్యంగా త్రవ్వేశారని, అంతటితో ఆగకుండా ఇసుక ధరలు పెంచి ప్రజలు, నిర్మాణదారులపై భారంమోపారన్నారు. అయితే ప్రజలకు ఇసుక కొనుగోలు బారం కాకూడదని, నిర్మాణ రంగానికి ఊతం ఇవ్వాలన్న ఆలోచనతో ఎన్నికల ముందు ఇచ్చిన హామీమేరకు కూటమి ప్రభుత్వం రాగానే ఉచిత ఇసుక విధానాన్ని తీసుకువచ్చామన్నారు. అయితే జూలై మాసం నుంచి అధిక వర్షాలు , వరదలు మూలంగా రాష్ట్రంలో నదులన్నీ జలకళతో నిండిపోయాయన్నారు. దాంతో ఇసుక తీయడానికి ఆటంకాలు ఏర్పడి, కొంత అందుబాటులోకి రాకపోవడం జరిగిందన్నారు. ఇలా రకరకాల ఇబ్బందులు రాకుండా ఉండేందుకు ఇప్పుడున్న రీచ్ లతోపాటు రాష్ట్రంలో మరో 108 కొత్త రీచ్ లకు ప్రభుత్వం అనుమతిచ్చిందన్నారు. తద్వారా ఇసుక సరఫరా పెంచడానికి అవకాశం ఉంటుందన్నారు. అంతేకాకుండా ఇసుక లభ్యతను మెరుగుపరచడానికి అక్రమ రవాణా నిరోధించి నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించేందుకు ఉచిత ఇసుక విధానంలో ప్రభుత్వం మరిన్ని సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. సీనరేజ్, డి.ఎం.ఎఫ్. మెరిట్ ఫీజులకు మినహాయింపు ఇస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. రూ. 265 కోట్లు ప్రభుత్వంపై భారమైనప్పటికీ రద్దుచేయడం జరిగిందన్నారు. ప్రజలు ఎవరైనా తమ గృహనిర్మాణాలకు అవసరమైన ఇసుకను సొంతంగా లోడింగ్ కోసం లేబరు,ట్రాక్టర్లు వినియోగించుకొని ఇసుకను తీసుకువెళ్లేందుకు ప్రభుత్వానికి అభ్యంతరం లేదన్నారు. అయితే స్థానికంగా ఎప్పటినుంచో ఇసుక లోడింగ్ పై జీవనోపాధి చేసుకుంటున్న కార్మికులు లోడింగ్ చార్జీల కోసం రూ. 400 లు కోరడం జరిగిందని ఈ పనులపై ఆధారపడి ఉన్నారు.

# హైవే పనులు మరింత వేగవంతం

- నేషనల్ హైవే ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- సమీక్షకు హాజరైన రాష్ట్ర, నేషనల్ హైవే అధికారులు, వివిధ ప్రాజెక్టుల పనులు చేస్తున్న ఏజెన్సీల ప్రతినిధులు
- రాష్ట్రంలో ప్రస్తుతం 129 నేషనల్ హైవే ప్రాజెక్టుల పనులు జరుగుతుండగా... 3,300 కి.మీ మేర హైవేల పనులు
- రాష్ట్రంలో మొత్తం రూ.76,000 కోట్ల ఎన్ హెచ్ పనులు
- భూసేకరణ, కోర్టు సమస్యలు, అటవీ శాఖ అనుమతుల కోసం ప్రత్యేక టాస్క్ ఫోర్స్





ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో ప్రగతి పరుగులకు మార్గం సుగమం చేసేలా హైవే ప్రాజెక్టు అథారిటీ అధికారులు, పనులు చేపట్టిన నిర్మాణ సంస్థలు పనిచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. స్వర్ణచతుర్భిజి రహదారుల తరువాత దేశంలో వచ్చిన మార్పులను గుర్తుంచుకుని ప్రాజెక్టులు పూర్తిచెయ్యాలన్నారు. మౌళిక సదుపాయాల కల్పన ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందని, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న నేషనల్ హైవే ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. సమీక్షకు రాష్ట్ర, నేషనల్ హైవే అధికారులు, వివిధ ప్రాజెక్టుల పనులు చేస్తున్న ఏజెన్సీల ప్రతినిధులు హాజరయ్యారు. రాష్ట్రంలో ప్రస్తుతం 129 నేషనల్ హైవే ప్రాజెక్టుల పనులు జరుగుతుండగా, 3,300 కి.మీ మేర రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని అధికారులు వివరించారు. మొత్తం రూ.76,000 కోట్ల ఎన్ హెచ్ పనులు జరుగుతున్నట్లు వివరించారు.

ఇవి కాకుండా రానున్న రోజుల్లో మరో రూ. 30 వేల కోట్ల కొత్త ప్రాజెక్టులు కూడా చేపట్టనున్నట్లు అధికారులు వివరించారు. సమీక్షలో ఆయా పనుల ప్రస్తుత పరిస్థితి, నిర్దేశిత లక్ష్యం, ప్రస్తుతం పనులు జరుగుతున్న తీరు, పరిష్కరించాల్సిన సమస్యలపై చర్చించారు. ప్రాజెక్టులు మంజూరు అయినా భూసేకరణ పూర్తి అవ్వకపోవడం వల్ల 260 కి.మీ కు చెందిన రూ. 4,766 కోట్ల విలువైన 11 ప్రాజెక్టులు పెండింగ్ లో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఫారెస్ట్ క్లియరెన్స్ లు, భూ సేకరణ, కోర్టు కేసుల కారణంగా ఈ ప్రాజెక్టుల పనులు ప్రారంభం కాలేదని తెలిపారు. బెంగుళూరు-కడప-విజయవాడ ఎక్స్ ప్రెస్ వే 9వ ప్యాకేజీలో 7.5 కి.మీ నిర్మాణానికి సంబంధించి అటవీ శాఖ నుండి అనుమతులు రావాల్సి ఉందని అధికారులు తెలిపారు. కడప చిన్నఓరంపాడు మధ్య రూ. 1,222 కోట్లతో నిర్మిస్తున్న 64.2 కి.మీ రోడ్డు, చిన్నఓరంపాడు-రేణిగుంట మధ్య రూ. 1,032 కోట్లతో నిర్మిస్తున్న 57 కి.మీ రోడ్డు పనులకు అటవీ శాఖ అనుమతులు రావాల్సి ఉందని అధికారులు తెలిపారు. ఇలా మొత్తం 260 కి.మీ.కు నేషనల్ హైవేలకు సంబంధించి కోర్టు కేసులు, భూ సమీకరణ, పరిహారం, స్టేటస్ కో ఆర్డర్స్ కారణంగా పనులు పెండింగులో ఉన్నాయని అధికారులు తెలిపారు. ఈ సమస్యలను మూడు నెలల్లో పరిష్కరించి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సిఎం ఆదేశించారు. పనులు చేస్తున్న వివిధ సంస్థల ప్రతినిధులు తమ సమస్యలు వివరించారు. దీంతో అన్ని శాఖల మధ్య సమన్వయంతో పనులు వేగంగా పూర్తి చేయడానికి ఒక టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం ప్రకటించారు. 9 మందితో నేషనల్ హైవే, ఫారెస్టు, రైల్వే, రెవెన్యూ, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ అధికారులతో కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు సిఎం తెలిపారు. దీనితో పాటు అన్ని విభాగాలతో కలిపి ఒక పోర్టల్ ఏర్పాటు చేసి సమస్యలకు సత్వర పరిష్కారం చూవుతామని తెలిపారు. ప్రభుత్వం తీసుకువచ్చే ప్రత్యేక పోర్టల్ ద్వారా ఇలాంటి సమస్యలకు సత్వర పరిష్కారం ద్వారా హైవే ప్రాజెక్టుల పనులు వేగవంతం చేస్తామని తెలిపారు. కాంట్రాక్టర్లు హైవేలలో నిర్మాణాలకు అవసరమైన ఇసుకను ఉచితంగా తీసుకువెళ్లవచ్చని సిఎం తెలిపారు. అదేవిధంగా హైవే ప్రాజెక్టుల్లో అవసరమైన గ్రావెల్ కోసం నిర్మాణ సంస్థలకు అవసరమైన అనుమతులు సులభంగా వచ్చేలా చేస్తామని సిఎం తెలిపారు. అయితే అనుకున్న లక్ష్యం మేరకు ఎవరు పనులు చేయకపోయినా సమీక్షించి తగు చర్యలు తీసుకుంటామని సిఎం తెలిపారు.

వేగంగా హైవే ప్రాజెక్టులు పూర్తి చేయడం తమ ప్రభుత్వం ప్రధాన లక్ష్య మని సిఎంఅన్నారు. ప్రతి మూడు నెలలకు పనులపై సమీక్ష చేస్తామని తెలిపారు. కేంద్రం చేపట్టిన భారత మాల ప్రాజెక్టులో భాగంగా రాష్ట్రంలో 3 ప్రాజెక్టులు 6 లేన్ల రోడ్లతో ఉన్నాయి. రాయపూర్-విశాఖపట్నం, చిత్తూరు-తచ్చూరు, బెంగుళూరు-కడపకు 6 లేన్ల రోడ్ల నిర్మాణం జరుగుతోంది. మొత్తంగా 518 కి.మీ మేర రాష్ట్రంలో 6 లేన్ల రహదారుల నిర్మాణం జరుగుతోంది.

అలాగే 4 లేన్ల పనులు జరుగుతున్న ప్రాజెక్టులు 4 ఉన్నాయి. బెంగుళూరు-చెన్నై, హైదరాబాద్-విశాఖపట్నం, సోలాపూర్-కర్నూలు-చెన్నై, నాగపూర్-విజయవాడ ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతోందని అధికారులు వివరించారు.

రూ.26,000 కోట్లతో 189 కి.మీ విస్తీర్ణంలో అమరావతి అవుటర్ రింగ్ రోడ్, రూ. 300 కోట్లతో 56 కి.మీ మేర కుప్పం- హోసూరు- బెంగుళూరు నాలుగు లైన్ల రోడ్, మూలపేట నుంచి విశాఖ వరకు రూ. 8,300 కోట్లతో 165 కి.మీ మేర 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ కోస్టర్ హైవే, హైదరాబాద్ -విజయవాడ మధ్య 226 కి.మీ రోడ్డును రూ. 8 వేల కోట్లతో 4 లైన్ల నుంచి 6 లేదా 8 లేన్లుగా పెంచే ప్రాజెక్టులు చేపట్టాల్సి ఉందని తెలిపారు. నేషనల్ హైవే రోడ్ల ప్రాజెక్టుల లో బ్రిడ్జిలు నిర్మించే స్ట్రక్చర్సు గేట్లు పెట్టడం ద్వారా నీటిని నిల్వఉంచే అవకాశాలను, సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఇలా చెక్ డ్యాం తరహాలో నీటిని నిల్వ చేస్తే గ్రౌండ్ వాటర్ పెరగడంతో పాటు ఆ ప్రాంత నీటి అవసరాలు తీరుతాయని...ఈ విషయంలో సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సిఎం సూచించారు. మళ్లీ మూడు నెలల తరువాత ఆయాప్రాజెక్టులపై సమీక్ష చేసి ప్రోగ్రెస్ ను లెక్కిస్తామని సిఎం అధికారులకు, కాంట్రాక్టు సంస్థల ప్రతినిధులకు తెలిపారు.

### రోడ్డు ప్రమాదాల నివారణకు

# చర్యలు చేపట్టండి

**రాష్ట్ర రవాణా యువజన, క్రీడాశాఖ మంత్రి రాంపస్రాద్ రెడ్డి**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రతి నిత్యం రహదారులపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు బస్సు యజమానులు చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా మరియు క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సూచించారు. రామవరప్పాడు లోని ది కె హొటెల్ లో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ప్రైవేటు ట్రావెల్స్ అసోసియేషన్ పరిచయ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. పలు అంశాలు, సమస్యలు, నూతన విధివిధానాలపై చర్చించారు. అసోసియేషన్ అధ్యక్షులు సాంబి రెడ్డి అధ్యక్షతన విజయవాడలో జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు బస్సు యజమానులు సహకరించాలని విజ్ఞప్తి చేసారు. రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృూఎతి చెందితే కుటుంబం రోడ్డున పడే పరిస్థితి ఉంటుంది. నా చిన్నతనంలోనే నా తండ్రి రోడ్డు ప్రమాదంలో మృూఎతి చెందారు. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నివారణకు హోమ్, హెల్త్, రవాణా శాఖల సంయుక్తంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని వివరించారు. రవాణా శాఖ సాఫ్ట్వేర్ లో ఉన్న ఇబ్బందులను త్వరలో నే పరిష్కరించేందుకు కృూఎషి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో టాక్స్ ల తగ్గింపు విషయంలో ముఖ్యమంత్రి కి పరిస్థితిని వివరిస్తామని, ప్రభుత్వ శాఖలకు ఆదాయం లేకపోతే మెరుగైన సేవలు అందించలేమన్నారు. అధికారుల వలన ఇబ్బందులు ఉంటే నేరుగా నన్ను సంప్రదించడానికి అసోసియేషన్ కార్యవర్గం ముందుకు రావాలని పిలువునిచ్చారు. చంద్రబాబు ప్రభుత్వం ఫ్రెండ్లీ పరిపాలన అందిస్తున్నారని మీ సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. అధికారులు వ్యక్తిగత కక్షల కారణంగా చేసే కొన్ని పనులకు ప్రభుత్వాన్ని అపాదించవద్దని మనవి చేశారు. తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు సునీల్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ పరిపాలన లో బస్సు యజమానులు శ్రేయస్సు కోసం పని చేసారని చెప్పారు.

# రాష్ట్రంలో మాస్టర్ మైండ్ రాజకీయాలు

- జగన్ చుట్టూ విషవలయం
- బెయిల్ రద్దుకు ప్రత్యర్థుల వ్యూహం
- తప్పించుకునేందుకు కోర్టులో పిటిషన్ వేసిన జగన్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రతినిధి : తల్లి విజయమ్మ, చెల్లెలు షర్మిలపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కోర్టులో పిటీషన్ వేయడం హాట్ టాపిక్‌గా మారింది. ఆస్తి వివాదాలు చాలాకాలం నుంచి ఉన్నా ఉన్నట్టుండి ఇప్పుడు కోర్టుకెళ్లాల్సిన అవసరం ఏమిటి? తనపై జరుగుతున్న కుట్రను తిప్పికొట్టడానికే జగన్ కోర్టును ఆశ్రయించారనే వాదన వినిపిస్తోంది. అలా చేయకపోతే ఆయన బెయిల్ రద్దయ్యే పరిస్థితి ఉంది. రద్దయ్యేలా చేసేందుకు షర్మిలను అడ్డుపెట్టుకుని జగన్ ప్రత్యర్థులు వ్యూహాత్మకంగా పావులు కదిపారు. ముందుగానే ఆ విషయం తెలుసుకుని ఆయన అప్రమత్తమయ్యారు. అందుకే కోర్టులో పిటీషన్ వేసినట్లు తెలుస్తోంది.

పైకి చూడ్డానికి ఇది వైఎస్ కుటుంబంలో నెలకొన్న ఆస్తి వివాదంగానే ఉన్నా కాస్త లోతుగా విశ్లేషిస్తే ఇందులోనూ రాజకీయం కనిపిస్తుంది. రాజకీయం అనడం కంటె రాజకీయ కుట్ర అని చెప్పడమే సరైనది. జగన్‌ను దెబ్బకొట్టే రాజకీయంలో ఆయన సోదరి షర్మిల చాలాకాలం నుంచి భాగమయ్యారు. దివంగత వైఎస్సార్ పేరు చెప్పుకుంటూనే ఆయన బద్ధ విరోధులతో ఆమె చేతులు కలిపారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, చంద్రబాబును ఎంత వ్యతిరేకించేవారో అందరికీ తెలిసిందే. ఈనాడు, ఆంధ్రజ్యోతి గురించి ఆ రెండు పత్రికలు అంటూ వైఎస్ ఎప్పుడూ విమర్శలు గుప్పించేవారు. కానీ ఇప్పుడు వాళ్లే ఆమెకు రాజకీయ గురువులు. తెర వెనుక మద్దతుదారులు. వారు చెప్పినట్లల్లా షర్మిల నడుచుకోవడం, అందుకు తన తల్లి విజయమ్మను అడ్డుపెట్టుకోవడం వైఎస్ అభిమానులను కలచివేస్తోంది. వైఎస్ జగన్ ఇంట్లో జరిగే ప్రతి విషయం ఆంధ్రజ్యోతి పత్రికలో మరునాడు తాటికాయంత అక్షరాలతో వస్తోంది. తాజాగా జగన్‌కు షర్మిల రాసిన లేఖను తెలుగుదేశం పార్టీ విడుదల చేసింది. దీన్నిబట్టే షర్మిల తన కుటుంబంలోని అన్ని విషయాలను టీడీపీకి, వాళ్ల మీడియాకి ఎప్పటికప్పుడు చేరవేస్తున్నారని అర్థమవుతోంది.

**అసలు విషయం ఏంటంటే..:** వైఎస్ఆర్ జీవించి ఉండగానే జగన్, షర్మిల మధ్య ఆస్తి పంపకాలపై ఒప్పందం జరిగింది. అందులో భాగంగానే కొన్ని ఆస్తులు ఆమెకు లభించాయి. కొన్ని ఇంకా ఆమెకు వెళ్లాల్సివుంది. అయితే ఈలోవు వైఎస్ చనిపోవడం, జగన్ కాంగ్రెస్‌ను వదిలేసి సొంత పార్టీ పెట్టుకోవడం, అనంతరం సీబీఐ, ఈడీ కేసులు చుట్టుముట్టడం వరుసగా జరిగిపోయాయి. ఈ నేపథ్యంలోనే జగన్ ఆస్తులన్నీ ఈడీ ఎటాచ్‌మెంట్‌లోకి వెళ్లాయి. ఎటాచ్‌మెంట్‌లో ఉన్న ఆస్తులను బదిలీ చేయడం, అమ్మడం చట్ట విరుద్ధం. అందుకే నేరుగా సోదరి పేరు మీద ఆస్తి బదిలీ చేయకుండా కొన్ని ఆస్తుల గురించి ఆమెకు ఎంఓయూ (ఒప్పందం పత్రం) రాసిచ్చారు. కేసులు తేలిన తర్వాత వాటిని అప్పగిస్తామని అందులో స్పష్టంగా రాశారు.

అలా రాసుకున్న ఆస్తుల్లో సరస్వతి పవర్ ఒకటి. ఇందులోని షేర్లను సోదరికి ఇస్తానని జగన్ ఎంఓయూలో రాశారు. నమ్మకం కోసం ఆమెకు ఇస్తానన్న షేర్లను తల్లి విజయమ్మ పేరుతో 2019లో గిఫ్ట్ డీడ్ చేశారు. సీబీఐ, ఈడీ కేసులు తేలిన తర్వాత ఆ షేర్లను షర్మిల పేరు మీదకు బదిలీ చేసుకోవచ్చని ఒప్పందంలో రాశారు. దీని ప్రకారం ఈడీ కేసులు పూర్తయ్యే వరకు విజయమ్మకు గిఫ్ట్ డీడ్‌గా రాసిచ్చిన షేర్లను షర్మిల పేరు మీదకు బదలాయించకూడదు. కానీ ఎంఓయూకు విరుద్ధంగా షేర్లను తల్లి నుంచి షర్మిల తన పేరు మీదకు మార్పించుకున్నారు.

**ఇదీ జగన్ ప్రత్యర్థుల పథకం :** ఈ షేర్లు బదలాయింపు వల్ల ఏం జరుగుతుంది? అవన్నీ షర్మిలకు దఖలుపడడం వరకూ ఒకే. కానీ ఆ తర్వాత జరిగేది ఏమిటి? ఈడీ ఎటాచ్‌మెంట్‌లో ఉన్న ఆస్తులను వేరే వారికి బదలాయించేందుకు అనుమతి లేదు. అయినా బదలాయించినట్లయింది. ఈ కారణంతో జగన్ బెయిల్‌ను రద్దు చేయాలని కోర్టుకు వెళ్లడానికి ఆయన రాజకీయ ప్రత్యర్థులు సిద్ధమయ్యారు. జగన్ బెయిల్‌ను రద్దు చేయించి మళ్లీ ఆయన్ను జైలుకు పంపించాలనేది వారి పథకం. దీన్ని అమలు చేసేందుకు చాలా పెద్ద కథే నడిపారు. ఢిల్లీలోనూ లాబీయింగ్ నడిచింది. ఇప్పటికే జగన్ బెయిల్ రద్దు చేయాలని చంద్రబాబు మనుషులు కోర్టుల్లో పిటీషన్లు వేశారు. వాటిపై విచారణ జరుగుతోంది. తాజా పరిణామం వారికి అస్త్రంలా మారే పరిస్థితి ఏర్పడింది. షేర్లు బదిలీ అవడం, దాని వెనుక జరుగుతున్న వ్యవహారాలు తెలుసుకున్న జగన్ ఊరికే ఉంటారా? దీనివల్ల తన బెయిల్ రద్దయ్యే అవకాశం ఉందని గ్రహించారు. ఇప్పుడు ఆయన ఎదుట ఉన్న మార్గం సోదరి షర్మిలకు రాసిచ్చిన ఎంఓయూను రద్దు చేసుకోవడం. అలా చేస్తేనే ఆయన చట్టపరంగా ఎటువంటి తప్పు చేయలేదని తెలుస్తుంది. లేకపోతే చట్టం దృష్టిలో ఆయన తప్పు చేసినట్టే. అందుకే నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ)లో ఎంఓయూను వెనక్కి తీసుకుంటున్నట్లు పిటీషన్ వేశారు. ఇది తల్లి విజయమ్మ, సోదరి షర్మిలకు వ్యతిరేకంగా ఆస్తి కోసం వేసిన పిటీషన్‌లాగానే కనిపించవచ్చు. కానీ తెర వెనుక జరిగిన వ్యవహారాలను పరిశీలిస్తే అవన్నీ ఒక పథకం ప్రకారం జగన్‌ను రాజకీయంగా దెబ్బకొట్టడానికి చేసినట్లు స్పష్టమవుతోంది.

### రుయా ఆస్పత్రిలో మరింత మెరుగైన

# వైద్య సదుపాయాల కల్పనకు చర్యలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రుయా ఆస్పత్రిలో మరింత మెరుగైన వైద్య సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటామని, వైద్యులు ఆస్పత్రికి వచ్చే పేద రోగులకు మెరుగైన వైద్య సేవలు బాధ్యతగా అందించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి టి. కృూఎష్ణ బాబు పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం స్థానిక రుయా ఆస్పత్రి నందు వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ సిఎస్ గారు ఆకస్మిక తనిఖీ నిర్వహించగా వీరి వెంట జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్ సంబంధిత అధికారులు ఉన్నారు. ముందుగా స్పెషల్ సిఎస్ గారిని పలువురు పారిశుద్ధ్య కార్మికులు కలిసి వారికి సక్రమంగా ఏజెన్సీ నుండి వేతనాల రావడంలేదని తెలుపగా సత్వర చర్యలకు ఆదేశించారు. ముందుగా అత్యవసర కేసుల రిజిస్ట్రేషన్ విభాగాన్ని, ఎక్స్ రే యూనిట్ ను పరిశీలించి రోజువారీగా ఎంతమంది చికిత్సకు వస్తున్నారని ఆరా తీశారు. అనంతరం ఎమర్జెన్సీ వార్డును తనిఖీ చేసి అందుతున్న సేవలను చికిత్స పొందుతున్న రోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు వివరిస్తూ క్యాజువాలిటీ వార్డు భవనం సరిపోవడం లేదని తెలిపారు. ఆపరేషన్ థియేటర్ నందు జరుగుతున్న సర్జరీల వివరాలను, ఆస్పత్రి సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్జికల్ ఇంప్లాంట్స్, అత్యవసర మందులు ఉన్నాయా లేదా అని సర్జికల్ మెటీరియల్ తగినంత ఉందా అని ఆరా తీసి అవసరం మేరకు చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్ కు సూచించారు. అనంతరం ఓపి విభాగాన్ని ఈ - ఔషధి తదితర విభాగాలను తనిఖీ చేశారు. ఏ రోజుకు ఆ రోజే ల్యాబ్ రిపోర్టులను అందించేలా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా స్పెషల్ సీఎస్ మీడియాతో మాట్లాడుతూ రుయా ఆస్పత్రి జిల్లాలోని పలు ప్రజలకు ఎంతో ముఖ్యమైనటువంటి ఆస్పత్రి అని, ఆస్పత్రిలో సదుపాయాలను ఏ విధంగా మెరుగుపరచాలి అనే అంశంపై సూపరింటెండెంట్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ తదితరులతో గత రెండు మూడు నెలలుగా దీనిపై దృూఎష్టి సారించి మెరుగైన సేవలు అందించడానికి రూపకల్పన చేస్తున్నామని, అందులో భాగంగా ప్రస్తుతం ఏవిధంగా రుయా ఆస్పత్రి లో వైద్య సేవలు అందుతున్నాయని విషయంపై జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులతో కలిసి సెక్యూరిటీ అంశం, మందుల స్టాక్, సీసీ కెమెరాల ఏర్పాటు, సర్జికల్ పరికరాలు, సిబ్బంది ఏర్పాటు తదితరాల పరిశీలన చేస్తున్నామని, ఏమైనా లోపాలు ఉంటే సరి చేసుకునేలా ఆదేశాలు ఇస్తున్నామని తెలిపారు.


**MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన**

**Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001.**
**CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427**

దిగువ శాఖలనుండి 31.12.2023 & MSGL, SPL.16, One plus, Guide Prepaid, Super value, ADGL and all other 6 months tenure Gold loans up to 31.03.2024 and MSGB, SME Suvarna & EMI due up to 30.09.2024 వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 08.11.2024 న ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**AMUDALA VALASA-AP:** 197300320, 197300338, 197300341, 197300352, 197300361, 197300392. **GUJARATIPET-SRIKAKULAM:** 320400453, 320400698, 320400699, 320400775, 320400795, 320400800, 320400802, 320400807, 320400809, 320400834, 320400839, 320400856, 320400873, 320400904, 320400908, 320400931, 320400937, 320400939, 320400945, 320400949. **ICHCHAPURAM:** 189400265, 189400275, 189400432, 189400477, 189400633, 189400736, 189400758, 189400762, 189400796, 189400811, 189400815, 189400816, 189400821, 189400827, 189400828, 189400837, 189400842, 189400845, 189400854, 189400856, 189400857, 189400862, 189400864, 189400873, 189400874, 189400880, 189400890, 189400892, 189400900, 189400902, 189400903, 189400907, 189400917, 189400928, 189400930, 189400932, 189400937, 189400938, 189400939, 189400941, 189400947, 189400949. **KOTTURU:** 213400262, 213400341, 213400370, 213400372, 213400375, 213400409, 213400437, 213400458, 213400500, 213400517, 213400523, 213400595, 213400636, 213400649, 213400723, 213400754, 213400836, 213400840, 213400852, 213400854, 213400862, 213400864, 213400867, 213400870, 213400889, 213400893, 213400894, 213400910, 213400912, 213400914, 213400918, 213400924, 213400927, 213400936, 213400942, 213400944, 213400960. **NARSANNAPETA:** 065800242, 065800309, 065800451, 065800484, 065800538, 065800544, 065800568, 065800578, 065800579, 065800591, 065800604, 065800605, 065800609, 065800636, 065800638, 065800647, 065800650, 065800653, 065800656, 065800670, F21839. **PALAKONDA:** 063000198, 063000226, 063000252, 063000332, 063000391, 063000448, 063000449, 063000532, 063000569, 063000572, 063000583, 063000598, 063000602, 063000609, 063000614, 063000616, 063000626, 063000646, 063000648, 063000660, 063000667, 063000689. **PALASA:** 044600293, 044600314, 044600317, 044600378, 044600453, 044600523, 044600558, 044600571, 044600581, 044600588, 044600601, 044600630, 044600640, 044600641, 044600651, GL/PLSA/541, GL/PLSA/549, GL/PLSA/608. **PATHAPATNAM:** 170100207, 170100216, 170100254, 170100362, 170100395, 170100424, 170100438, 170100441, 170100450, 170100459, 170100468, 170100606, 170100711, 170100714, 170100717, 170100719, 170100728, 170100729, 170100731, 170100732, 170100733, 170100734, 170100737, 170100750, 170100751, 170100753, 170100769, 170100775, 170100780, 170100784, 170100790, 170100796, 170100802, 170100803, 170100810, 170100815, 170100816, 170100821, 170100826, 170100836, 170100837. **RAJAM:** 063100195, 063100217, 063100232, 063100243, 063100317, 063100346, 063100468, 063100548, 063100559, 063100635, 063100649, 063100663, 063100666, 063100669, 063100678, 063100683, 063100685, 063100702, 063100713, 063100716, 063100722. **RANASTHALAM-JR PURAM:** 309400176, 309400204, 309400332, 309400366, 309400505, 309400510, 309400514, 309400515, 309400518, 309400536, 309400537, 309400539, 309400542, 309400545, 309400546, 309400558, 309400559, 309400565, 309400580, 309400585, 309400588, 309400592, 309400593, 309400594. **SOMPETA-ANDHRA PRADESH:** 277200164, 277200392, 277200415, 277200431, 277200433, 277200445, 277200446, 277200455, 277200464, 277200467. **SRIKAKULAM-NEW BRIDGE ROAD:** 173000350, 173000418, 173000548, 173000700, 173000721, 173000820, 173000821, 173000845, 173000862, 173000863, 173000865, 173000873, 173000885, 173000890, 173000896, 173000899, 173000921, 173000958, 173000964, 173000972, 173000983, 173000984, 173000996, 173001019, F25407. **SRIKAKULAM:** 044700460, 044700951, 044700972, 044701019, 044701100, 044701115, 044701119, 044701143, 044701146, 044701166, 044701168, 044701182, 044701197, 044701206, 044701223, 044701226, 044701228, 044701244, 044701246, 044701273, 044701277, 044701278, 044701285, 044701304, 044701320, 044701326, 044701327, 044701330, 044701333, 044701334, 044701339, 044701340. **TEKKALI:** 188800121, 188800130, 188800134, 188800186, 188800217, 188800227, 188800285, 188800295, 188800343, 188800344, 188800355, 188800357, 188800360, 188800363, 188800366, 188800375, 188800379, 188800383, 188800384, 188800391, 188800392, 188800396, 188800399, 188800400, 188800403, 188800415.

వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 18.11.2024 ఉ.10.00 గం.లకు Muthoot FinCorp Ltd., First Floor, Sri Rama Aracade, New Bridge Road, Above ICICI Bank, Srikakulam, Andhra Pradesh - 532001. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, ప్యాన్ కార్డుని చూపించాలి. వేలంపాట పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి. **ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్**


### ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా కూటమి

# 120 రోజుల పాలన

**గుండ్లకమ్మ నదిపై హైలెవెల్ వంతెన నిర్మాణానికి శంకుస్థాపన**



రాష్ట్ర ప్రజలు ఎన్నికల్లో ఏ నమ్మకంతో అఖండ మెజార్టీ అందించారో ఆ నమ్మకాన్ని మరింత పెంచేలా కూటమి పనిచేస్తోందన్నారు మంత్రి గొట్టిపాటి రవికుమార్, తెలుగుదేశం పార్టీ లోక్సభాపక్ష నేత ఎంపీ లావు శ్రీకృూఎష్ణదేవరాయలు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పెండింగ్ సమస్యలు తీర్చడంతో పాటు కొత్తప్రాజెక్టులపైనా దృూఎష్టి పెట్టి శ్రమిస్తున్నట్లు తెలిపారు. వినుకొండ మండలం గోకనకొండ-నూజండ్ల మండలం వువ్వాడ మధ్య గుండ్లకమ్మ నదిపై హైలెవెల్ వంతెన నిర్మాణానికి గురువారం వారు ముగ్గురు శంకుస్థాపన చేశారు. రూ.20.15 కోట్లతో చేపట్టనున్న ఈ వంతెన ఏర్పాటుతో నూజండ్ల మండల ప్రజలు వినుకొండ మండలం, పట్టణంతో పాటు బాపట్ల జిల్లాకు, గుంటూరుకు సులువుగా రాకపోకలకు అవకాశం లభిస్తుంది. వువ్వాడ ఎస్సీ కాలనీలో ఇంటింటికీ నల్లా కనెక్షన్ పథకాన్ని కూడా వారు ప్రారంభించారు. ములకలూరులో సీసీ రహదారులు, మినీ గోకులం నిర్మాణానికి భూమిపూజ చేసి శిలాఫలకాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ గుండ్లకమ్మపై వంతెన అవసరాన్ని ఎంపీ లావు కేంద్రం దృూఎష్టికి తీసుకెళ్లి దగ్గరుండి నిధులు మంజూరు చేయించారని తెలిపారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 120 రోజులైందని, ఈ క్రమంలో ప్రతిఒక్కరం ప్రజలకు మేలు చేయాలనే సంకల్పంతోనే పనిచేస్తున్నామన్నారు. చంద్రబాబు సీఎంగా బాధ్యతలు చేపట్టిన తొలిరోజే ఒక్కసంతకంతో 65 లక్షలమందికి పింఛన్లు పెంచారని గుర్తు చేశారు. అలానే 175 నియోజకవర్గాల్లో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామన్నారు. లోకేష్ యువగళం పాదయాత్ర చేసినప్పుడు చాలామంది యువకులు కలిసి ఉద్యోగాలు గురించి మాట్లాడారని, అందుకే మెగా డీఎస్సీ ప్రకటించి 6,350 మందికి పరీక్షలు పెట్టి రాబోయే రోజుల్లో టీచర్లుగా తీసుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఐదేళ్లలో 20 లక్షలమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. త్వరలో మంత్రి లోకేష్ అమెరికా పర్యటనతో పెద్దఎత్తున కంపెనీలు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. తర్వాత మాట్లాడిన ఎంపీ లావు ఎంపీ లావు శ్రీకృూఎష్ణదేవరాయలు ఎన్నికల ప్రచారం సమయంలో ఈ ప్రాంతంలో సాగునీటి సమస్య గురించి ముఖ్యంగా చెప్పడం జరిగిందన్నారు. దానికి శాశ్వత పరిష్కారం గోదావరి జలాలు సాగర్ కుడి కాల్వలో కలపడమేనని అన్నారు. సీఎం చంద్రబాబు ప్రధాని మోదీని కలిసినప్పుడు కూడా నదుల అనుసంధానంపై చర్చ జరిగిందన్నారు. అందుకు నిధులు ఇచ్చేందుకు కేంద్రం కూడా సానుకూలంగా స్పందించిందన్నారు. బొల్లాపల్లి, మాచర్ల ప్రాంతాల తాగు, సాగునీటికి కోసం వరికవూడిశెల ప్రాజెక్టును త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఇంటింటికీ నల్లా కనెక్షన్ పథకాన్ని కూటమి ప్రభుత్వ పరంగానే ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. టెండర్లు కూడా పిలవడం జరిగిందని, వినుకొండ నియోజకవర్గంలో 30%గ్రామాల్లో టెండర్లు పిలిచారన్నారు. ఆయా గ్రామాల్లో పనులకు బిల్లులకు ఇబ్బంది లేకుండా మనసు పెట్టి పనులు చేసి తాగునీరు ఇచ్చేవిధంగా ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. రోడ్లు, సైడ్ కాల్వలు కావాలని ఎన్నికల సమయంలో ప్రజలంతా కోరారని, దాంట్లో భాగంగానే ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన(పీఎంజీఎస్వై) కింద హైలెవెల్ వంతెనను మంజూరు చేయించుకోగలిగామని, 24 నెలల్లో పూర్తి చేస్తామని గుత్తేదారు చెబుతున్నారని, వీలైనంత త్వరగా ఇంకా ముందుగానే పూర్తి చేస్తారని తాను ఆశిస్తున్నట్లు చెప్పారు. తర్వాత మాట్లాడిన ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పల్నాడు జిల్లా, వినుకొండ నియోజకవర్గం అభివృూఎద్ధికి ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ అండగా ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. సమర్థుడు ఇన్చార్జి మంత్రిగా రావడం వల్ల ప్రజలకు కచ్చితంగా అభివృూఎద్ధి, సంక్షేమం అందుతుందన్నారు. పల్నాడు ప్రాంతంలో తాగు, సాగునీటి సమస్యతో పాటు విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు గొట్టిపాటి రవికుమార్ సహకరిస్తారన్నారు. గోదావరి-పెన్నా నదుల అనుసంధానికి సంపూర్ణ సహకారం అందించాలని కోరుతున్నట్లు తెలిపారు. గత తెదేపా ప్రభుత్వంలో గ్రామాల్లో అనేకమంది అభివృద్ధి పనులు చేశారని, వారికి ఇప్పటివరకూ బిల్లులు రాలేదని, ఈ విషయం ఇన్చార్జి మంత్రి రవికుమార్ సీఎం దృూఎష్టికి తీసుకెళ్లి పెండింగ్ బిల్లులన్ని ఇప్పించాలని కోరారు. వువ్వాడ ప్రాంతం ఆర్థికంగా ఇబ్బంది పడుతుందని, పొలాలకు నీళ్లు లేవు, ఎత్తిపోతల పథకాలకు నిధులు ఇవ్వాలని అడిగితే సీఎం చంద్రబాబు వెంటనే నూజండ్ల మండలానికి 6 ఎత్తపోతల పథకాలు మంజూరు చేసి రూ.113 కోట్లు ఇచ్చారన్నారు. వువ్వాడలో ఎత్తిపోతల పథకం నిర్మాణానికి రూ.40 కోట్లు మంజూరు చేశారన్నారు.


**MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన**

**Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001.**
**CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427**

దిగువ శాఖలనుండి 31.12.2023 & MSGL, SPL.16, One plus, Guide Prepaid, Super value, ADGL and all other 6 months tenure Gold loans up to 31.03.2024 and MSGB, SME Suvarna & EMI due up to 30.09.2024 వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 09.11.2024 న ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**BOBILLI:** 062300306, 062300424, 062300549, 062300584, 062300703, 062300707, 062300716, 062300717, 062300746, 062300752, 062300771, 062300778, 062300807, 062300816, 062300826, 062300829, 062300840, 062300850, F23554. **CHEEPURUPALLI:** 188600239, 188600274, 188600304, 188600320, 188600402, 188600491, 188600526, 188600572, 188600685, 188600710, 188600749, 188600750, 188600777, 188600785, 188600794, 188600821, 188600851, 188600866, 188600888, 188600894, 188600908, 188600917, 188600921, 188600925. **GAJAPATHINAGARAM:** 179400395, 179400451, 179400453, 179400587, 179400622, 179400693, 179400721, 179400744, 179400750, 179400759, 179400763, 179400768, 179400770, 179400771, 179400775, 179400780, 179400789, 179400793, 179400796, 179400842, 179400853, 179400854, 179400857, 179400874, 179400877, 179400883, 179400892, 179400896. **GARIVIDI-VIZIANAGARAM:** 347500269, 347500277, 347500286, 347500418, 347500494, 347500544, 347500764, 347500781, 347500876, 347500879, 347500887, 347500902, 347500903, 347500911, 347500912, 347500946, 347500954, 347500976, 347500982, 347500984, 347500997, 347501002, 347501014, 347501020, 347501034, 347501044. **KOTHAVALASA:** 419700087, 419700145, 419700146, 419700160, 419700168, 419700206, 419700256, 419700258, 419700262, 419700270, 419700272, 419700276, 419700281, 419700282, 419700294, 419700296. **NELLIMARLA:** 252700440, 252700510, 252700569, 252700724, 252700789, 252700801, 252700802, 252700836, 252700843, 252700866, 252700887, 252700896, 252700905, 252700909, 252700935, 252700942, 252700943, 252700953. **PARVATHIPURAM (AP):** 062200256, 062200302, 062200320, 062200412, 062200482, 062200531, 062200755, 062200757, 062200764, 062200769, 062200770, 062200777, 062200789, 062200795, 062200805, 062200819, 062200824, 062200830, 062200832, 062200840, 062200844, 062200853, 062200855, 062200864, 062200865, 062200871, 062200877, 062200898, 062200900, 062200908. **POOSAPATIREGA:** 389000317, 389000367, 389000368, 389000422, 389000446, 389000460, 389000544, 389000702, 389000877, 389000880, 389000882, 389000885, 389000887, 389000888, 389000906, 389000917, 389000920, 389000921, 389000925, 389000927, 389000930, 389000935, 389000947, 389000949, 389000951, 389000958, 389000960, 389000965, 389000970, 389000971, 389000978, 389001017, 389001034, 389001046, 389001049. **RAMABADRAPURAM-VIZIANAGARAM:** 347600344, 347600502, 347600569, 347600724, 347600799, 347600829, 347600882, 347600889, 347600920, 347600968, 347600979, 347601012, 347601018, 347601026, 347601028, 347601044, 347601056, 347601072, 347601080, 347601095, 347601109, 347601111, 347601113, 347601115, 347601125, 347601130, 347601132, 347601135, 347601138, 347601145, 347601147, 347601151, 347601158. **S.KOTA:** 110000163, 110000230, 110000356, 110000439, 110000589, 110000622, 110000627, 110000635, 110000648, 110000651, 110000658, 110000706, 110000707, 110000713, 110000726, 110000730, 110000745. **SALUR:** 110800204, 110800279, 110800305, 110800338, 110800401, 110800406, 110800511, 110800526, 110800528, 110800538, 110800540, 110800548, 110800563, 110800564, 110800568, 110800580, 110800581, 110800584, 110800590, 110800625, 110800637, 110800638. **VIZIANAGARAM V T AGRAHARAM:** 313600544, 313600554, 313600704, 313600717, 313600814, 313600912, 313600948, 313601025, 313601049, 313601050, 313601061, 313601063, 313601070, 313601072, 313601086, 313601092, 313601096, 313601097, 313601106, 313601112, 313601119, 313601122, 313601129, 313601138, 313601156, 313601157, 313601167, 313601168, 313601169, 313601171, 313601202. **VIZIANAGARAM:** 044900337, 044900561, 044900846, 044900890, 044900897, 044900900, 044900905, 044900915, 044900923, 044900926, 044900927, 044900937, 044900943, 044900953, 044900958, 044900961, 044900965, 044900966, 044900977, 044900982, 044900983, 044900996, 044901040, 044901052, 044901053, 044901062, 044901063, 044901064, 044901065, 044901069, 044901071, 044901074, 044901078, 044901086, 044901105, 044901109, 044901116, 044901120, F47204, F47525.

వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 19.11.2024 ఉ.10.00 గం.లకు Muthoot FinCorp Ltd., First Floor, New Madras Upstairs, 21201, MG Road, Near Clock Tower, Vizianagaram, Andhra Pradesh - 535002. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, ప్యాన్ కార్డుని చూపించాలి. వేలంపాట పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి. **ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్**

చదువులు పూర్తి అయిన తర్వాత పరిశ్రమలు పెట్టాలన్నా, వ్యాపారం ప్రారంభిం చాలన్నా ఇష్టపడని తల్లితండ్రులు తమ పిల్లల్ని వారించి ఎంచక్కా ఉద్యోగం చేసుకొమ్మని గతంలో సలహా ఇచ్చే వారని మనకు తెలుసు. వ్యాపారమనేది చదువు రాని వారికి మాత్రమే పరిమితమని నాటి నమ్మకం. నేడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. నేటి డిజిటల్ యువత స్వతంత్రంగా ఆలోచించడం మొదలయ్యింది. యువత ఉన్నత చదువుల తర్వాత స్వచ్ఛందంగా తమ శాస్త్ర విజ్ఞా నం, అంతర్జాతీయ స్థాయి సాంకేతిక నైపుణ్యాల పునాదులను ఆసరాగా చేసుకొని వినూత్న ఆలోచనలను జోడించే స్టార్టప్‌లను ప్రారంభించి వ్యాపార వేత్తలుగా స్థిర పడడానికి ఉత్సాహం చూపుతున్నారు. వినూత్న ఆలోచనలు కలిగిన యువతకు పెట్టుబడులు పెట్టడానికి కొన్ని సంస్థలు కూడా చొరవ చూపడంతో ఔత్సాహికులకు మంచి ఊతం లభిస్తున్నది.

నేటి యువత సృజన, విలక్షణ ఆలోచనలను జోడించి ఔత్సాహిక వ్యాపారవేత్తలు గా మారి, మరి కొందరు యువతకు ఉద్యోగ ఉపాధులు కల్పించడానికి ఉత్సా హపడుతున్నట్లు తాజా సర్వే వివరాలు స్పష్టం చేస్తున్నాయి. ఇది ఒక ఆహ్వానిం చదగిన పరిణామం. తాజాగా ఐఐటి మండీకి చెందిన స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విడుదల చేసిన “గెస్ (గ్లోబల్ యూనివర్సిటీ

## వ్యాపారాలే ముద్దంటున్న యువ భారతం !

ఎంటర్‌ప్రూనరియల్ స్పిరిట్ స్టూడెంట్స్) ఇండియా 2023 రిపోర్ట్” సర్వే వివరాల ప్రకారం విశ్వవ్యాప్తంగా 38 శాతం విద్యార్థినీద్యార్థలు స్వంత వ్యాపారాలకు మొగ్గు చూపడం, 33 శాతం వరకు అంకుర దశలో ఉండడం గమనించారు. ప్రపంచవ్యాప్త విద్యార్థులు 25.7 శాతం వరకు ఔత్సాహిక వ్యాపారాలకు మొగ్గు చూపగా, భారతీయ విద్యార్థుల్లో మాత్రం 32.5 శాతం మంది ఔత్సాహిక వ్యాపారాల వైపు పావులు కదుపుతున్నారనే వార్త హర్షదాయకంగా ఉన్నది. గెస్ చేసిన తాజా అధ్యయనం లో 57 దేశాలకు చెందిన యువత పరిస్థితులు, ఆలోచనలు, ఆచరణల ఆధారంగా నివేదిక రూపొందించారు. దేశవ్యాప్తంగా విస్త రించి ఉన్న వందలకు పైగా ఉన్నత విద్యా సంస్థలకు చెందిన 13,896 మంది భారతీయ యువత అభిప్రాయాలను తీసుకొని నివేదిక రూపొందించారు. ఈ సర్వే వివరాల ఆధారంగా గ్రాడ్యుయేషన్ తర్వాత 14శాతం స్టూడెంట్స్ స్వంత వ్యాపారాల వైపు అడుగులు వేస్తున్నారని సర్వే వివరాలు వెల్లడిస్తున్నాయి. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉద్యోగాలు పొందిన తర్వాత ఐదేళ్లకు 31.4 శాతం (ప్రపంచ సగటు 30 శాతం) భారత యువత వ్యాపారాల వైపు దృష్టి సారిస్తు న్న ట్లు తేలింది. గ్రాడ్యుయేషన్ పూర్తి అయిన వెంటనే 69.7 శాతం యువత ఉద్యో గా ల్లో చేరడం, ఐదేళ్ల తర్వాత ఈ సంఖ్య 52.2 శాతానికి తగ్గడం గమనించారు. ఔత్సాహిక వ్యాపార వేత్తల్లో 4.8 శాతం మంది లాభాల బాటలో నడుస్తున్నట్లు గమనించారు. ప్రపంచదేశాలతో పోల్చితే అత్యధికంగా భారతీయ యూనివర్సి టీలు వారి స్టూడెంట్లను ఔత్సాహిక వ్యాపారాల వైపు ప్రోత్సహిస్తున్నట్లు తేటతెల్లం కావడం సంతోషదాయకం. ఇలాంటి నవ్య ఆలోచనలు చేసే దారిలో నేటి విద్యావంతులైన యువతను ప్రోత్సహించడం ప్రభుత్వాలు, విద్యా సంస్థలు, పౌర సమాజ బాధ్యతగా భావించాలి.

# మేధావి వర్గం చైతన్యం ఇదేనా?

గ్రాడ్యుయేట్ మండలి ఎన్నికల ఓటర్ నమోదులో విద్యావంతులు, మేధావి వర్గం యొక్క ఓటు నమోదు ప్రక్రియ శాతం చాలా తక్కువగా ఉంటుంది. సాధారణ ఎన్నికలకు భిన్నంగా ఉండే ఓటు నమోదు ప్రక్రియలో విద్యావంతులు ఓటు నమోదులో అలసత్వం చూపిస్తున్నారు. అటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ఓటు హక్కు నమోదు చేయకుండా ఉండే ఉపాధ్యాయులు శాతం కూడా ఎక్కువగా ఉ ంటుంది.. సెకండరీ స్థాయి పాఠశాలల్లో బోధించే ఉపాధ్యాయులకు అవకాశం ఉంది గనుక ఈ విషయంలో ప్రభుత్వ యాజమాన్యాల ఉపాధ్యాయుల కంటే, ప్రైవేట్ పాఠశాలలో సెకండరీ స్థాయి బోధన చేసే ఉపాధ్యాయుల ఓటు నమోదు అధికంగా ఉండే అవకాశం ఉంది. ఓటు అనేది ప్రజాస్వామ్యంలో వజ్రాయుధం లాంటిది. ఓటు హక్కుని ఆన్లైన్ లో లేదా మాన్యువల్ గా గాని నమోదు చేసి ఓటర్ గా గుర్తింపు పొంది , పోలింగ్ బూత్ రోజు ఓటు వినియోగించుకునే రోజే “ప్రజాస్వామ్యం” నిలబడుతుంది. మేధావి వర్గం ఈ విషయంలో అలసత్వం చూపించడం మంచి పరిణామం కాదు. ఎలక్షన్ కమిషన్ కూడా సులభంగా ఆన్లైన్లో ఓటరు నమోదు కోసం అవకాశం కల్పించింది. ఈ అవకాశం నిర్ణీత సమయంలో సద్వినియోగం చేసుకొని ప్రజాస్వామ్య పండగలో అందరూ భాగస్వాములుగా ఉండవలసిన అవసరం ఉంది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎలిమెంటరీ స్థాయి పాఠశాలలో బోధించే ఉపాధ్యాయులకు కూడా ఓటు హక్కు నిచ్చే అవసరమైన చట్ట సవరణలు చేసి సెకండరీ గ్రేడ్ టీచర్లకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు ఇవ్వాలని కోరుతున్నారు. ఎస్జీటీలకు ఓటు హక్కు అవకాశం ఇచ్చే అంశంపై మెజార్టీ ఉపాధ్యాయ వర్గాలు దృష్టి పెట్టాలి. దేశవ్యాప్తంగా ఉ న్న సంఘాల ద్వారా, పార్లమెంట్ సభ్యుల దృష్టికి ఈ అంశాన్ని తీసుకువెళ్లి పార్లమెంట్లో చట్టం చేసే విధంగా కృషి చేయవలసిన అవసరం ఉంది.మరోవైపు ఈ ఎమ్మెల్సీ ఎన్నికలలో పేపర్ విధానంలో ‘ప్రాధాన్యత ఓటు “ లో చెల్లని ఓట్లు అధికంగా ఉండడం కూడా గణాంకాలు చెబుతున్నాయి. సాధారణ ఎన్నికల్లో కూడా పోస్టల్ బ్యాలెట్ లో ఎక్కువగా చెల్లని ఓట్లు ఉంటున్నాయి. ముందస్తుగా ఈ దఫా అయిన పేపర్ బ్యాలెట్, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల ప్రక్రియను సరళతరం చేసే విషయంపై ఎన్నికల కమిషన్ దృష్టి పెట్టాలి. అవసరమైన సవరణల ద్వారా పోస్టల్ బ్యాలెట్ విధానం సులభంగా మార్చవలసిన అవసరం కూడా ఉంది.

**బి. సురేష్, 8790897345**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :

suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# ప్రభుత్వానికి గుదిబండగా మారిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి

- 10 నెలల కాలంగా 60 వేల కోట్ల రూపాయల వడ్డీ చెల్లింపులు
- ప్రస్తుతం నెలకు కేవలం 18 వేలకోట్ల ఆదాయానికి పరిమితం
- రాను రానూ పెరుగుతున్న ప్రభుత్వ ఖర్చులు
- ఆర్థిక క్రమ శిక్షణ పూర్తి స్థాయిలో పాటించాల్సిన అవసరం
- తద్వారా ఏటా 25 వేల కోట్లను మిగిల్చే అవకాశం

గుర్రం రాంమోహన్ రెడ్డి
7981018644




ఆర్థిక ఇక్కట్లల్లో తెలంగాణ ప్రభుత్వం కొట్టు మిట్టాడుతుంది. అంత అంత మాత్రమే ఆదాయం వస్తుండటంతో ఆర్థిక పరిస్థితి గుది బండగా మారింది. ఆర్థిక క్రమ శిక్షణ పాటిస్తూ, నిర్వాహణ భారా న్ని, ఖర్చులను తగ్గించుకొని రూపాయి రూపాయి వడిసి పట్టుకొని ప్రభుత్వాన్ని నడిపిస్తున్నప్పటికి ఆర్థిక పరిస్థితి మాత్రం మెరుగుపడే పరిస్థితి కనిపించడం లేదు. నెల నెలకు కనీసంగా 25 వేల కోట్ల రూపాయాల ఆదాయం వస్తే ప్రభుత్వాన్ని విజయవంతం గా నడిపించే అవకాశం ఉంది. ప్రస్తుతం నెల నెల సమా కూరుతున్న ఆదాయానికి ఖర్చుకు వ్యత్యాసం కనిపిస్తోంది. ఆదాయం కోసం ప్రభుత్వం ఎన్ని మార్గాలను అన్వేషించినప్పటికి ఫలితాలు కనిపించని పరిస్థితి నెలకొంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రస్తుతం నెల నెల 18 వేల కోట్ల రూపాయాలు ఆదాయం సమాకూరుతుంది. ఆదా యం మాట ఎలా వున్న ఖర్చులు, జీత భత్యాలు, సంక్షేమ పథకాల కోసం వచ్చిన ఆదాయాల ఖర్చు అవుతుంది. ఆర్థిక క్రమ శిక్షణ పాటించినప్పటికి ఎప్పటికి ఖజానా కాలికుండలా కనిపిస్తుంది. గత ప్రభుత్వం చేసిన అప్పుల వల్ల ప్రస్తుతం ఆర్థికంగా చితికిపోయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. ప్రస్తుతం ప్రభుత్వానికి నెలకు వివిధ రకాల రూపేణ 18 వేల కోట్ల రూపాయలు ఆదాయం సమకూరు తుంది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం 3.50 లక్షల మంది ఉద్యోగులకు 2.50 లక్షల మంది పైగా పెన్షర్లకు నెలకు 6 వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. గత ప్రభుత్వం చేసిన అప్పులకు నెలకు 6 వేల కోట్లు అప్పులకు వడ్డీ చెల్లిస్తుండగా, మరో 3 వేల కోట్లు సంక్షేమ పథకాల అమలు కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తుంది, మరో 3 వేల కోట్లు ప్రభుత్వ నిర్వహణ, పలు నిర్మాణ పనులకు బిల్లు చెల్లించడం, కొత్తగా రోడ్లు సాగు, తాగు నీరు పథకాలకు ఖర్చు చేయడంతో ఖజాన పెట్టే ఖాలి అవుతుంది. ఆదాయం మిగులు మాట ఏమోకాని వచ్చిన ఆదాయం కంటే ప్రభుత్వంపై అధనంగా ఆర్థిక భారం పడుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దాదాపు 10 నెలల కాలంలో వివిధ బ్యాంకులో వివిధ ఆర్థిక సంస్థల నుంచి దాదాపు 49 వేల కోట్ల రూపాయాలు రుణాలు తీసుకొని ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పు ల వడ్డి క్రింద పది నెలల కాలంలో 60 వేల కోట్ల రూపాయాలు తెలంగాణ ప్రభుత్వం వడ్డి క్రింది చెల్లించింది. గత ప్రభుత్వం రమా రమి రూపాయలు 7 లక్షల కోట్లు అప్పు చేయగా రోజుకు రూపా యలు 200 కోట్లు వడ్డి రూపేణ చెల్లిస్తే నెలకు అక్షరాల 6 వేల కోట్ల చెల్లించాల్సి వుంటుంది. రాష్ట్ర ప్రభుత్వంకు నాలుగు శాఖల నుంచి మాత్రమే ఆదాయం సమకూరుతుంది. మిగత శాఖల నుంచి పెద్దగా ఆదాయం సమకూరే పరిస్థితి లేదని చెప్పాలి. అబ్కారి శాఖ, రవాణ శాఖ, స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ, వాణిజ్య పన్నుల శాఖ నుంచి మాత్రమే ఆదాయం వస్తుంది. అబ్కారి శాఖకు నెలకు 3 వేల నుంచి 3500 కోట్ల వరకు ఆదాయం సమకూరుంది. వాణిజ్య పన్నుల శాఖ నుంచి అధికంగా ఆదాయం వచ్చే అవకాశం ఉన్న ప్పటికి రాజకీయ జోక్యంతో పూర్తి స్థాయి పన్నులు వసూలు కావడం లేదు. ప్రభుత్వం నాలుగు శాఖలపై ఆదారపడి వచ్చే ఆదాయంతో ఖర్చు చేస్తున్నప్పటికి, రుణాలు తీసుకోవడం అనివార్యమైంది. అన్ని రకాలుగా అన్వేషణ చేస్తున్న ఆదాయ మార్గాలు కన్పించడంలేదు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక సహకారం అంత అంత మాత్రమే అని చెప్పాలి. బి.,జె.పి. పాలిత రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ఆర్థిక సహకారం అందిస్తూ, బి.జె.పి. యేతర ప్రభుత్వాలకు ఆర్థిక సహకారం పూర్తి స్థాయిలో అందించడం లేదని చెప్పాలి. కేంద్రానికి మద్దతు ఇస్తున్న ప్రాంతీయ, జాతీయ పార్టీల ప్రభుత్వాలకు కేంద్రం ఆర్థిక సహకారం అందిస్తుంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రభుత్వానికి 7500 కోట్ల రూపాయలు ఆర్థిక సహకారం అందిం చగా తెలంగాణ ప్రభుత్వంకు 3,800 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం అందించింది. 16 సీట్ల టి.డి.పి. కేంద్ర ప్రభుత్వంకు ప్రధాన మద్దతుగా నిలవడంతో ఎ.పి.కి అధనంగా కేంద్ర ఆర్థికంగా సహకారం అందిస్తుంది. గూడ్స్ సర్వీస్ ట్యాక్, జి.యస్.టి పన్ను క్రింద రావల్సిన వాటాను కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో తెలం గాణకు చెల్లంచక పోవడం వల్ల సంకటంగా మారింది. గత ప్రభు త్వం ప్రభుత్వ భూములు విక్రయించి ఆదాయం సమాకూర్చుకుంది. తెలంగాణ ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేసేందుకు సుముఖంగా లేనట్టె కన్పిస్తుంది. వచ్చే 18 వేల కోట్ల ఆదాయంలో 6 వేల కోట్లు జీతాలు, పెన్షన్లు, 6 వేల కోట్ల రూపాయలు వడ్డీలకు చెల్లిస్తుం డటంతో ప్రభుత్వంకు ఆర్థిక పరిస్థితుల తలనొప్పిగా మారింది. రైతులకు రైతు భరోసా క్రింద రెండు విడుతలు చెల్లించాలంటే రమా రమి 15 వేల కోట్ల రూపాయలు అవసరం అవుతాయి. విద్యార్థు లకు ఫీజు రీయంబర్స్‌మెంట్, ఉపకార వేతనాల క్రింద మరో 7 వేల 700 కోట్ల రూపాయాలు చెలిచ్లంచాల్సి వుంది. రైతు బరోసాకు 15 వేల కోట్లు, ఫీజు రీయంబర్స్‌మెంట్‌కు 7,700 కోట్లు అంటే దాదాపు 23 వేల కోట్ల రూపాయలు. ప్రస్తుతం ప్రభుత్వం అవసరం అవుతుంది. ఇప్పటికే రుణాలు తెచ్చి రైతు రుణమాఫి పథకం క్రింద 2 లక్షల రుణాలున్న రైతులకు 20 వేల కోట్ల రూపాయలు రుణమాఫి చేసింది. కొత్తగా ప్రభుత్వ ఉద్యోగులుగా చేరితున్న వారికి అధనంగా వేతనాలు ఇవాల్సి ఉంటుంది. ఖర్చులు ఎక్కువ ఆదాయం తక్కువగా వస్తుండటంతో ప్రభుత్వంకు ముందు నుయ్యి. వెనుక గొయ్యి అన్న చందంగా తయారైంది. వచ్చే ఆదాయం జీతాలకు, పెన్షన్లకు వడ్డీ చెల్లింపులకు, సంక్షేమ పథకాలకు ఖర్చు అవుతుండటంతో పెండింగ్ ప్రాజెక్టు పూర్తి చేయడం కొత్త ప్రాజెక్టుల నిర్మాణం, ఇతర సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఫీజు రీయంబర్స్‌మెంట్ మహిళలకు 2500 వంటి పథకం, సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే ప్రభుత్వంకు రుణాలు తీసుకోవడం అనివార్యమని చెప్పాలి.

# భరతమాత ఒడిన కాశ్మీరం చేరిన శుభ గడియలు !

- దేశ స్వాతంత్ర్య సంబురాలు - దేశ విభజన గాయాలు
- పాకిస్థానీ విఫల దాడులు - భారత్ ధీటైన సమాధానాలు
- ఆర్టికిల్ 370 రద్దుతో ప్రశాంత కాశ్మీరం

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037



అక్టోబర్ 26, 1947న నాటి జమ్ము-కశ్మీర్ రాచరిక రాజ్య పాల కుడైన మహారాజ హరి సింగ్ భారత ప్రభుత్వంతో “ఇనుస్ట్రుమెంట్ ఆఫ్ ఆక్సెషన్ (విలీన సాధన/ప్రవేశ పత్రం)”పై సంతకం చేయడంతో జమ్ము-కశ్మీర్ ప్రాంతం చట్టబద్దంగా భారతదేశంలో అంతర్భాగంగా విలీనం కావడం జరిగింది. 2020 నుంచి ప్రతి ఏట 26 అక్టోబర్‌న ప్రభుత్వం అధికారిక సెలవు దినం ప్రకటించింది. 77వ జె అండ్ కె విలీన దినోత్సవాన్నిల పర్వదినంగా భావిస్తూ ర్యాలీలు, బాణా సంచా పేల్చడం, జాతీయ గీతాలాపన చేయడం లాంటి వేడుకలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. కాశ్మీరీ వేర్పాటువాదులు, పాకిస్థానీ సానుభూతి పరులు ఈ రోజన విలీన దినానికి బదులుగా “బ్లాక్ డే” పాటించడం కూడా అక్కడక్కడ కొనసాగుతోంది.

భారత్‌కు స్వాతంత్ర్యం ఇస్తూనే వలస పాలకులు అఖండ భారత్‌ను మతపరమైన ప్రాకిపదికగా రెండు దేశాలుగా విభజించడం, ముస్లి మ్‌లు పాకిస్థాన్ వైపు, హిందువులు భారత్ వైపు వలసలు వెళ్లడం, అల్లర్లు/హత్యలు/దోపిడీలు లాంటి హృదయవిదారక ఘటనలు మిగిలేచిన విభజన గాయాలు నేటికీ ఇంకా మాసిపోలేదు. నాటి పరిస్థితుల్లో భారతదేశవ్యాప్తంగా 570కి పైగా ప్రిన్సిలీ స్టేట్స్ లేదా రాచరిక రాజ్యాలు ఉండగా వాటిని భారత్ లేదా పాకిస్థాన్‌లో విలీనం కావాలని సూచించారు. 15 ఆగష్టు 1947న 560కి పైగా రాచరిక పాలన ప్రాంతాలు భారత్‌లో విలీనం కావడానికి అంగీకరించగా జమ్ము-కశ్మీర్, హైదరాబాదు, జూనఘడ్ ప్రాంత రాజ్యాలు మాత్రం విలీనాన్ని వ్యతిరేకించాయి. నాటి జమ్ము-కశ్మీర్ రాజు మహారాజ హరి సింగ్ భారత్‌లో విలీనానికి ఇష్టపడక, పాకిస్థాన్‌తో సాధారణ సంబంధాలను కొనసాగిస్తూ స్వతంత్ర రాచరిక రాజ్యంగా ఉంటా మని తెలిపారు.

అక్టోబర్ 1947లో పాకిస్థానీ గిరిజన పాస్తూన్ వర్గ దళంతో పాటు పాక్ సైన్యం కూడా కాశ్మీర్‌ను ఆక్రమించుకోవాలనే నెపంతో పాకిస్థాన్ ఏకపక్షంగా దూకుడు పెంచి “ఆపరేషన్ గుల్మార్గ్” దండ యాత్ర ప్రయత్నాలు ప్రారంభించి మహారాజను లొంగదీసుకోవాలని శ్రీనగర్ వైపు దళంగా కదిలారు. ఈ దుర్మార్గపు దండయాత్రలో ఉ త్తర కశ్మీర్ బారముల్లా ప్రాంతంలో 11,000లకు పైగా సాధారణ ప్రజలు హత్యలు చేయబడ్డారు. శాంతి భద్రతలు చేయి దాటడంతో మహారాజ హరి సింగ్ భయంతో తమను కావాడాలని భారత్‌ను కోరడం, భారత్‌లో విలీనం అయితేనే కాపాడుతామని భారత ప్రభు త్వం తెలుపడం, 26 అక్టోబర్ 1947న “ఇనుస్ట్రుమెంట్ ఆఫ్ ఏక్సెష న్ లేదా విలీన/ప్రవేశ సాధన పత్రం” పత్రంపై సంతకం చేయడంతో పాకిస్థానీ దండయాత్ర దళాన్ని భారత సైన్యం నిలువరించి జమ్ము-కశ్మీర్‌ను భారత్‌లో విలీనం చేసుకుంది. ఇనుస్ట్రుమెంట్ ఆఫ్ ఏక్సెషన్ తమకు సమ్మతం కాదని, కశ్మీర్ మా భూభాగమని నాటి నుంచి నేటి వరకు పాకిస్థాన్ పోరాటాలు, యుద్ధాలు, ఉగ్రవాద దాడులు, అంత ర్జాతీయ వేదికలపై ప్రస్తావనలు చేస్తూనే ఉన్నది. ఈ విషయం 1948లో ఐరాస వేదికకు చేరగా, 01 జనవరి 1949న కాల్పుల విరమణతో పాటు వాస్తవాదీన రేఖ (ఎల్‌ఓసి) విషయంలో అంగీకా రం కుదరడం, గిల్జిట్/బలూచిస్థాన్ ప్రాంతాలు పాకిస్థాన్ వైపు, ఇతర ప్రాంతాలు భారత్ వైపు విభజించబడ్డాయి.

నాటి నుంచి నేటి వరకు 1965, 1989, 19999 (కార్గిల్ వార్) లాంటి పలు సందర్భాల్లో పాకిస్థాన్ దూకుడుగా భారత్‌పై ఒత్తిడి లేదా పోరాటాలు చేయడం, ఉగ్రమూకల్ని ఉసిగొల్పడం, వేర్పాటు వాదులకు వంత పలకడం, భారతాన్ని అస్థిరపరిచే విఫల కుతంత్రా లు చేయడం, ఓటమి చవిచూడడం కొనసాగుతూనే ఉన్నది. ఆగష్టు 05 ఆగష్టు 2019న జమ్ము-కశ్మీర్ రాష్ట్రానికే సంబంధించిన ప్రత్యేకమైన 370, 35ఏ ఆర్టికిల్స్ రద్దు కావడంతో పాటు జె అండ్ కె కేంద్రపాలిత ప్రాంతంగా లేదా యూనియన్ టెరిటరీగా రూపాం తరం చెందడం మనకు తెలుసు. ఇప్పటికైనా బలమైన భారత దేశం ప్రదర్శించే ఓపికను బలహీనతగా భావించకుండా, పాకిస్థాన్ ప్రభు త్వం, వేర్పాటువాదులు, ఉగ్రమూకలు తోకలు ముడువాలని, లేదంటే మరో చావు దెబ్బ తినడానికి సిద్ధంగా ఉండాలని పౌర సమాజం సూచిస్తున్నది. భరతమాత నుదిటి బొట్టు వలె అందమైన జె అండ్ కె ప్రాంతం శాంతియుత వాతావరణంలో ముందుకు సాగాలని కోరుకుందాం, జమ్ము-కశ్మీర్‌కు విలీన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేద్దాం.

# డిల్లీలో గాలి నాణ్యత మెరుపడేదెప్పుడు?

జనక మోహన రావు దుంగ
8247045230



దేశ రాజధాని ఢిల్లీలో రోజు రోజుకి గాలి నాణ్యత క్షీణిస్తుంది. గాలి నాణ్యత వాతావరణ అంచనా పరిశోధన వ్యవస్థ (సిస్టమ్ ఆఫ్ ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్కాస్టింగ్ అండ్ రీసెర్చ్-సఫార్) రియల్ టైమ్ డేటా ప్రకారం గాలి నాణ్యత సూచిక (ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ - ఏక్యూఐ) 21 అక్టోబర్ ఉదయం 8 గంటలకు 317 వద్ద ఉంది. గాలి నాణ్యత చాలా పేలవమైన స్థితిలో ఉందని దీనర్థం. ఊపిరి తిత్తులను అడ్డుకుని అనేక వ్యాధులకు కారణమయ్యే సూక్ష్మ ధూళి కణాలు పర్టిక్యులేట్ మేటర్ (పీఎం) 2.5 స్థాయి 306గా ఉంది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా రాబోయే రోజుల్లో ఢిల్లీ రోజువారీ సగటు ఏక్యూఐ చాలా పేలవమైన స్థితిలో ఉంటుందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) అంచనా వేసింది. ఎక్యూఐ అనేది ఒక ప్రాంతంలో గాలి నాణ్యతను తెలియజేసే సూచిక. ఇది ఆ ప్రాంతంలో ఉండే గాలి ఎంత కలుషితమై ఉందనే విలువను తెలియజేస్తుంది. గాలి కాలుష్యం మన ఆరోగ్యంపై ఎంత మేర ప్రభావం చూపుతాయో ఈ సూచికల విలువుల బట్టి తెలుసుకోవచ్చు. గాలిలో ఉన్న ఎనిమిది ప్రధాన కాలుష్య కారకాల ఉద్గారాలను కొలవడం ద్వారా గాలి నాణ్యత సూచికను పొందవచ్చు. వీటి రీడిం గ్‌లు ప్రతి గంటకు గుర్తించబడతాయి. ప్రతిదేశం వాయు నాణ్యతా ప్రమాణాల ఆధారంగా వాయునాణ్యత సూచికలను కలిగి ఉ ంటుంది. పర్టిక్యులేట్ మేటర్ (పియం) అనేది గణనీయమైన కాలుష్య కారకం. గాలిలో పియం 2.5, పియం 10 లను కొలవడం ద్వారా గాలి నాణ్యతను తెలుసుకోవచ్చు. ఇది క్యూబిక్ మీటరుకు ఉండే కణాల సాంద్రతను తెలియజేస్తుంది. 2.5 మైక్రోన్లు లేదా అంతకంటే తక్కువ వ్యాసం కలిగిన కణాల సాంద్రతను పియం 2.5 అని, 10 లేదా అంతకంటే తక్కువ వ్యాసం కలిగిన కణాల సాంద్రతను పియం 10 అని అంటారు. ఈ కణాలు ఓజోన్, కార్బన్ మోనాక్సైడ్, నైట్రో జన్ డయాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్, లెడ్, అమ్మోనియా ఉద్గారాల నుండి వెలువడి గాలిలో కలుస్తాయి. ఇవి గాలిలో ఘనకణాలు, ద్రవబిందువుల మిశ్రమం రూపంలో ఉంటాయి. ధూళి, పొగ, మసి వంటి కొన్ని కణాలు మన కళ్ళకు కనిపిస్తాయి. మరికొన్ని ఎలక్ట్రాన్ మైక్రోస్కోప్ ద్వారా మాత్రమే కనిపిస్తాయి. 2021లో చట్టబద్ధమైన సంస్థగా స్థాపించబడిన వాయు నాణ్యత నిర్వహణ కమీషన్ (సిఏక్యూ ఎం) నేషనల్ క్యాపిటల్ రీజియన్ (ఎన్సిఆర్) పరిసర ప్రాంతాలలో వాయు నాణ్యత నిర్వహణను పర్యవేక్షిస్తుంది. ఇది ఏక్యూఐ పరిమితుల ఆధారంగా నాలుగు దశలను కలిగి ఉంది. “పేలవమైన” గాలికి స్టేజ్ 1 (201-300), “చాలా పేలవమైన” (301-400) స్టేజ్ 2, “తీవ్రమైన” కోసం స్టేజ్ 3 (401-450), “అతి తీవ్ర మైనవి”(450 కంటే ఎక్కువ) స్టేజ్ 4 గా వర్గీకరించడం జరిగింది. వాయునాణ్యత నిర్వహణా కమీషన్ అక్టోబర్ 22 ఉదయం 8 గంటల నుండి జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్సిఆర్) అంతటా అక్టోబర్ 14 నుండి ఉన్న గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (జిఆర్‌ఎపి) మొదటి దశ కార్యాచరణ ప్రణాళికతోపాటుగా పదకొండు అంశాలతో జిఆర్‌ఎపి రెండవ దశను కఠినంగా అమలుచేయాలని సూచించింది. దీనిలో భాగంగా జాతీయ రాజధాని ప్రాంతంలో బొగ్గు, కట్టెలు, డీజిల్ జనరేటర్ సెట్ల వాడకంపై ఆంక్షలు విధించారు. నిర్దేశిత రోడ్లపై రోజూ యాంత్రికంగా ఊడ్చడం, నీరు చల్లడం, నిర్మాణ, కూల్చివేత స్థలాల్లో దుమ్ము నియంత్రణ చర్యలు అమలు చేయాలి. ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి, కీలక పాయింట్ల వద్ద ట్రాఫిక్ సిబ్బందిని నియమించి, ప్రైవేట్ వాహనాల వినియోగాన్ని తగ్గించేందుకు పార్కిం గ్ ఫీజులను పెంచనున్నారు. అదనపు బస్సు, మెట్రో సర్వీసులను కూడా ఏర్పాటు చేయనున్నారు. ప్రజలు ప్రజా రవాణాను ఉపయో గించాలని, వ్యక్తిగత వాహనాల వాడకాన్ని తగ్గించాలని, వాహన ఎయిర్ ఫిల్టర్లను క్రమం తప్పకుండా మార్చాలని, దుమ్మును ఉత్పత్తి చేసే నిర్మాణ కార్యకలాపాలను అక్టోబర్ నుంచి జనవరి వరకు పరిమితం చేయాలని అధికారులు సూచించారు. ట్రాఫిక్ రద్దీ పాయింట్ల వద్ద తగినంత సిబ్బందిని మోహరిస్తారు. మెట్రో సేవల ఫ్రీక్వెన్సీనిపెంచారు. ఢిల్లీ ఎన్సిఆర్ అంతటా ఘన వ్యర్థాలు బయో మాస్సు బహిరంగంగా కాల్చడం పూర్తిగా నిషేధించబడింది. 97 ట్రాఫిక్ రద్దీ ప్రాంతాల్లో అదనంగా 1,800 మంది ట్రాఫిక్ సిబ్బందిని నియమించనున్నారు. కాలుష్య హాట్ స్పాట్లలో వాటర్ స్ప్రేయింగ్ పెంచడానికి ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ మరో 6,200 మంది కార్మి కులను నియమించింది. హర్యానా, యూపీ, రాజస్థాన్ రాష్ట్రాల నుం చి ఢిల్లీలోకి డీజిల్ బస్సుల ప్రవేశాన్ని నిలిపివేయడమో లేదా పరి మితం చేయడమో చేయనున్నారు. వాటి నుండి వచ్చే ఉద్గారాలను నియంత్రించడానికి కఠిన నిబంధనలు అమలు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నారు.

ఢిల్లీ పొరుగు రాష్ట్రాలైన పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ లలో పం ట వ్యర్థాలను కాల్చడం కాలుష్యానికి ప్రధానకారణం. పంట దహ నానికి పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవడంలో హర్యానా, పం జాబ్ విఫలమయ్యాయని అక్టోబర్16న సుప్రీంకోర్టు విమర్శించింది. ఇంకా గాలి వేగం తక్కువగా ఉండటం, పండుగల సమయంలో టపాసులు పేల్చడం వంటి వివిధ కారణాల వల్ల గాలి ముఖ్యంగా విషపూరితంగా మారుతుంది. పవర్ ప్లాంట్లు, పరిశ్రమలు, ఆటోమొ బైల్స్ మొదలైన వాటి ద్వారా విడుదలయ్యే కాలుష్య కారకాలు గాలిలో సంక్లిష్ట రసాయన ప్రతిచర్యల ద్వారా ప్రమాదకర రేణువులు ఉత్పత్తి అవుతున్నాయి. ఇంధన చెక్క ముక్కలు, ఎండుగడ్డి, ఆకులు, పశు వుల పేడ యొక్క తడి మిశ్రమం నుండి తయారు చేయబడే వంట ఇంధనాలు, గోధుమలను నాటడానికి భూమిని త్వరగా సిద్ధం చేయ డానికి పంట కోత తర్వాత అవశేషాలను కాల్చడం, బయో మాస్ బర్నింగ్, చుల్హాస్ వాడకం, టైర్ పైరోలిసిస్ ప్లాంట్లు, ఇంధన కల్తీ, ట్రాఫిక్ రద్దీ వంటి వాటివలన వెలువడే కాలుష్య కారకాలు గాలి నాణ్యతను దెబ్బతీస్తున్నాయి. ఐదేళ్లలోపు పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులు, రోగనిరోధక తక్కువగా ఉన్నవారు ఎక్కువగా ప్రభావిత మవుతారు. ఇంకా ఆటో డ్రైవర్లు, రిక్షా పుల్లర్లు,ట్రాఫిక్ పోలీసులు వంటి వారికి ప్రమాదం. అలాగే వీధి వ్యాపారులపై ప్రభావం చూపుతుంది. ఒకవేళ పాఠశా లలకు సెలవులు ప్రకటిస్తే విద్యార్థులు చాలా నష్టపోతారు. ఆరుబయట వెళ్ళడం మానుకోవాలి. ఎన్ 95 మాస్కులు వాడాలి. ఎయిర్ ప్యూరిఫైయర్లను ఉపయోగిం చాలి. కారు కిటికీలను తెరవ కూడదు. పరిశుభ్రమైన ఇంధనాలను వాడాలి. వంటకు బొగ్గు, కలపను ఉపయోగించకూడదు.

**పరిష్కారాలు :**

వ్యక్తిగత వాహనాల వినియోగం తగ్గించుకోవాలి. ప్లాస్టిక్, సింథటిక్ వస్తువులను నిషేధించాలి. విరివిగా చెట్లు నాటాలి. కాగితాల నుండి డిజిటల్కి మారాలి. పర్టిక్యులేట్ మాటర్ ఎక్కువగా ఉండే ఎయిర్ ఫ్రెష్నర్లు, డియోడరెంట్లు వాడకం తగ్గించాలి. గ్యాసోలిన్ యంత్రం వాడకాన్ని పరిమితం చేయాలి. క్రమం తప్పకుండా ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థలను తనిఖీ చేయించుకోవాలి. ఎనర్జీ స్టార్ సర్టిఫికేట్ పొందిన ఎలక్ట్రానిక్ ఉపకరణాలను ఎంచుకోవాలి. కాలుష్య కారకాల ఉత్పత్తులను తగ్గించుకోవాలి.

# భారత్‌కు శాశ్వత సభ్యత్వం ఇవ్వాల్సిందే

మాస్కో: ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్కు శాశ్వత సభ్యత్వం కల్పించాల్సిన అవసరం ఉందని భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. మరింత సమానమైన ప్రపంచ క్రమాన్ని సృష్టించేందుకు అంతర్జాతీయ అత్యున్నత సంస్థల్లో సంస్కరణలు తక్షణ అవసరమని ఉద్ఘాటించారు. రష్యాలోని కజన్లో జరుగుతోన్న 16వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు ముగింపు రోజున ప్రసంగించిన ఆయన.. ప్రపంచ క్రమం రూపాంతరం చెందుతున్న తీరుకు బ్రిక్స్ ఓ ఉదాహరణ అన్నారు. "ప్రపంచక్రమం ఎంత తీవ్రంగా రూపాంతరం చెందుతుందో బ్రిక్స్ తెలియజేస్తుంది. ఇదే సమయంలో గతంలోని అనేక అసమానతలు కూడా కొనసాగుతున్నాయి. వాస్తవానికి, కొత్త రూపాలను, గుణాలను ఆయా దేశాలు స్వీకరించాయి. అభివృద్ధి వనరులు, ఆధునిక సాంకేతికతలను అందిపుచ్చుకోవడాన్ని మనం చూడవచ్చు. ప్రపంచీకరణ ప్రయోజనాలు అసమానంగా ఉన్న విషయాన్ని గుర్తించాలి" అని ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. కొవిడ్ మహమ్మారి, అనేక సంక్షోభాలు గ్లోబల్ సౌత్పై మరింత భారం మోపాయన్న ఆయన.. ఆరోగ్యం, ఆహారం, ఇంధన భద్రతకు సంబంధించిన ఆందోళనలు తీవ్రంగా ఉన్నాయన్నారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను గుర్తించడంలో ప్రపంచం గణనీయంగా వెనకబడిపోయే ప్రమాదం ఉందని ఎస్ జైశంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. సమానమైన ప్రపంచ క్రమాన్ని సృష్టించడం కోసం తీసుకోవాల్సిన చర్యలను సూచించిన ఆయన.. అత్యున్నత సంస్థల యంత్రాంగాలను సంస్కరించాలన్నారు. ప్రత్యేకంగా ఐరాస భద్రతా మండలిలోని శాశ్వత, తాత్కాలిక విభాగాల్లో తక్షణ సంస్కరణలు అవసరమని బ్రిక్స్ వేదికగా ఉద్ఘాటించారు.

జీ 20 ప్రెసిడెన్సీ సమయంలో భారత్ ఓ ప్రయత్నాన్ని ప్రారంభించిందని, బ్రెజిల్ దానిని ముందుకు తీసుకెళ్లినందుకు ఎంతో సంతోషిస్తున్నట్టు తెలిపారు.



# ఏపీ, బిహార్‌లకు కేంద్రం వరాలు

**● అమరావతి రైల్వే అనుసంధాన ప్రాజక్టుకు కేంద్ర కేబినెట్ ఆమోదం ● కొత్త రైల్వే లైన్ తో దక్షిణ భారతదేశాన్ని మధ్య, ఉత్తరాదితో అనుసంధానం ● అమరావతి నుంచి హైదరాబాద్, చెన్నై, కోల్కతా మధ్య రవాణా సులభతరం ● బిహార్ కు మరో రైల్వే లైన్ మంజూరు ● కొత్త రైల్వే లైన్ లతోపాటు 25 లక్షల చెట్లు నాటే కార్యక్రమం**



న్యూఢిల్లీ:ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి మరో గుడ్న్యూస్ చెప్పింది. అమరావతి రైల్వే అనుసంధాన ప్రాజక్టుకు కేంద్ర కేబినెట్ పచ్చజెండా ఊపింది. మొత్తం రూ.2,245కోట్ల వ్యయంతో 57కిలోమీటర్ల మేర రాజధాని అమరావతి కొత్త రైల్వేలైన్ను నిర్మించనున్నారు. అమరావతి నుంచి హైదరాబాద్, చెన్నై, కోల్కతాకు నేరుగా అనుసంధానం చేస్తూ నిర్మించనున్నారు. ఈ లైన్ ద్వారా దక్షిణ భారతదేశాన్ని మధ్య, ఉత్తరాదితో అనుసంధానం చేయడం మరింత సులువు అవుతుంది. అమరలింగేశ్వర స్వామి, అమరావతి స్థూపం, ధ్యానబుద్ధ, ఉండవల్లి గుహలకు వెళ్లే వారికి ఈ కొత్త రైల్వే లైన్ సులువైన మార్గంగా నిలుస్తుంది. మరోవైపు మచిలీపట్నం, కృష్ణపట్నం, కాకినాడ పోర్టులకు కూడా అనుసంధానిస్తూ నిర్మాణం చేపట్టనుండడంతో బహుళ ప్రయోజనాలు ఉంటాయి. ఈ లైన్ నిర్మాణం ద్వారా 19 లక్షల పనిదినాల ఉపాధి కల్పన జరుగుతుందని అంచనాగా ఉంది. ఈ లైన్ నిర్మాణంతో పాటు ఏకంగా 25 లక్షల చెట్లు నాటి కాలుష్య నివారణకు కూడా కేంద్రం చర్యలు చేపట్టనుంది.

**తెలంగాణలో ఖమ్మం జిల్లాను కలుపుతూ..:**కొత్తగా నిర్మించనున్న రైల్వే లైన్ ఎర్రుపాలెం నుంచి అమరావతి మీదుగా నంబూరు వరకు ఉంటుంది. కృష్ణా నదిపై 3.2 కిలోమీటర్ల పొడవైన బ్రిడ్జిని నిర్మించనున్నారు. తెలంగాణలో ఖమం జిల్లా, ఏపీలో ఎన్టీఆర్ విజయవాడ, గుంటూరు జిల్లాలను కలుపుతూ ఈ కొత్త రైల్వే లైన్ నిర్మాణం జరగుతుంది.

**బిహార్ కూడా తీపి కబురు:** ఏపీతో పాటు బిహార్ రాష్ట్రానికి కూడా కేంద్ర కేబినెట్ కీలక రైల్వే ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి, బీహార్కు రెండు కీలక రైల్వే ప్రాజెక్టులు కేటాయిస్తూ కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ ప్రకటించారు. కేంద్ర కేబినెట్ నిర్ణయాలను గురువారం ఆయన వెల్లడించారు. మొత్తం రూ.6,789 కోట్ల వ్యయంతో ఈ రైల్వే మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఆమోదం తెలిపామని చెప్పారు.ఏపీ రాజధాని అమరావతి అనుసంధానానికి 57 కిలోమీటర్లు మేర, బిహార్లో 256 కిలోమీటర్ల మేర రెండు కీలక ప్రాజెక్టులకు ఆమోదం తెలిపామని అన్నారు. ప్రతిపాదన కొత్త రైల్వే లైన్ అమరావతికి ప్రత్యక్ష కనెక్టివిటీని ఏర్పరుస్తుందని చెప్పారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు నెలకొల్పడానికి, ప్రజల రవాణాకు మెరుగైన వ్యవస్థగా ఉపయోగపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. బహుళ-ట్రాకింగ్ ప్రతిపాదన కార్యకలాపాలను సులభతరం చేయడమే కాకుండా రద్దీని తగ్గిస్తుందని అన్నారు.

## జమ్మూ కశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హెూదా ?

**● కేంద్రం సానుకూల సంకేతాలు ● ప్రధాని మోడీ, అమిత్ షాలతో సీఎం ఒమర్ అబ్దుల్లా చర్చలు ● కేంద్రంతో సఖ్యతగానే ఉంటామన్న ఒమర్ అబ్దుల్లా ● రాష్ట్ర హెూదా పునరుద్ధరణకు కేంద్రం పూర్తి మద్దతునిస్తుందని ఒమర్ అబ్దుల్లా ఆశాభావం**



ఢిల్లీ: జమ్మూకాశ్మీర్కు తిరిగి రాష్ట్ర హెూదా దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ మేరకు కేంద్రం గ్రీన్సిగ్నల్ ఇచ్చినట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి దిల్లీలో పర్యటిస్తోన్న నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా గురువారం ప్రధాని మోదీ తో భేటీ అయ్యారు. జమ్మూ కశ్మీర్కు రాష్ట్ర హెూదాను పునరుద్ధరించాలని కేంద్రాన్ని కోరుతూ ఇటీవల ఒమర్ మంత్రివర్గం తీర్మానం చేసిన సంగతి తెలిసిందే. దానికి లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆమోదం కూడా తెలిపారు. తాజాగా భేటీలో ఆ తీర్మానాన్ని ప్రధానికి అందించనున్నట్లు తెలుస్తోంది. ప్రధానిని కలుసుకోవడానికి ముందు కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో ఒమర్ భేటీ అయిన సంగతి తెలిసిందే.ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా.కేబినెట్ తీర్మానించిన తీర్మాన పత్రాన్ని అమిత్ షాకు అందించారు. ఇటీవలే జమ్మూకాశ్మీర్కు రాష్ట్ర హెూదా పునరుద్ధరించాలని కోరుతూ రాష్ట్ర కేబినెట్ తీర్మానం చేసింది. దీన్ని లెఫ్టినెంట్ గవర్నర్ కూడా ఆమోదించారు. ఒమర్ అబ్దుల్లా అందించిన తీర్మాన పత్రంపై అమిత్ షా సానుకూల సంకేతాలు ఇచ్చినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. త్వరలోనే దీనిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంగా మారిన తర్వాత తొలిసారి ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్సీ-కాంగ్రెస్ కూటమి విజయం సాధించింది.

## చర్చల గొప్పదనం ప్రపంచానికి చాటి చెప్పాం

**● చైనాతో గస్తీ ఒప్పందం చర్చల పై స్పందించిన రాజ్ నాథ్ ● సరిహద్దుల్లో నాలుగేళ్ల ఉద్రిక్తతకు ముగింపు ● కీలక ప్రాంతాల్లో పెట్రోలింగ్, పశువుల మేత విషయాల్లో ఏకాభిప్రాయం కుదిరింది ● ఇరుదేశాల సైనికులు పెట్రోలింగ్ పాయింట్లకు స్వేచ్ఛగా వెళ్లొచ్చు: రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్**



ఢిల్లీ: వాస్తవాధీన రేఖ వెంబడి గత నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ భారత్- చైనాల మధ్య ఇటీవల కీలక గస్తీ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఈ ఒప్పందంపై కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ స్పందించారు. ఈ సందర్భంగా చర్చలకు ఉండే శక్తి ప్రాముఖ్యతను వివరించారు. "పరస్పర భద్రత సూత్రం ఆధారంగా ఇరుదేశాల మధ్య సరిహద్దు పరిస్థితులను పునరుద్ధరించేందుకు ఇరుదేశాల మధ్య ఒప్పందం కుదిరింది. పెట్రోలింగ్, కీలక ప్రాంతాల్లో వ్యవహరించాల్సిన తీరుపై ఒప్పందంలో స్పష్టంగా ఉంది. కీలక ప్రాంతాల్లో పెట్రోలింగ్, పశువుల మేత విషయాల్లో ఏకాభిప్రాయం కుదిరింది. ఈ భేటీ ద్వారా సమస్య పరిష్కారాలకు అవకాశం దొరికింది. చర్చలు ఫలించాయి. చర్చలకు ఉండే శక్తి ఇదే" అని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీతో పాటు చైనా అధ్యక్షుడు జిన్పింగ్లు ఈ ఒప్పందానికి ఆమోదం తెలిపారు. కాగా.. ఎల్ఏసీ వెంబడి గస్తీ పునఃప్రారంభంపై భారత్- చైనా కీలక ఒప్పందం కుదుర్చుకున్నాయి. దీని ప్రకారం.. 2020 నాటి యథాస్థితి ఎల్ఏసీ వెంబడి ఇక కొనసాగనుంది. ఇరు దేశాల సైనికులు 2020లో గస్తీ నిర్వహించిన పెట్రోలింగ్ పాయింట్లకు ఇక స్వేచ్ఛగా వెళ్లొచ్చు. ఈ ఒప్పందాన్ని ఇరుదేశాధినేతలు ఆమోదించారు.

## యుద్ధంతో రష్యా బలహీనపడింది

### అందుకే కిమ్ మద్దతు కోరినట్లుంది



వాషింగ్టన్: ఒకవేళ ఉత్తర కొరియా సైనికులు ఉక్రెయిన్ యుద్ధంలోకి చొరబడితే.. కచ్చితంగా వాళ్లు కూడా లక్ష్యాలుగా మారతారని అమెరికా హెచ్చరించింది. ఈ విషయాన్ని వైట్హౌస్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ ప్రతినిధి జాన్కిర్బీ వెల్లడించారు. అసలు కిమ్ సైన్యం మద్దతు తీసుకోవడం క్రెమ్లిన్ బలహీనతను తెలియజేస్తోందని ఎద్దేవా చేశారు. "రష్యా-ఉత్తర కొరియా ఏం చేస్తున్నాయో గమనిస్తున్నాం. ఉక్రెయిన్కు వ్యతిరేకంగా కిమ్ సేనలు పోరాడితే ఉపేక్షించేది లేదని.. వారిని కూడా కీవ్ సైనికులుగానే భావిస్తుందని గతంలోనే చెప్పాను. ఉ.కొరియాలోని వాన్సాన్ అనే ప్రాంతం నుంచి నౌకలో సైనికులు రష్యాలోని వ్లాదివాస్తోక్ చేరుకొంటున్నారు. అక్కడినుంచి పలు మిలటరీ ట్రైనింగ్ సెంటర్లకు వెళుతున్నారు. ఇప్పుడు వారికి శిక్షణ జరుగుతోంది. ఈ సైనికులను ఎక్కడ వాడుకొంటారనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. రష్యన్లతో పాటు వీరు కూడా యుద్ధభూమిలో అడుగుపెట్టే అవకాశాలున్నాయి. ముఖ్యంగా ఉత్తర రష్యాలోని ఉక్రెయిన్ సరిహద్దులకు వీరు వెళ్లొచ్చు. పరిస్థితిని జాగ్రత్తగా గమనిస్తున్నాం. వీరు యుద్ధ భూమిలో అడుగుపెడితే.. అది రష్యా నిరాశ, నిస్పృహను తెలియజేస్తుంది. ఇప్పటివరకు క్రెమ్లిన్ ఈ పోరులో తీవ్రంగా దెబ్బతింది. కానీ, పుతిన్ ఈ యుద్ధాన్ని కొనసాగించేలాగే కనిపిస్తున్నారు. మాస్కో వద్ద సైన్యం కొరవడి.. ప్యాంగ్యాంగ్ను ఆశ్రయించడమంటే అది బలహీనపడిందన్న దానికి సంకేతం. అంతేకాదు.. ఉత్తర కొరియా సైన్యానికి రష్యా నుంచి సహాయసహకారాలు అందడం అనేది ఐరాస ఆంక్షల ఉల్లంఘనే" అని కిర్బీ వెల్లడించారు. ఉక్రెయిన్పై యుద్ధంలో రష్యాకు మద్దతుగా ఉత్తరకొరియా మరో 1500 మంది సైనికులను తరలించిందని బుధవారం దక్షిణ కొరియా ఇంటెలిజెన్స్ చీఫ్ చావోతాయ్ యంగ్ వెల్లడించారు. డిసెంబర్ నాటికి 10,000 మంది సైన్యాన్ని పంపాలని ప్యాంగ్యాంగ్ ప్రణాళిక రచిస్తున్నట్లుగా పేర్కొన్నారు. అయితే ఇప్పటికే ఉక్రెయిన్పై పోరాడేందుకు ఉత్తర కొరియా ఈ నెలలో రష్యాకు 1,500 మందిని ప్రత్యేకదళంగా పంపినట్లు దక్షిణ కొరియా గూఢచార సంస్థ ధ్రువీకరించింది.

### మహారాష్ట్రలో మరోసారి అధికారం

# బీజేపీ కూటమికే



**● ఆర్ఎస్ఎస్ అంతర్గత సర్వేలో వెల్లడి ● అక్టోబర్ తొలినాళ్లలో సర్వే నిర్వహించిన ఆర్ఎస్ఎస్ ● 288 సీట్లలో మహాయుతికి 160కి పైగా సీట్లు గెలుచుకునే అవకాశం ఉందని అంచనా ● బీజేపీకి 90 నుంచి 95, శివసేన(షిండే) పార్టీకి 40-50 సీట్లు, ఎన్సీపీ(అజిత్ పవార్)కి 25-30 సీట్లు వస్తాయని తేల్చిన సర్వే ● దేశవ్యాప్తంగా ఆసక్తి రేపుతున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు**

ముంబై: దేశం మొత్తం మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వైపు ఆసక్తిగా చూస్తోంది. హర్యానా ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం, జమ్మూ కాశ్మీర్లో ఫలితాల తర్వాత మహారాష్ట్ర ఫలితాలు ఎలా ఉండబోతాయా?అని అంతా ఎదురుచూస్తున్నారు. మహారాష్ట్రలో రెండు కూటములు- బీజేపీ నేతృత్వంని ఎన్సీపీ(అజిత్ పవార్), శివసేన(షిండే)ల 'మహాయుతి', కాంగ్రెస్ నేతృత్వంలోని ఎన్సీపీ(శరద్ పవార్), ఉద్ధవ్ ఠాక్రే శివసేనల 'మహా వికాస్ అఘాడీ' కూటముల మధ్య పోరు నెలకొంది.నవంబర్ 20న రాష్ట్రంలోని 288 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగబోతున్నాయి.ఇప్పటికే ఇరుకూటముల్లో పొత్తులు కొలిక్కి వచ్చాయి.ఇదిలా ఉంటే బీజేపీ మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ నిర్వహించిన అంతర్గత సర్వేలో బీజేపీ కూటమి మహాయుతి మళ్లీ అధికారం సాధిస్తుందని తేలింది. అక్టోబర్ తొలినాళ్లలో ఆర్ఎస్ఎస్ ఈ సర్వే నిర్వహించినట్లు తెలుస్తోంది. 288 సీట్లలో మహాయుతికి 160కి పైగా సీట్లు గెలుచుకుంటుందని చెప్పింది. బీజేపీకి 90 నుంచి 95, శివసేన(షిండే) పార్టీకి 40-50 సీట్లు, ఎన్సీపీ(అజిత్ పవార్)కి 25-30 సీట్లు వస్తాయని చెప్పింది. ఈ అంచనాలు నిజమైతే మళ్లీ బీజేపీ మహారాష్ట్రలో అధికారం చేపట్టనుంది.మరోవైపు హర్యానా ఎన్నికల్లో ఆర్ఎస్ఎస్ బీజేపీ గెలుపుకు కీలకంగా వ్యవహరించింది.క్షేత్రస్థాయిలో స్వయంసేవకులు పనిచేశారు. ప్రస్తుతం మహారాష్ట్రలో కూడా అదే మ్యాజిక్ చేసేలా ఆర్ఎస్ఎస్ వ్యూహాలు రూపొందించింది. ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఆర్ఎస్ఎస్ పనిచేస్తోంది.ఆర్ఎస్ఎస్ గ్రూపులు ఆయా ప్రాంతాల్లోని ప్రజల్ని నేరుగా కలుస్తున్నాయి. ఒక్కో టీము 5-10 మంది వ్యక్తులతో కూడిన చిన్న సమూహాలతో సమావేశమై, వారి కుటుంబాలతో మాట్లాడుతోంది.

# కర్నాటకలో కాంగ్రెస్ పార్టీకి షాక్

**● శాసనమండలి ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ఘన విజయం ● ఉడిపి జిల్లాల పరిధిలో ఉన్న మండలి నియోజకవర్గంలో 97.91శాతం ఓటింగ్ నమోదు ● బీజేపీ అభ్యర్థికి భారీ మెజారిటీ కిషోర్ కుమార్ విజయం ● పార్లమెంటు ఎన్నికల గెలుపు ఊపును కొనసాగిస్తున్న బీజేపీ ● గత లోక్‌సభ ఎన్నికల్లో 28 స్థానాలకు 17 చోట్ల బీజేపీ గెలుపు**



బెంగళూరు: కర్ణాటకలో అధికార కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. శాసనమండలి ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ఘన విజయం సాధించింది. 2023 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 135 స్థానాల్లో విజయం సాధించి అధికారంలోకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే 2024 లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం అధికార కాంగ్రెస్ పార్టీ కి భారీ షాక్ తగిలింది. మొత్తం 28 పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ పోటీ చేయగా.. ప్రతిపక్షంలో ఉన్న బీజేపీ పార్టీ 17 పార్లమెంటు స్థానాలను కైవసం చేసుకొని కాంగ్రెస్ పార్టీకి షాక్ ఇచ్చింది. ఇది మరువక ముందే అధికార కాంగ్రెస్ పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. దక్షిణ కన్నడ, ఉడిపి లోకల్ అథారిటీస్ నియోజకవర్గాల నుంచి కర్ణాటక లెజిస్లేటివ్ కౌన్సిల్కు గురువారం జరిగిన ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థి కిషోర్ కుమార్ పుత్తూరు విజయం సాధించారు. దక్షిణ కన్నడ, ఉడిపి జిల్లాల పరిధిలో ఉన్న ఈ నియోజకవర్గంలో 97.91శాతం ఓటింగ్ నమోదైంది.ఇందులో మొత్తం 6,032 మంది ఓటర్లకు గాను 5,906 మంది ఓటు వేశారు. బీజేపీ నేత కోట శ్రీనివాస్ పూజారి ఉడిపి-చిక్కమగళూరు నియోజకవర్గం ఎంపీగా ఎన్నికైన తర్వాత ఉప ఎన్నిక అనివార్యమైంది. కిషోర్తో పాటు కాంగ్రెస్ నుంచి రాజు పూజారి, ఎస్డిపిఐకి చెందిన అన్వర్ సాదత్, స్వతంత్ర అభ్యర్థి దినకర్ ఉల్లాల్ ఎన్నికల బరిలో నిలిచారు. ఈ ఎన్నికల్లో ఓటర్లలో గ్రామ పంచాయతీ సభ్యులు, మంగళూరు నగర కార్పొరేషన్ కార్పొరేటర్లు, నగర పురపాలక సంఘం సభ్యులు, పట్టణ మునిసిపల్ కౌన్సిల్లు, పట్టణ పంచాయతీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, దక్షిణ కన్నడ, ఉడిపి జిల్లాలకు చెందిన లోక్సభ సభ్యులతో సహా ఓటర్లుగా ఉంటారు.

## ఆల్ జజీరా జర్నలిస్టులు ఉగ్రవాదులు

### ఇజ్రాయెల్ తీవ్ర ఆరోపణ



బీరుట్: ఖతార్కు చెందిన మీడియా సంస్థ ఆల్ జజీరాపై ఇజ్రాయెల్ తీవ్ర ఆరోపణలు చేసింది. గాజాలో పని చేస్తున్న ఆరుగురు జర్నలిస్టులు ఉగ్రవాదులని పేర్కొంది. వీరందరూ గాజాలోని హమాస్, ఇతర జిహాదీ సంస్థలతో సంబంధం కలిగి ఉన్నారని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్(ఐడీఎఫ్) ఆరోపించింది. అనస్ అల్-షరీఫ్, హెూసామ్ షబాత్, ఇస్మాయిల్ అబు ఒమర్, తలాల్ అర్రూకీలకు హమాస్తో సంబంధాలు ఉండగా.. అష్రఫ్ సరాజ్, అలా సలామెహ్కు ఇస్లామిక్ జిహాద్తో సన్నిహిత సంబంధాలు ఉన్నారని తెలిపింది. ఈ ఆరుగురు జర్నలిస్టులు హమాస్ ప్రచారానికి నాయకత్వం వహిస్తున్నట్లు వెల్లడించింది. ఈ ఆరోపణలపై ఆల్ జజీరా తీవ్రంగా స్పందించింది.ఈ ప్రాంతంలోని జర్నలిస్టులను అణచివేసే ప్రయత్నంలో భాగంగానే అవాస్తవ ఆరోపణలు చేస్తోందని తెలిపింది. ఇజ్రాయెల్ సైన్యం చేసిన యుద్ధ నేరాలను ఇటీవలే బయటపెట్టామని, అందుకే ఈ ఆరోపణలు చేసిందని స్పష్టం చేసింది. ఇజ్రాయెల్ దాడులు, పౌర జనాభాపై బాంబు దాడి ఫలితంగా ఎదురవుతున్న మానవతా సంక్షోభాన్ని వెలికి తీస్తున్న ఏకైక అంతర్జాతీయ మీడియా నెట్వర్క్ ఆల్ జజీరా మాత్రమేనని వెల్లడించింది. సాక్ష్యాధారాలు అందించకుండా వాదనలు చేయడం సరికాదని పేర్కొంది. ఇటీవల గాజాలోని వెస్ట్ బ్యాంక్లో అల్ జజీరా కార్యాలయంపై ఇజ్రాయెల్ సైన్యం దాడి చేసింది. అల్ జజీరా తన కార్యాలయాన్ని 45 రోజుల పాటు మూసి ఉంచాలని ఆదేశించింది. ఇజ్రాయెల్లో అల్ జజీరా కార్యకలాపాలు నిర్వహించకుండా నిషేధించింది. ఈ నేపథ్యంలోనే మరోసారి ఆరోపణలు చేయడం గమనార్హం. అయితే 2023లో ఇజ్రాయెల్ హమాస్ యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి గాజాలో నలుగురు ఆల్ జజీరా జర్నలిస్టులు మరణించారు.

## యూపీ కాంగ్రెస్ సంచలన నిర్ణయం

**● ఉప ఎన్నికల్లో పోటీకి దూరం ● ఎన్నికల్లో సమాజ్ వాదీ పార్టీ(ఎస్పీ)కి మద్దతు ఇస్తున్నట్లు ప్రకటన**



లక్నో: కాంగ్రెస్ పార్టీ సంచలన నిర్ణయం తీసుకుంది. త్వరలో జరగనున్న ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఉపఎన్నికల్లో పోటీ చేయబోమని ప్రకటించింది. ఈ ఎలక్షన్స్లో సమాజ్ వాదీ పార్టీ(ఎస్పీ)కి మద్దతు ఇస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు రాష్ట్ర పార్టీ ఇన్చార్జి అవినాష్ పాండే గురువారం ఈ విషయాన్ని వెల్లడించారు. బైపోల్స్ జరగనున్న తొమ్మిది స్థానాల్లో ఎస్పీకి మద్దతు ఇవ్వనున్నట్లు తెలిపారు. బీజేపీ, ఎన్డీయేలను ఓడించడమే తమ లక్ష్యమని చెప్పారు. కాంగ్రెస్ నేతలెవరూ ఎస్పీ గుర్తుపై ఎన్నికల్లో పోటీ చేయబోరని స్పష్టం చేశారు. ఇండియా కూటమి అభ్యర్థులందరూ ఐక్యంగానే ఉంటారని చెప్పారు. అయితే 2027లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం కాంగ్రెస్ బరిలో నిలుస్తుందన్నారు. బీజేపీ గత పదేళ్లుగా రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడానికే ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో యూపీ ప్రజలు వారికి తగిన గుణపాఠం చెప్పారన్నారు. కాగా, రాష్ట్రంలోని 9 అసెంబ్లీ స్థానాలకు వచ్చే నెల 13న ఉపఎన్నికలు జరగనున్నాయి.

**రాజ్యాంగాన్ని రక్షించేందుకే కాంగ్రెస్, ఎస్పీ పోరు:**
రాజ్యాంగాన్ని రక్షించేందుకే కాంగ్రెస్, సమాజ్ వాదీ పార్టీ(ఎస్పీ)లు నిరంతరం పోరాటం చేస్తున్నాయని ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్ తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో దానిని కాపాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన గురువారం ఎక్స్లో పోస్ట్ చేశారు.

## కేంద్రం చారిత్రాత్మక నిర్ణయం

**● అమరావతికి రైల్వే లైన్ మంజూరుపై స్పందించిన కేంద్ర మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ● మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లపై ప్రజలు నమ్మకం పెట్టుకున్నారు ● ఆంధ్రప్రదేశ్ ప్రజల కల నిజం చేస్తూ క్యాబినెట్ నిర్ణయం**



న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి రైల్వే లైన్ మంజూరు చేస్తూ కేంద్ర కేబినెట్ గురువారం కీలక నిర్ణయం తీసుకుంది. మోదీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు గురువారం న్యూఢిల్లీలో స్పందించారు. ఇది చారిత్రాత్మకమైన రోజు అని ఆయన అభివర్ణించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల కల నిజమవుతున్న రోజు.. ఈ రోజు అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు ముగ్గురిపై నమ్మకం పెట్టుకున్నారన్నారు. వారు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అని ఆయన వివరించారు. ఆ నమ్మకాన్ని నిజం చేస్తూ గురువారం క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి కనెక్టివిటీ అత్యంత కీలకమైన అంశమని ఆయన గుర్తు చేశారు. అమరావతికి రైల్వే లైన్ మంజూరు చేయడంతో.. ఆంధ్రప్రదేశ్లో ప్రయాణ, రవాణా సదుపాయాల మరింత పెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్ను కేవలం 10 రోజుల్లోనే క్యాబినెట్ ముందుకు రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తీసుకు వచ్చారని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి అశ్వినీ వైష్ణవ్కు కేంద్ర మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్కు రూ. 15 వేల కోట్లు కేటాయించారని కేంద్ర మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరపకుండా గతంలో వలే.. ఆ సంస్థ పని చేసుకునే విధంగా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంటున్నట్లు ఓ చర్చ సైతం సాగుతుంది. ఇక విశాఖపట్నంలో రైల్వే జోన్ ఏర్పాటుకు చర్యలు సైతం వేగవంతమైనాయి. అలాగే రాజధాని అమరావతిలో నిర్మాణ పనులు కూడా ఊపందుకున్నాయి.

## మహారాష్ట్రలో పవార్ పార్టీకి షాక్

**● గడియారం గుర్తు అజిత్ పవార్ ఎన్సీపీకే ● గుర్తు వివాదంపై సుప్రీంకోర్టు తీర్పు**



ఢిల్లీ: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ దేశ సర్వోన్నత న్యాయస్థానంలో శరద్పవార్ నేతృత్వంలోని పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. గడియారం గుర్తు తమకే కేటాయించాలంటూ శరద్పవార్ పార్టీ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. గురువారం దీనిపై విచారించిన న్యాయస్థానం భారీ షాకిచ్చింది. గడియారం గుర్తు అజిత్పవార్కు చెందిన ఎన్సీపీకే కొనసాగించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చింది. అయితే ఎన్నికలు ముగిసే వరకు తమ ఆదేశాలను ఉల్లంఘించబోమని చెబుతూ నవంబర్ 6లోగా హామీ పత్రాన్ని దాఖలు చేయాలని అజిత్ వర్గాన్ని ధర్మాసనం ఆదేశించింది. అజిత్ పవార్ వర్గం గత ఆదేశాలకు కట్టుబడి ఉండాలని, శరద్ పవార్ వర్గానికి నష్టం వాటిల్లకుండా చిహ్నాన్ని ఉపయోగించాలని తెలిపింది. ఈ విషయంలో కోర్టు ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని, ఒకవేళ తమ ఆదేశాలను ఉల్లంఘించినట్లు తేలితే సుమోటోగా స్వీకరించి చర్యలు చేపడతామని స్పష్టం చేసింది.2023లో అజిత్ పవార్ ఎన్సీపీలో తిరుగుబాటు చేసి అధికార మహాయుతి కూటమిలో చేరారు. పార్టీలో చీలిక తర్వాత అజిత్ పవార్ నేతృత్వంలోని వర్గాన్నే అసలైన ఎన్సీపీగా కేంద్ర ఎన్నికల సంఘం గుర్తించింది. అంతేకాకుండా ఆ పార్టీ జెండా, ఎన్నికల గుర్తు గడియారంను కూడా వారికే కేటాయించింది.తాజాగా మరోసారి న్యాయస్థానం కూడా స్పష్టం చేసింది.

## చెత్త బెలూన్లు వదలడం ఆపని కిమ్

### ద.కొరియా అధ్యక్షుడి ఆఫీసు ప్రాంగణంలో పడ్డ చెత్త బెలూన్



సియోల్: దాయాది దేశాలైన ఉత్తర, దక్షిణ కొరియా ల మధ్య ఎప్పుడూ ఉద్రిక్త వాతావరణమే ఉంటుంది. గత కొద్దికాలంగా వాటి మధ్య 'చెత్త బెలూన్ల' ఘర్షణ జరుగుతోంది. తాజాగా కిమ్ ప్రభుత్వం వదిలిన చెత్త బెలూన్ ఏకంగా దక్షిణకొరియా రాజధాని సియోల్లోని అధ్యక్ష కార్యాలయ ప్రాంగణంలో పడిందని అధికారులు వెల్లడించారు. అధ్యక్షుడు యూన్ సుక్ యెల్, ఆయన సతీమణిని అపహాస్యం చేసేలా అందులో కరపత్రాలు ఉన్నాయని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి.వాటివల్ల ఏ ప్రమాదం సంభవించలేదు కానీ.. ముందుజాగ్రత్త చర్యగా పీపీఈ కిట్లు ధరించిన సిబ్బంది ఆ చెత్తను తొలగించారు. మే చివరివారం నుంచి ఉత్తరకొరియా వేల సంఖ్యలో చెత్త నింపిన బ్యాగ్లు కట్టిన బెలూన్లను దక్షిణకొరియా గగనతలంలోకి వదులుతోంది.ఒకసారి అవి ఎయిర్పోర్ట్ రన్వేపై పడటంతో అధికారులు పరుగులు పెట్టాల్సివచ్చింది.

సూర్య
features@suryaa.com








# ప్రపంచ వాణిజ్య మెరుగు బ్రిక్స్‌తో సాధ్యం

## సమావేశాలకు ఆతిథ్యమిచ్చిన రష్యా
## మరిన్ని దేశాలు చేర్చుకునే అవకాశం

**నాలుగు దేశాలు బ్రిక్ కూటమి ఐదు దేశాల బ్రిక్స్ కూటమిగా మార్పు చెందింది. సౌతాఫ్రికా నూతనంగా ఈ కూటమిలో చేరడంతో BRIC కూటమి కాస్తా BRICS కూటమిగా మారింది. బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా లు కలిసి బ్రిక్ కూటమి ఏర్పడింది. ఇప్పటివరకూ ఇది రెండు సమావేశాలను జరుపుకుంది. మూడో సమావేశం సౌతాఫ్రికా తో కలిసి చైనా లోని సాన్యాలో జరుగుతున్నాయి. అభివృద్ధి చెందిన దేశాలు, ఎమర్జింగ్ మార్కెట్ ఎకానమీలుగా పేరు పొందిన దేశాలు కలిసి ఏర్పాటయిన జి-20 కూటమిలో ఈ ఐదు దేశాలకు సభ్యత్వం ఉంది . జి-20 కూటమిలో ఉన్న జి-7 కూటమికి బ్రిక్స్ కూటమి పోటీగా ఎదగాలని ఈ ఐదు దేశాలు భావిస్తున్నాయి. ప్రపంచ వాణిజ్య సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రపంచ వాణిజ్య చర్చలలో అభివృద్ధి చెందుతున్న దేశాలకూ, అభివృద్ధి చెందిన దేశాలకూ మధ్య తలెత్తిన వైరుధ్యాలు బ్రిక్ కూటమికి ప్రాణం పోశాయి. తాజాగా సౌతాఫ్రికా చేరికతో బ్రిక్స్ మరింత శక్తివంతంగా మారిందని భావిస్తున్నారు. బ్రిక్స్ కూటమిలోని చైనా ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో రెండో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. ఇండియా, ఆసియాలో చైనా, జపాన్ ల తర్వాత మూడో ఆర్థిక వ్యవస్థగానూ, ప్రపంచంలో పదకొండవ పెద్ద ఆర్థిక వ్యవస్థగానూ ఉంది**






బ్రిక్స్ సమావేశాల్లో బుధవారం ప్రధాని మోదీ పాల్గొని మాట్లాడారు. సమావేశాలను పుతిన్ విజయవంతంగా నిర్వహించారని ఈ సందర్భంగా ప్రధాని కొనియాడారు. భవిష్యత్తులో బ్రిక్స్ మరింత పటిష్టమైన వేదిక అవుతుందన్నారు. బ్రిక్స్ చిన్న,మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రపంచంలో 40 శాతం జనాభాకు బ్రిక్స్ ప్రాతినిథ్యం వహిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు తల్లి పేరుతో మొక్క నాటే కార్యక్రమాన్ని భారత్‌లో చేపట్టామని చెప్పారు. ఉగ్రవాదంపై ద్వంద్వ వైఖరి ఉండటం సరికాదన్నారు. బ్రిక్స్ దేశాలు లోకల్ కరెన్సీ ద్వారా వ్యాపారం చేయడాన్ని ప్రోత్సహించాలని కోరారు. **– ప్రధాని మోదీ**

కజన్ వేదికగా బ్రిక్స్ 2024 సదస్సు జరుగుతోన్న సంగతి తెలిసిందే. రష్యా ఆతిథ్యం ఇచ్చిన ఈ బ్రిక్స్ సదస్సు ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న చైనా.. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగే క్రమంలో వేగంగా అడుగు లేస్తున్న భారత్ ఈ కూటమిలో సభ్య దేశాలు కావడంతో.. బ్రిక్స్ కూటమిలో చర్చకు వస్తోన్న అంశాలను, తీసుకుంటున్న నిర్ణయాలను ప్రపంచ దేశాలు, ముఖ్యంగా పశ్చిమ దేశాలు నిశితంగా గమ నిస్తున్నాయి.

### బ్రిక్ ఆలోచన ఆయనదే..

గోల్డ్ మన్ సాచెస్‌కు చెందిన ఆర్థిక వేత్త జిమ్ ఓనిల్ 2001లో బ్రిక్ అనే పదానికి రూపకల్పన చేశారు. బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా.. దేశాల ఇంగ్లిష్ పేర్లలోని తొలి అక్షరాలతో ఆయన బ్రిక్ అనే పద ప్రయోగం చేశారు. 2050 నాటికి బ్రిక్ ప్రపంచంలో అత్యంత ప్రభావం చూపగల ఆర్థిక వ్యవస్థలు అవుతాయని ఆయన అంచనా వేశారు.

### బ్రిక్ నుంచి బ్రిక్స్‌గా..

2009లో రష్యాలోని యెకాటెరిన్ బర్గ్‌లో బ్రిక్ తొలి అధికారిక సమావేశం జరిగింది. 2011లో సౌతాఫ్రికా చేరికతో.. బ్రిక్ కాస్తా బ్రిక్స్‌గా మారింది. 2024 జనవరిలో ఇరాన్, ఈజిప్ట్, ఇథియోపియా, సౌదీ అరేబియా, యూఏఈలను బ్రిక్‌లో చేర్చుకున్నారు. మలేసియా, టర్కీ లాంటి దేశాలు బ్రిక్స్‌లో చేరేందుకు దరఖాస్తు చేసుకున్నాయి. బ్రిక్స్ 2024 సదస్సులో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మాట్లాడుతూ.. మరో 30కిపైగా దేశాలు తమ కూటమిలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నాయని ప్రకటించారు. గ్రూపు విస్తరణ ముఖ్యమే కానీ.. సమతూకం కూడా ముఖ్యమని చెప్పడం ద్వారా ఆసక్తి చూపుతోన్న ప్రతి దేశాన్ని చేర్చుకోవడం కుదరదని పుతిన్ పరోక్షంగా వెల్లడించారు.



### అర్జెంటీనా యూటర్న్

నాటో కూటమిలో భాగంగా ఉన్న టర్కీ లాంటి దేశాలు కూడా బ్రిక్స్ కూటమిలో చేరేందుకు ఉత్సాహం చూపుతుండగా.. ఓ దేశం మాత్రం మొదట్లో ఈ కూటమిలో చేరేందుకు ఆసక్తిని కనబర్చి, ఆ తర్వాత తన మనసు మార్చుకుంది. అదే బ్రెజిల్ పొరుగు దేశమైన అర్జెంటీనా. 2023 ఆగస్టులో జొహన్నెస్‌బర్గ్ వేదికగా జరిగిన సదస్సులో.. అర్జెంటీనా బ్రిక్స్ సభ్య దేశం కానుందని ప్రకటించారు. 2024 జనవరి 1న ఇరాన్, యూఏఈ లాంటి దేశాలతో పాటు అర్జెంటీనా సైతం బ్రిక్స్ సభ్యత్వాన్ని పొందాల్సి ఉంది. కానీ తాము బ్రిక్స్‌లో చేరబోమంటూ 2023 డిసెంబర్లో అర్జెంటీనా అధ్యక్షుడు బ్రిక్స్ దేశాల అధినేతలకు లేఖ రాశారు.



భారతీయ చలన చిత్రాలకు రష్యాలో మంచి ఆదరణ ఉంది. మా దేశంలో 24 గంటలు కూడా ఇండియన్ మూవీస్ వచ్చే ప్రత్యేక టీవీ ఛానల్ కూడా ఉంది. మాకు భారతీయ చిత్రాలు అంటే ఎంతో ఆసక్తి. మేం బ్రిక్స్ ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నాం. మాస్కో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ ఏడాది బ్రిక్స్ దేశాలకు చెందిన చలన చిత్రాలను కూడా ప్రదర్శించనున్నాం. ఇండియన్ మూవీస్‌ను రష్యాలో ప్రదర్శించడానికి మేం సానుకులంగా ఉన్నాం. వారి చిత్రాలను ప్రమోట్ చేసేందుకు ప్రత్యేక వేదికను ఏర్పాటు చేస్తాం. అంతేకాకుండా ఫార్మా రంగానికి కూడా ఇక్కడ అనుకూలంగా ఉంటుంది. ఈ విషయాలపై భారత ప్రధాని మోదీతో చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాను. ఈ విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదు"

**– పుతిన్, రష్యా అధ్యక్షుడు**

### ప్రభుత్వ మార్పే కారణం..

దక్షిణ అమెరికా దేశమైన అర్జెంటీనా ఇలా అనూహ్యంగా యూటర్న్ తీసుకోవడానికి ప్రధాన కారణం ఆ దేశంలో ప్రభుత్వం మారడమే. గత ఏడాది నవంబర్‌లో జరిగిన అర్జెంటీనా అధ్యక్ష ఎన్నికల్లో అధికార వామపక్ష పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. రైట్ వింగ్‌కు చెందిన జేవియర్ మిలేయి అనూహ్య రీతిలో విజయం సాధించారు.

### చైనా అంటే గిట్టని మిలేయి..

అంతకు ముందు.. కమ్యూనిస్టు నేత, అర్జెంటీనా గత అధ్యక్షుడైన ఫెర్నాండెజ్ బ్రిక్స్‌లో చేరాలనుకోగా.. ఈ ప్రతిపాదనకు చైనా మద్దతు పలికింది. అర్జెంటీనా గత అధ్యక్షుడు అల్బెర్టో ఫెర్నాండెజ్ తీసుకున్న పలు నిర్ణయాలను మిలేయి సర్కారు సమీక్షించింది. అందులో భాగంగా బ్రిక్స్‌లో చేరొద్దని కూడా మిలేయి నిర్ణయించుకున్నారు. రైట్ వింగ్ నాయకుడైన మిలేయి.. చైనాను తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల సమయంలో ఆయన.. చైనా ప్రభుత్వాన్ని హంతకులతో పోల్చారు. తాను కమ్యూనిస్టులతో కలిసి పని చేయబోనని ప్రకటించారు.





## రోహిత్.. అసలు ఇదేం కెప్టెన్సీ? నువ్వో నెగిటివ్ కెప్టెన్!: సునీల్ గవాస్కర్

వుణె వేదికగా జరుగుతున్న భారత్ వర్సెస్ న్యూజిలాండ్ రెండో టెస్టులో వ్యాఖ్యాతగా ఉన్న దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. టీమిండియా సారథి రోహిత్ శర్మ కెప్టెన్సీపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. డిఫెన్సివ్ కెప్టెన్సీ చేస్తున్నాడని, రోహిత్ ఓ నెగిటివ్ కెప్టెన్ అని మండిపడ్డాడు. అసలేం జరిగిందంటే..తొలి రోజు రోజు లంచ్ విరామానికి న్యూజిలాండ్ 31 ఓవర్లకు రెండు వికెట్లు కోల్పోయి 92 పరుగులు చేసింది. డెవాన్ కాన్వే (47 బ్యాటింగ్; 108 బంతుల్లో, 5 ఫోర్లు), రచిన్ రవీంద్ర (5 బ్యాటింగ్; 13 బంతుల్లో) క్రీజులో ఉన్నారు. కెప్టెన్ టామ్ లాథమ్ (15; 22 బంతుల్లో, 2 ఫోర్లు), విల్ యంగ్ (18; 45 బంతుల్లో, 2 ఫోర్లు) పరుగులు చేశారు. భారత బౌలర్లలో అశ్విన్ రెండు వికెట్లు తీశాడు.స్పిన్నర్లకు అనుకూలంగా ఉన్న పిచ్పై తొలి సెషన్లో న్యూజిలాండ్ కేవలం రెండు వికెట్లే కోల్పోయి 92 పరుగులు చేసి టీమిండియాపై ఆధిపత్యం చెలాయించింది. అయితే దీనికి ప్రధాన కారణం రోహిత్ శర్మ కెప్టెన్సీ అని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. బ్యాటర్లకు సింగిల్స్ తీసే అవకాశం ఇస్తూ రోహిత్ చేసిన ఫీల్డింగ్ సెటప్పై విమర్శలు వస్తున్నాయి.కామెంటరీలో ఉన్న సునీల్ గవాస్కర్ కూడా రోహిత్ శర్మ ఫీల్డింగ్పై అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఎటాకింగ్ ఫీల్డింగ్ బదులుగా డిఫెన్సివ్ కెప్టెన్సీ చేస్తున్నాడని అన్నాడు. ప్రత్యర్థి దూకుడుగా ఆడకముందే లాంగాన్, లాంగాఫ్లో ఫీల్డర్లను మోహరించడమేంటని ప్రశ్నించాడు. ఇది డిఫెన్సివ్ కెప్టెన్సీ అని, రోహిత్ నెగిటివ్ కెప్టెన్ అని పేర్కొన్నాడు.తొలి సెషన్లో భారత బౌలర్లు 31 ఓవర్లలో వేయగా అందులో స్పిన్నర్లే 24 ఓవర్లు బౌలింగ్ చేశారు. రవిచంద్రన్ అశ్విన్ 12 ఓవర్లు, వాషింగ్టన్ సుందర్ 7, రవీంద్ర జడేజా 5 ఓవర్లు వేశారు. అయితే బౌండరీలకు ఛాన్స్ ఇవ్వొద్దని రోహిత్ ఫీల్డింగ్ సెటప్ చేయగా, కివీస్ బ్యాటర్లు సులువుగా సింగిల్స్ తీస్తూ స్ట్రైకింగ్ రొటేట్ చేస్తున్నారు.

# భారత్కు ఆదిలోనే చుక్కెదురు





**● టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న కివీస్... ● న్యూజిలాండ్ జట్టు 259 పరుగులకు ఆలౌట్ (79.1 ఓవర్లకు) ● నిరాశపరచిన కెప్టెన్ రోహిత్ శర్మ (0) డకౌట్ ● తొలి రోజు ఆట ముగిసే సమయానికి టీమ్ఇండియా స్కోర్ 16/1 ● 243 పరుగుల వెనుకంజలో భారత్**

వుణె: భారత్, న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న రెండో టెస్టులో తొలి రోజు భారత్ కు చుక్కెదురయింది. న్యూజిలాండ్ ను తక్కువ స్కోర్ కే కట్టడి చేశామన్న ఆనందంలో మురిసిపోయిన భారత జట్టుకు బ్యాటింగ్ ప్రారంభమైన కాసేపటికే షాక్ తగిలింది. కెప్టెన్ రోహిత్ శర్మ (0) డకౌట్గా వెనుదిరిగి నిరాశపర్చాడు. దీంతో స్టేడియంలో ఒక్కసారిగా నిశ్శబ్దం ఆవరించింది. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న కివీస్.. మొదటి ఇన్నింగ్స్లో 259 పరుగులకు ఆలౌటైంది.

అనంతరం ఫస్ట్ ఇన్నింగ్స్ను ఆరంభించిన టీమ్ఇండియాకు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. టిమ్ సౌథీ బౌలింగ్లో రోహిత్ క్లీన్బౌల్డ్ అయ్యాడు. అప్పటికి జట్టు స్కోరు ఒక పరుగు మాత్రమే. తొలి రోజు ఆట ముగిసే సమయానికి టీమ్ఇండియా 16/1 స్కోరుతో ఉంది. శుభ్మన్ గిల్ (10 బ్యాటింగ్), యశస్వి జైస్వాల్ (6 బ్యాటింగ్) నాటౌట్గా క్రీజులో ఉన్నారు. భారత్ ఇంకా 243 పరుగుల వెనుకంజలో ఉంది. తొలుత న్యూజిలాండ్ బ్యాటర్లలో ఓపెనర్ డేవాన్ కాన్వే (76; 141 బంతుల్లో 11 ఫోర్లు) అర్ధ శతకం బాదగా.. రచిన్ రవీంద్ర (65; 105 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) మరోసారి ఆకట్టుకున్నాడు. మిగతా బ్యాటర్లు తక్కువ స్కోరుకే పెవిలియన్ చేరారు. 45 నెలల తర్వాత భారత టెస్టు జట్టులోకి వచ్చిన స్పిన్ ఆల్రౌండర్ వాషింగ్టన్ సుందర్ (7/59) న్యూజిలాండ్ ఆలౌట్ కావడంలో కీలకపాత్ర పోషించాడు. టెస్టుల్లో అతడు ఐదు వికెట్ల కంటే ఎక్కువ పడగొట్టడం ఇదే తొలిసారి. సుందర్ ఈ ఇన్నింగ్స్లో ఐదుగురు బ్యాటర్లను క్లీన్బౌల్డ్ చేయడం విశేషం. రవిచంద్రన్ అశ్విన్ (3/59) కూడా రాణించాడు.

**ఏడు వికెట్లతో రెచ్చిపోయిన సుందర్**

మ్యాచులో మొదటి రెండు సెషన్లలో ఆచుతూచి ఆడిన న్యూజిలాండ్ జట్టుకు వాషింగ్టన్ సుందర్, రవిచంద్రన్ అశ్విన్ చుక్కలు చూపించారు.

ముఖ్యంగా లంచ్ బ్రేక్ తర్వాత సుందర్ తన బంతితో మాయాజాలం చేశాడు. ఏకంగా 7 వికెట్లను పడగొట్టి.. న్యూజిలాండ్ బ్యాటర్లను వచ్చిన వారిని వచ్చినట్లే వెనక్కి పంపాడు. ఈ మొదటి ఇన్నింగ్స్లో మొత్తం పది వికెట్లను ఇద్దరు బౌలర్లు, అది కూడా స్పిన్నర్లు తీసుకున్నారు. దీంతో న్యూజిలాండ్ బ్యాటర్లు కాన్వే 76, రచిన్ రవీంద్ర 65, శాంట్నర్ 33, విల్ యంగ్ 18, లాథమ్ 15, డారీ మిచెల్ 18 పరుగులు చేశారు. దీంతో మొదటి ఇన్నింగ్స్లో న్యూజిలాండ్ జట్టు 79.1 ఓవర్లకు 259 పరుగుల వద్ద ఆలౌట్ అయింది.

### నక్క తోక తొక్కిన కుర్రాడు..

## 4 మ్యాచ్ల అనుభవానికే రూ.14 కోట్లు!



రిటైన్ లిస్టు సమర్పించడానికి ఫ్రాంచైజీలకు గడువు మరో వారం మాత్రమే. అక్టోబర్ 31వ తేదీలోపు రిటైన్ లిస్టు సమర్పించాల్సి ఉంది. ఓ ఫ్రాంచైజీ ఆరుగురు ప్లేయర్లను రిటైన్ చేసుకునే వెసులుబాటును బీసీసీఐ కల్పించింది. అందులో గరిష్టంగా అయిదుగురు క్యాప్డ్ ప్లేయర్లు, ఇద్దరు అన్క్యాప్డ్ ప్లేయర్లకు ఛాన్స్ ఇచ్చింది.నిబంధనలకు అనుగుణంగా నేరుగా నిర్ణయించిన ధరతో రిటైన్ చేసుకోవచ్చు లేదా ఆర్టీఎమ్ కార్డ్ ద్వారా ఫ్రాంచైజీ దక్కించుకోవచ్చు.రిటైన్ చేసుకునే ఆటగాళ్లకు వరుసగా రూ.18 కోట్లు, రూ.14 కోట్లు, రూ.11 కోట్లు ఇవ్వాల్సి ఉంటుంది. నాలుగు, అయిదో ఆటగాడిని తీసుకోవాలనుకుంటే తిరిగి రూ.18 కోట్లు, రూ.14 కోట్లు చెల్లించాలి. అన్క్యాప్డ్ ప్లేయర్ను రిటైన్ చేసుకుంటే మాత్రం రూ.4 కోట్లుగా నిర్ణయించింది. రిటెన్షన్ నిర్ణీత ధర కంటే ఎక్కువ మొత్తాన్ని ఇచ్చే ఆలోచన ఫ్రాంచైజీలకు బీసీసీఐ వదిలేసింది. ఈ నేపథ్యంలో ఫ్రాంచైజీలు తమ రిటైన్ లిస్టు దాదాపుగా ఖరారు చేశాయి.అయితే లక్నో సూపర్ జెయింట్స్ తమ కెప్టెన్ కేఎల్ రాహుల్ లేకుండానే రిటైన్ లిస్టు సిద్ధం చేసిందని సమాచారం. మరోవైపు యువ స్పీడ్ సంచలనం మయాంక్ యాదవ్, వెస్టిండీస్ విధ్వంసకర బ్యాటర్ నికోలస్ పూరన్ను అట్టిపెట్టుకోవాలని లక్నో ఫ్రాంచైజీ నిర్ణయించుకుందని తెలుస్తోంది. వీరిద్దరితో పాటు స్పిన్నర్ రవి బిష్ణోయ్, యువ బ్యాటర్ ఆయుష్ బదోనిని కూడా రిటైన్ లేదా ఆర్టీఎమ్ ద్వారా దక్కించుకోవాలని భావిస్తోంది. కాగా, మయాంక్ యాదవ్ను లక్నో సూపర్ జెయింట్స్ తమ రిటైన్ లిస్టో రెండో ఎంపికగా పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో అతనికి లక్నో ఫ్రాంచైజీ రూ. 14 కోట్లు చెల్లించనుంది. ఈ ఐపీఎల్ సీజన్లో అరంగేట్రం చేసిన మయాంక్ కేవలం 4 మ్యాచ్లే ఆడాడు. 7 వికెట్లు పడగొట్టాడు. అయితే 150+ కి.మీ/వేగంతో నిలకడగా బంతులు వేసే సామర్థ్యం ఉండటంతో మయాంక్కు భారీ డిమాండ్ ఏర్పడింది.

# బంగ్లాదేశ్పై దక్షిణాఫ్రికా ఘన విజయం

### మ్యాచ్ ఫలితంతో ఆసక్తికరగం డబ్ల్యూటీసీ ఫైనల్ రేస్



లండన్: వరుసగా రెండుసార్లు ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్ ఫైనల్కు దూసుకెళ్లిన భారత్ హ్యాట్రిక్పై కన్నేసింది. అయితే, పాయింట్ల పట్టికలో టాప్-2లో ఉంటేనే ఇది సాధ్యమవుతుంది. ఈ రేసులో భారత్ కాకుండా.. మరో మూడు జట్లు నిలిచాయి. తాజాగా బంగ్లాదేశ్తో జరిగిన తొలి టెస్టులో దక్షిణాఫ్రికా ఘన విజయం సాధించింది. దీంతో డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో సఫారీ జట్టు ఆరు నుంచి నాలుగుకు చేరుకుంది. మరోవైపు బంగ్లా ఏడుకు పడిపోయింది. ఈ టెస్టుకు ముందు దక్షిణాఫ్రికా 38.89 శాతంతో ఆరో స్థానంలో ఉండగా.. ఇప్పుడు కివీస్ (44.44), ఇంగ్లండ్ (43.06)ను అధిగమించిన సౌతాఫ్రికా 47.62 శాతంతో దూసుకొచ్చింది. ఈ సీజన్లో దక్షిణాఫ్రికా ఇంకా ఐదు టెస్టులు ఆడనుంది. అన్నీ గెలిస్తేనే టాప్-2లో ఉండే అవకాశం ఉంటుంది. భారత్, ఆస్ట్రేలియా తదుపరి మ్యాచ్ ఫలితాలు అత్యంత కీలకం.

టాప్-3లో ఉన్న పరిస్థితి ఇదీ..

ప్రస్తుతం పాయింట్ల పట్టికలో భారత్ (68.06), ఆస్ట్రేలియా (62.50), శ్రీలంక (55.56) మధ్య తీవ్ర పోటీనే ఉంది. న్యూజిలాండ్తో తొలి టెస్టులో టీమ్ఇండియా ఓడిపోవడం మైనస్గా మారింది. లేకపోతే ఇతర జట్ల కంటే చాలా ముందుండేది. ఇప్పుడు కివీస్తో భారత్ రెండో టెస్టు ఆడుతోంది. ఇదికాకుండా మరో ఆరు మ్యాచ్లు ఆడాలి. ఇందులో కనీసం 4 గెలిచి.. ఒకటి డ్రా అయినా సరే టాప్-2లోనే టీమ్ఇండియా ఉంటుంది. అప్పుడు భారత్ పర్సంటేజీ 65.79 అవుతుంది. ఫైనల్ బెర్త్ పక్కా అవుతుందని క్రికెట్ విశ్లేషకుల అంచనా. ఇక ఐదు గెలిస్తే వెనక్కి తిరిగిచూడక్కర్లేదు.

అందులో ఒక్కటి తగ్గినా..

కానీ, నాలుగు విజయాలు సాధించకుండా భారత్ ఇబ్బందిపడితే మాత్రం కష్టాలు తప్పవు. అప్పుడు భారత్ 64.04 శాతానికి పరిమితం కావాల్సిఉంటుంది. ఆసీస్, శ్రీలంక, దక్షిణాఫ్రికా జట్లకు అవకాశం ఇచ్చినట్లు అవుతుంది. ఈక్రమంలో బోర్డర్ - గావస్కర్ ట్రోఫీ టీమ్ఇండియా, ఆస్ట్రేలియాకు అత్యంత కీలకంగా మారనుంది. ఆసీస్ కూడా ఐదింట్లో నాలుగు గెలిస్తేనే ఫైనల్ ఆశలను సజీవంగా ఉంచుకోగలుగుతుంది. ఇక బజ్బాల్ క్రికెట్ అంటూ టెస్టుల్లో సరికొత్త ఆటను ప్రవేశపెట్టిన ఇంగ్లండ్ (43.06) ఆరో స్థానంలో ఉంది. అన్ని మ్యాచుల్లోనూ గెలిచినా ఆ జట్టు ఫైనల్కు చేరుకోవడం దాదావు కష్టమే. బంగ్లా, పాక్, విండీస్ ఈ రేసు నుంచి ఎప్పుడో వైదొలిగాయి.

### భారత్దే తొలి వన్డే..

## న్యూజిలాండ్పై విజయం



అహ్మదాబాద్: మూడు మ్యాచ్ల వన్డే సిరీస్లో భాగంగా న్యూజిలాండ్తో జరిగిన తొలి వన్డేలో భారత మహిళల జట్టు 59 పరుగుల తేడాతో విజయం సాధించింది. 228 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ 40.4 ఓవర్లలో 168 పరుగులకే ఆలౌటైంది. బ్రూక్ (39), మ్యాడీ గ్రీన్ (31) రాణించారు. భారత బౌలర్లు రాధా యాదవ్ 3, సైమా 2, దీప్తి శర్మ, అరుంధతి చెరో వికెట్ తీశారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన టీమ్ఇండియా 227 పరుగులకు ఆలౌట్ అయింది. తేజల్ హసబ్నిస్ (42), దీప్తి శర్మ (41), యస్తికా భాటియా (37), జెమీమా రోడ్రిగ్స్ (35), షెఫాలీ వర్మ (33) రాణించారు.

**కివీస్తో తొలి వన్డే.. 227 పరుగులకు భారత్ ఆలౌట్**

అహ్మదాబాద్: మూడు మ్యాచ్ల వన్డే సిరీస్లో భాగంగా భారత మహిళల జట్టుతో న్యూజిలాండ్ తలపడుతోంది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 44.3 ఓవర్లలో 227 పరుగులకు ఆలౌట్ అయింది. తేజల్ హసబ్నిస్ (42), దీప్తి శర్మ (41), యస్తికా భాటియా (37), జెమీమా రోడ్రిగ్స్ (35), షెఫాలీ వర్మ (33) రాణించారు. కివీస్ బౌలర్లలో అమేలియా కెర్ 4, జెస్ కెర్ 3, కార్సన్ 2, సుజీ బేట్స్ ఒక వికెట్ పడగొట్టారు. ఈ మ్యాచ్కు భారత రెగ్యులర్ కెప్టెన్ హర్మన్ప్రీత్ కౌర్ దూరంగా ఉండగా.. స్మృతి మంధాన కెప్టెన్సీ వహిస్తోంది.

**కొంపముంచిన న్యూజిలాండ్ బ్యాటర్ బద్దకం!**

భారత్, న్యూజిలాండ్ మహిళల జట్ల మధ్య జరుగుతున్న తొలి వన్డేలో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. న్యూజిలాండ్ కెప్టెన్ సోఫీ డివైన్(2) బద్దకంతో రనౌట్గా వెనుదిరిగింది. టీ20 ప్రపంచకప్ 2024 విజేతలమనే గర్వమో లేక.. రనౌట్ చేయలేరనే అలసత్వమో తెలియదు కానీ.. విచిత్రకర రీతిలో సోఫీ డివైన్ పెవిలియన్ చేరింది.ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్గా మారింది. భారత స్పిన్ ఆల్రౌండర్ దీప్తి శర్మ తెలివిగా వ్యవహరించి సోఫీ డివైన్ను ఔట్ చేసింది. దీప్తి శర్మ వేసిన 12వ ఓవర్లో ఈ ఘటన చోటు చేసుకుంది.

అసలేం జరిగిందంటే..?

ఈ ఓవర్ ఆఖరి బంతిని ఆఫ్ స్టంప్ లైన్లో వేయగా.. భారీ షాట్ ఆడేందుకు స్టెప్ ఔటైన సోఫీ డివైన్.. తన నిర్ణయాన్ని మార్చుకొని డిఫెన్స్ చేసింది. బంతి దీప్తి శర్మ చేతిలోకి వెళ్లగా.. ఆమె రనౌట్ చేస్తున్నట్లు హెచ్చరించింది. అయినా బెదరని సోఫీ డివైన్ అలానే నిల్చొంది.వెంటనే వికెట్ కీపర్కు దీప్తి శర్మ బంతిని అందివ్వగా.. అంతే వేగంతో ఆమె వికెట్లను కొట్టేసింది. థర్డ్ అంపైర్ సమీక్ష కోరగా.. రీప్లేలో సోఫీ డివైన్ ఇంచు తేడాతో క్రీజు బయట ఉన్నట్లు తేలింది. సోఫీ డివైన్ బ్యాట్ పెట్టి ఉంటే నాటౌట్గా మిగిలేది. కానీ బద్దకంతో వ్యవహరించి వికెట్ పారేసుకుంది.

ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 44.3 ఓవర్లలో 227 పరుగులు చేసింది. తెజల్ హసాబిన్స్(42), దీప్తి శర్మ(41), జెమీమా రోడ్రిగ్స్(35), యస్తికా భాటియా(37) టాప్ స్కోరర్లుగా నిలిచారు. న్యూజిలాండ్ బౌలర్లలో అమెలియా కేర్(4/42) నాలుగు వికెట్లు తీయగా.. జెస్ కేర్(3/49) మూడు వికెట్లు పడగొట్టాడు. ఎడెన్ కార్సన్ రెండు వికెట్లు తీసాడు. అనంతరం బ్యాటింగ్కు దిగిన న్యూజిలాండ్ మహిళల జట్టు 132 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది.



# ఇక చాలు ఆపు

### డేవిడ్ వార్నర్ యూ టర్న్పై విమర్శలు



సిడ్నీ: భారత్తో ఐదు టెస్టుల సిరీస్లో నా అవసరం ఉందనుకుంటే ఓపెనర్గా మళ్లీ వస్తా. అందుకోసం నేను సిద్ధంగానే ఉన్నా అని ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. గతేడాది అతడు టెస్టుల నుంచి వీడ్కోలు పలికినా.. ఇప్పటివరకు ఆసీస్కు సరైన ఓపెనర్ దొరకలేదా? అనే ప్రశ్నలు తలెత్తాయి. ఈ క్రమంలో డేవిడ్ వార్నర్కు ఆసీస్ మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ స్థాలేకర్ ఘాటు కౌంటర్ ఇచ్చింది. యువ క్రికెటర్లకు అవకాశం ఇవ్వకుండా ఒక్కసారిగా టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన వార్నర్.. మరోసారి జట్టుకు కొత్త కష్టాలు తెచ్చిపెట్టేందుకే ఇలాంటి నిర్ణయం తీసుకుంటున్నట్లు ఉందని వ్యాఖ్యానించింది. వార్నర్ మాటలు నన్ను ఆశ్చర్యానికి గురి చేశాయి. గతేడాది అనూహ్యంగా టెస్టులకు వీడ్కోలు పలుకుతున్నట్లు ప్రకటించాడు. ఒక్కసారిగా తీసుకున్న నిర్ణయంతో.. ఆసీస్ కొత్త ఓపెనర్ను సిద్ధం చేయడంలో సెలక్టర్లు తెలివిగా వ్యవహరించలేదు. దాంతో ఇప్పటికీ ఆ స్థానం వెలితిగానే అనిపిస్తోంది. ఇప్పుడు వార్నర్ వస్తానంటూ చేస్తున్న వ్యాఖ్యలు సమస్యను మొదటికి తెచ్చేలా ఉన్నాయి. భారత్తో ( ్రా) టెస్టు సిరీస్ అత్యంత కీలకం. వచ్చే ఏడాది చివర్లో ఇంగ్లండ్తో యాషెస్ ఆడాల్సి ఉంది. ఇకనైనా ఓపెనింగ్ స్లాట్లపై దృష్టిసారించాలి. వార్నర్ ఓపెనర్గా ఇక చాలు. అతడు అవసరం లేదనుకుంటా అని స్థాలేకర్ పేర్కొంది.

**స్మిత్ వచ్చినా.. :** ఆస్ట్రేలియా సీనియర్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ ఓపెనర్గా కొన్ని మ్యాచ్లు ఆడాడు. కానీ, పెద్దగా సక్సెస్ కాలేదు. నాలుగు టెస్టుల్లో కేవలం 171 పరుగులు మాత్రమే చేశాడు. దీంతో అతడు తనకు కలిసి వచ్చే సెకండ్ డౌన్లోనే ఆడతానని ఇప్పటికే స్పష్టం చేశాడు. చీఫ్ సెలక్టర్ జార్జ్ బెయిలీ కూడా క్లారిటీ ఇచ్చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఉస్మాన్ ఖవాజాతో కలిసి ట్రావిస్ హెడ్ ఇన్నింగ్స్ను ప్రారంభించే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఖవాజా కూడా హెడ్తో కలిసి ఓపెనింగ్ చేస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డాడు.

# గోల్ఫ్ కప్ 2024 లో కమల్ వాచ్ కంపెనీ అద్భుత విజయం



హైదరాబాద్ : హైదరాబాద్ గోల్ఫ్ క్లబ్ లో అక్టోబర్ 19 న జరిగిన కమల్ వాచ్ కంపెనీ గోల్ఫ్ కప్ 2024 గణనీయమైన విజయాన్ని సాధించింది. ఒమేగా ఇండియా సహకారంతో నిర్వహించిన టోర్నమెంట్ యొక్క ప్రారంభ ఎడిషన్ ను సూచిస్తుంది.కమల్ వాచ్ కంపెనీ నిర్వహించిన తొలి గోల్ఫ్ టోర్నమెంట్ లో 100 మంది ఉత్సాహవంతులైన గోల్ఫ్ క్రీడాకారులతో కలిసి ఒమెగా ఇండియా బ్రాండ్ హెడ్ సుమిత్ శర్మ సందడి చేశారు. ఈ టోర్నమెంట్లో ఉత్సాహభరితమైన వాతావరణం ఉంది. ఇది క్రీడాకారులకు మరియు ప్రేక్షకులకు చిరస్మరణీయమైన రోజుగా మారింది.

ఔత్సాహిక గోల్ఫ్ క్రీడాకారులకు బహుళ స్పాట్ బహుమతులు మరియు ఉత్తేజకరమైన వికలాంగుల కేటగిరీ ఆధారిత మొత్తం బహుమతులు ఉన్నాయి. ఈ కోర్సులో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన అనంత శ్రీధర్ రెడ్డి అద్భుతమైన ఒమేగా వాచ్ ను సొంతం చేసుకుని ఓవరాల్ నెట్ విన్నర్ గా నిలిచాడు. అతని ఆకట్టుకునే ఆటను తోటి గోల్ఫ్ క్రీడాకారులు మరియు హాజరైనవారు జరువుకున్నారు. ఇది ఈవెంట్ యొక్క స్ఫూర్తిని మరింత పెంచింది.కమల్ వాచ్ కంపెనీ గోల్ఫ్ కప్ విజయం పట్ల తాము సంతోషంగా ఉన్నామని కమల్ వాచ్ కంపెనీ డైరెక్టర్ నీరజ్ తోట్ల అన్నారు. 'ఒక రోజు ఆట, ఆహ్లాదం కోసం ఎంతో మంది అభిరుచిగల గోల్ఫ్ క్రీడాకారులు కలిసి రావడం నమ్మశక్యంగా లేదు. ఇది వార్షిక సంప్రదాయంగా ఎదగడానికి మేము ఎదురు చూస్తున్నాము అని అన్నారు.

క్రీడాకారులు క్రీడాస్ఫూర్తి మరియు కమ్యూనిటీ యొక్క స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ, పోటీ మరియు సరదాగా నిండిన గోల్ఫ్ రౌండ్ను ఆస్వాదించారు. హాజరైన వారి నుండి ఫీడ్ బ్యాక్ ఈవెంట్ యొక్క అద్భుతమైన నిర్వహణ మరియు రోజంతా సృష్టించబడిన ఆహ్లాదకరమైన వాతావరణాన్ని హైలైట్ చేసింది.

టోర్నమెంట్ విజేత, ఫెర్వేస్ గ్రూప్ ఛైర్మన్ శ్రీధర్ రెడ్డి తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ....కెడబ్ల్యుసి గోల్ఫ్ టోర్నమెంట్ లో పాల్గొనడం గొప్ప అనుభవం. తన కస్టమర్ లతో ఇంటరాక్ట్ కావడం కొరకు కమల్ వాచ్ కంపెనీ ద్వారా ఒక గొప్ప చొరవ మేము గొప్ప సమయాన్ని మరియు మరచిపోలేని ఆతిథ్యాన్ని అనుభవించాము.'సమయం ఇప్పుడే ఎగిరిపోయింది!' మీతో మరిన్ని మంచి సమయం కోసం ఎదురు చూస్తున్నాను' అని ట్వీట్ చేశారు.

cinema@suryaa.com
విజయవాడ
శుక్రవారం
25 అక్టోబర్ 2024
10
సూర్య సినిమా

# వైజాగ్ షెడ్యూల్‌లో నందమూరి కళ్యాణ్

నందమూరి కళ్యాణ్ రామ్ యాక్షన్ థ్రిల్లర్ 21. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో, ముప్పా వెంకయ్య చౌదరి సమర్పణలో, అశోక్ క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ పతాకాలపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మిస్తున్న ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. తాజాగా టీం, లీడ్ కాస్ట్ పాల్గొంటున్న కొత్త షూటింగ్ షెడ్యూల్‌ను వైజాగ్‌లో ప్రారంభించింది. హై-ఆక్టేన్ యాక్షన్ సీక్వెన్స్‌తో పాటు, విజయశాంతి, శ్రీకాంత్, సాయి మంజేరకర్, యానిమల్ పృథ్వీవీరాజ్‌లతో కూడిన టాకీ పార్ట్‌ను కూడా చిత్రీకరిస్తున్నారు. సెట్ నుండి మేకర్స్ విడుదల చేసిన వర్కింగ్ స్టిల్ లో కళ్యాణ్ రామ్ ఆలోచిస్తున్నట్లు కనిపించగా, ప్రొడక్షన్ టీమ్ వారి టాస్కులు చేస్తూ కనిపించారు. 15 రోజుల పాటు సాగే ఈ షెడ్యూల్‌తో సినిమా మేజర్ పార్ట్ పూర్తవుతుంది. సోహైల్ ఖాన్ కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు.



# కొత్త ప్రాజక్ట్‌లతో అఖిల్ బిజీ

అగ్ర కథానాయకుడు అక్కినేని నాగార్జున తనయుడు అక్కినేని అఖిల్ 'అఖిల్' సినిమాతో హీరోగా రంగ ప్రవేశం చేశారు. మొదటి సినిమానే ఈ నట వారసుడిని నిరాశ పరిచింది. ఆ తరువాత మిస్టర్ మజ్ను, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్, ఏజెంట్ చిత్రాల్లో నటించినా ఇందులో ఏ చిత్రం కూడా అఖిల్‌కు కావాల్సిన కమర్షియల్ సక్సెస్‌ను అందించలేకపోయింది. ఈ హీరో నటించిన గత సినిమా 'ఏజెంట్' బిగ్గెస్ట్ డిజాస్టర్‌గా నిలిచింది. ఈ సినిమా విడుదలై ఏడాదిన్నర గడుస్తున్నా అఖిల్ మరో చిత్రం అంగీకరించలేదు. గత కొంత కాలం నుండి ఎన్నో కథలను వింటున్నా ఈ కథానాయకుడు ఏ చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. తాజాగా ఈ అక్కినేని వారసుడు రెండు చిత్రాల్లో నటించడానికి పచ్చజెండా ఊపాడట. వచ్చే ఏడాది ప్రారంభంలో ఈ రెండు చిత్రాలు సెట్స్ మీదకు వెళ్లబోతున్నాయని తెలిసింది. అందులో ఒకటి యూవీ క్రియేషన్స్ సంస్థ నిర్మించబోయే 'ధీర' చిత్రం కూడా వుంది. అనిల్ ఈ చిత్రం ద్వారా దర్శకుడిగా పరిచయం కాబోతున్నాడు. దీంతో పాటు తమ సొంత నిర్మాణ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌లో కూడా ఓ సినిమా అఖిల్ చేయనున్నాడు.



# "గ్యాంగ్ స్టర్" ప్రీ రిలీజ్



చంద్రశేఖర్ రాథోడ్, కాశ్వీ కాంచన్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా గ్యాంగ్ స్టర్. ఈ చిత్రంలో అభినవ్ జనక్, అడ్ల సతీష్ కుమార్, సూర్య నారాయణ తదితరులు ఇతర పాత్రల్లో కనిపించనున్నారు. వైల్డ్ వారియర్ ప్రొడక్షన్స్ లో రవి, నరసింహా సమర్పణలో చంద్రశేఖర్ రాథోడ్ దర్శకత్వం వహిస్తున్న గ్యాంగ్ స్టర్ సినిమా ఈ నెల 25న గ్రాండ్ గా ప్రపంచ వ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యంగ్ హీరో ఆకాష్ పూరి అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరో ఆకాష్ పూరి మాట్లాడుతూ – గ్యాంగ్ స్టర్ సినిమా ట్రైలర్, ఇతర కంటెంట్ చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంది. ప్రేక్షకులు తప్పకుండా ఈ మూవీకి కనెక్ట్ అవుతారు. టెక్నికల్ గా క్వాలిటీగా మూవీ చేశారు. చంద్రశేఖర్ కథ రెడీ చేసుకుంటే నేను ఆయనతో సినిమా చేసేందుకు సిద్ధంగా ఉన్నాను. ఫైట్స్, కొరియోగ్రఫీ, ఎడిటింగ్, రచన, నిర్మాత దర్శకత్వం..ఇవన్నీ ఒక్కరే చేయడం ఈజీ కాదు. చంద్రశేఖర్ రాథోడ్ అమేజింగ్ వర్క్ చేశారు. రేపు గ్యాంగ్ స్టర్ సినిమా థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. మూవీ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. సినిమా మంచి హిట్ కావాలని కోరుకుంటున్నా అన్నారు.

# రికార్డ్ వ్యూస్ తో "రాజా సాబ్" మోషన్ పోస్టర్

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా టాప్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణంలో టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి రూపొందిస్తున్న ప్రెస్టీజియస్ మూవీ "రాజా సాబ్" మోషన్ పోస్టర్ 24 గంటల్లో రికార్డ్ వ్యూస్ తో యూట్యూబ్ లో నెం.1 ప్లేస్ లో ట్రెండ్ అవుతోంది. నిన్న ప్రభాస్ బర్త్ డే సందర్భంగా ఈ మోషన్ పోస్టర్ రిలీజ్ చేశారు. రిలీజ్ చేసిన 24 గంటల్లో 8.3 మిలియన్ వ్యూస్ తో "రాజా సాబ్" మోషన్ పోస్టర్ కొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. "రాజా సాబ్" మోషన్ పోస్టర్‌లో రాజా సాబ్ క్యారెక్టర్ లో ప్రభాస్ లుక్ వైరల్ అవుతోంది. మోషన్ పోస్టర్‌ను యూనిక్‌గా డిజైన్ చేయడం అందరినీ ఆకట్టుకుంటోంది. "రాజా సాబ్" మోషన్ పోస్టర్ కు వస్తున్న భారీ వ్యూస్ ఈ సినిమా మీద నెలకొన్న హ్యూజ్ ఎక్స్ పెక్టేషన్స్ కు నిదర్శనంగా నిలుస్తున్నాయి. సక్సెస్‌ను కేరాఫ్ గా మార్చుకున్న ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ "రాజా సాబ్" సినిమాను హై ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో నిర్మిస్తోంది.





# డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా పుష్ప పార్ట్ 2

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్ సన్సేషన్ కలయికలో రాబోతున్న చిత్రం పుష్ప-2. ప్రపంచ వ్యాప్తంగా సినీ ప్రేమికులు ఎదురుచూస్తున్న ఈ చిత్రం ఒకరోజు ముందుగానే అంటే డిసెంబరు 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. మైత్రీమూవీ మేకర్స్ అసోసియేషన్ విత్ సుకుమార్ రైటింగ్స్‌తో నిర్మాణం జరుపుకుంటున్న ఈ చిత్రానికి నవీన్ ఎర్నేని. వై.రవిశంకర్ నిర్మాతలు. ఈ చిత్రం విడుదల తేదిని తెలియజేయడానికి గురువారం హైదరాబాద్‌లో గ్రాండ్‌గా ప్రెస్‌మీట్‌ను ఏర్పాటు చేశారు. సమావేశంలో ఈ చిత్రాన్ని ఇండియా వైడ్ పంపిణీ చేస్తున్న నిర్మాతలు కూడా పాల్గొన్నారు. నిర్మాత నవీన్ యెర్నేని మాట్లాడుతూ, "పుష్ప-2 రిలీజ్ డేట్ అనౌన్స్ చేయడానికి ఈ ప్రెస్ మీట్ పెట్టాము. మేము ఇంతకు ముందు చెప్పిన దాని కన్నా ఒక రోజు ముందుగా, అంటే డిసెంబర్ 5 న ప్రేక్షకుల ముందుకు వస్తున్నాం. పుష్ప-2 కచ్చితంగా ఒక పెద్ద సినిమా గా మారింది. రిలీజ్ కూడా ఘనంగా ప్లాన్ చేస్తున్నాం. ఈ సినిమా అందరి అంచనాలకి మించి ఉండబోతుందని" అన్నారు. నిర్మాత రవిశంకర్ మాట్లాడుతూ, "ముందుగా హీరోకి, డైరెక్టర్ కి, కాస్ట్ అండ్ క్రూ కి ధన్యవాదాలు. గత రెండు సంవత్సరాల నుంచి ఈ సినిమాని ఈ రేంజ్ కి తీసుకొచ్చారు హీరో గారు. ఈ సినిమా కోసం హండ్రెడ్ పర్సెంట్ ఇస్తున్నారు. హీరో, దర్శకుడు పగలు రాత్రి కష్టపడి ఈ సినిమా కోసం పని చేస్తున్నారు. ఈ సినిమా లో అల్లు అర్జున్ బెస్ట్ పర్ఫార్మెన్స్ చూస్తారు. ఈ సినిమా పెద్ద హిట్ అవుతుంది అని మా అందరికీ నమ్మకం ఉంది. మా తోటి డిస్ట్రిబ్యూటర్లందరికీ అభినందనలు. మా అందరి ముందు పెద్ద గోల్స్ ఉన్నాయి. కానీ మేము అన్నిటినీ చక్కగా అచీవ్ చేస్తాం. డిసెంబర్ 5 న గ్రాండ్ రిలీజ్ అవుతుంది అన్నారు.

# మోహన్ లాల్ చేతుల మీదగా డియర్ కృష్ణ సాంగ్




శ్రీ పి ఎన్ బీ సినిమాస్ బ్యానర్ పై తెరకెక్కుతున్న యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ డియర్ కృష్ణ. పీఎన్ బలరామ్ రచయితగా, నిర్మాతగా ఈ సినిమా ద్వారా పరిచయం అవుతున్నారు. ఈ కథను దినేష్ బాబు డైలాగ్స్, స్క్రీన్ ప్లే, దర్శకత్వం వహించారు. అక్షయ్ హీరోగా పరిచయం అవుతున్న డియర్ కృష్ణ చిత్రంలో ప్రేమలు చిత్రం ఫేమ్ మమిత బైజు హీరోయిన్ గా నటిస్తున్నారు. వీరితో పాటు ఐశ్వర్య కూడా హీరోయిన్ గా నటిస్తున్నారు.

రియల్ ఇన్స్ డెంట్స్ ను ప్రేరణగా తీసుకొని పీఎన్ బలరామ్ యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ గా రాసుకున్నారు. హృదయాన్ని బరువెక్కించే ఓ విషాద సంఘటన, శ్రీకృష్ణున్నే భక్తులు ఆ భారం అంతా ఆయనపై వేశారు. డాక్టర్లే ఏం చేయలేమన్న పరిస్థితుల్లో ఓ మిరకల్ జరిగింది. ఈ సందర్భంగా లాలెట్టన్ మోహన్ లాల్ మాట్లాడుతూ : శ్రీకృష్ణుడు చేసిన ఒక మిరకిల్ పాయింట్ ఆధారంగా తీస్తున్న ఈ సినిమాలోని పాటలన్నీ అద్భుతంగా ఉంటాయి. ముఖ్యంగా ఇప్పుడు నేను రిలీజ్ చేసిన ఫస్ట్ సాంగ్ చిరుప్రాయం నా మనసును హత్తుకుంది. లెజెండ్రీ సింగర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం పాడిన ఈ పాట మీ హృదయాలను కూడా హత్తుకుంటుంది. ఈ పాటలాగే సినిమా కూడా పెద్ద సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాను అన్నారు.

# రష్మికకు సెక్యూరిటీ పెంపు



బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ కు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నుండి బెదిరింపులు వస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కొంతకాలం సినిమా షూటింగ్‌లకు దూరంగా ఉన్న సల్మాన్ ఇటీవలే షూటింగ్స్‌కి హాజరవుతున్నారు. ఆయన సెక్యూరిటీని కూడా పెంచారు. అయితే ప్రస్తుతం సల్మాన్ దర్శకుడు ఏఆర్ మురుగదాస్ తో సికందర్ అనే సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో నేషనల్ క్రష్ రష్మిక మందన్నా హీరోయిన్ గా నటిస్తున్నారు. ఇదిలా ఉంటే.. తాజాగా హీరోయిన్ రష్మిక సెక్యూరిటీని కూడా డబుల్ చేశారు మూవీ టీమ్. కారణం ఏంటంటే.. ఆమె ప్రస్తుతం సల్మాన్ ఖాన్ తో సినిమా చేస్తుండటమే. సల్మాన్ ఖాన్ షూట్ కి రావడంతో మూవీ సెట్ల చుట్టూ భద్రత పెంచాలని టీమ్ నిర్ణయించుకున్నారు. సల్మాన్ ఇప్పటికే తన భద్రతను పెంచుకున్న విషయం తెలిసిందే. అంతేకాదు.. అత్యాధునిక భద్రతా ఫీచర్లు కలిగిన కొత్త కారును కొనుగోలు చేశాడు. మరోపక్క హీరోయిన్ రష్మికతో సహా పలువురు నటీనటులను కూడా "సికందర్" టీమ్ అదనపు సెక్యూరిటీని మోహరించింది. దీంతో ఆ నటీనటులు సికందర్ సెట్స్‌కి రావడనికి భాయపడుతున్నారని టాక్. ప్రస్తుతం ఈ న్యూస్ బీ టౌన్ లో హాట్ టాపిక్‌గా మారింది.

# 'మట్కా' సెకండ్ సింగిల్ రెట్రో బీట్స్



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్ అవైటెడ్ ఫిల్మ్ 'మట్కా' నవంబర్ 14న థియేటర్లలోకి రానుంది. కరుణ కుమార్ దర్శకత్వంలో వైర ఎంటర్ టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మించిన ఈ మూవీ టీజర్, ఫస్ట్ సింగిల్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. జివి ప్రకాష్ కుమార్ అందిస్తున్న మ్యూజిక్ మట్కాకి వన్ ఆఫ్ ది మేజర్ హైలెట్. తాజాగా విడుదల చేసిన సెకండ్ సింగిల్- తస్సాదియ్యా దీనికి నిదర్శనం. ఇప్పటికే ఫస్ట్ సింగిల్ చార్ట్ బస్టర్‌గా నిలిచింది. రెట్రో బీట్స్, పవర్ ఫుల్ కంపోజిషన్‌తో వచ్చిన సెకండ్ సింగిల్ తస్సాదియ్యా ఇన్స్టంట్ హిట్ అలరించింది.

# థ్రిల్లర్ ఎలిమెంట్స్ తో ఆకట్టుకుంటున్న క ట్రైలర్

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న భారీ పీరియాడిక్ థ్రిల్లర్ సినిమా "క" ట్రైలర్ రిలీజైంది. ఈ ట్రైలర్ యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ ఎలిమెంట్స్ తో ఆకట్టుకుంటోంది. ఈ సినిమాలో నయన్ సారిక, తన్వీ రామ్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. శ్రీమతి చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్ టైన్ మెంట్స్ తో బ్యానర్ పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో నిర్మిస్తున్నారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ విలేజ్ బ్యాక్ డ్రాప్ యాక్షన్ థ్రిల్లర్ కథతో "క" సినిమాను రూపొందిస్తున్నారు. ఈ సినిమా ఈ నెల 31న దీపావళి పండుగ సందర్భంగా తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. "క" సినిమా ట్రైలర్ ఎలా ఉందో చూస్తే.... చుట్టూ కొండల మధ్య ఉన్న కృష్ణగిరి అనే అందమైన ఊరిలో పోస్ట్ మ్యాన్ గా పనిచేస్తుంటాడు అభినయ వాసుదేవ్. మధ్యాహ్నమే చీకటి పడే ఆ ఊరు భౌగోళికంగా ఎంతో ప్రత్యేకం. అక్కడ సత్యభామ అనే అందమైన అమ్మాయితో ప్రేమలో పడతాడు వాసుదేవ్. ఉత్తరాలు పంచే క్రమంలో 1979 ఏప్రిల్ 22న అభిషేక్ పేరుతో వచ్చిన ఉత్తరం వాసుదేవ్ జీవితాన్ని మలుపు తిప్పుతుంది. ఆ ఉత్తరంలో ఏముందో చెప్పమంటూ ఓ ముసుగు వ్యక్తి వాసుదేవ్ ను బెదిరిస్తాడు. ఆ ఉత్తరంలో ఏముంది ?, వాసుదేవ్ ను ఆ ముసుగు వ్యక్తి, అతని గ్యాంగ్ ఎందుకు వెంటాడుతున్నారు ? అనే అంశాలు ఆసక్తిని కలిగించాయి. ట్రైలర్ చివరలో 'జాతర మొదలుపెడదామా..' అంటూ ముసుగు వ్యక్తిగా వాసుదేవ్ రావడం సర్ ప్రైజ్ ట్విస్ట్ ఇచ్చింది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.